PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 101 | విజయవాడ, బుధవారం 13 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 13 November 2024 | Rs

ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?

- నిర్లక్ష్యం వహిస్తే భారీ మూల్యం తప్పదు
- కాప్-29లో గుటెరస్ హెచ్చరిక

7

జార్ఖండ్‌లో నేడు తొలి విడత పోలింగ్

- వయనాడ్ ఎంపీ, 31 అసెంబ్లీ స్థానాలకూ..

న్యూఢిల్లీ : జార్ఖండ్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. తొలి విడతలో భాగంగా 43 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్‌కు అనుమతిస్తారు. అయితే కొన్ని బూత్‌ల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. భద్రత కోసం 200కు పైగా కంపెనీల భద్రత దళాలను మోహరించారు. బుధవారం దేశవ్యాప్తంగా మరో 31 అసెంబ్లీ స్థానాలు, కేరళలో వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది, రాజస్థాన్‌లో ఏడు, పశ్చిమ బెంగాల్‌లో ఆరు, అస్సాంలో ఐదు, బీహార్, పంజాబ్‌ల్లో నాలుగేసి స్థానాలు, కర్ణాటకలో మూడు, కేరళ, మధ్యప్రదేశ్‌ల్లో రెండేసి స్థానాలకు, ఛత్తీస్‌గఢ్, గుజరాజ్, మేఘాలయలో ఒకొక్క స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

స్వాట్ టీం పరికరాలను పరిశీలిస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

కార్మిక ఆందోళనలే లక్ష్యంగా
ప్రత్యేక పోలీసు దళం

- అనకాపల్లి జిల్లాలో స్వాట్ ఏర్పాటు

ప్రజాశక్తి - అనకాపల్లి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల కాలంలో పదేపదే చెబుతున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్మికుల హక్కులకు శరాఘాతంగా మారనుందా? పోలీసులకు విపరీతమైన అధికారాలు కట్టబెట్టి కష్ట జీవుల గొంతు నొక్కనుందా? అనకాపల్లి జిల్లా పోలీసులు తీసుకున్న చర్య ఈ దిశలో పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగే ఆందోళనలను లక్ష్యంగా చేసుకుని అనకాపల్లి పోలీసులు 'ప్రత్యేక ఆయుధాలు - ఎత్తుగడల (స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్- స్వాట్) దళాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను ముఖ్యంగా ఆందోళనకారులను, నిరసనకారులను అదుపు చేసేందుకు, గుంపులను చెదరగొట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన 30 మంది సభ్యులతో స్వాట్

ఆందోళనకారులను లిఫ్ట్ చేయడం ఇలా..

టీమ్‌ను ఏర్పాటు చేశాం' అని తెలిపారు. వీరిలో మహిళా సభ్యులు కూడా ఉన్నారని చెప్పడంతో ప్రత్యేకంగా ఏ ఆయుధాల వినియోగంలో శిక్షణ ఇచ్చారో వివరించారు. ఈ ప్రకటన చర్చనీయాంశం కావడంతో కొంత సమయం తరువాత పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు ఈ దళం సేవలు వినియోగించుకుంటామని మరో ప్రకటనలో తెలిపారు.

తొలి ప్రకటనలో ఇలా..

స్వాట్ టీమ్ ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్నట్లు విడుదల చేసిన తొలి ప్రకటనలో జిల్లా ఎస్‌పి ఆ బృందాన్ని ఉద్దేశించి మాట్లాడినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక యూనిఫామ్‌తో ఈ బృందం పనిచేస్తుందని ఆయన తెలిపారు. 'హెల్మెట్, లాఠీ, మిగతా 7లో

'ఇసుక' బాధ్యత మీదే

- టిడిపి కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో సిఎం చంద్రబాబు
- పర్యాటక రంగంపై దృష్టి సారించాలని సూచన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సమస్యలుంటే తన దృష్టికి తేవాలని చెప్పారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. టిడిపి కూటమి శాసనసభాపక్ష సమావేశం అసెంబ్లీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాల్గొన్న ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి 150 రోజులైందని, ఈ కాలంలో దెబ్బతిన్న వ్యవస్థలను పునర్ నిర్మిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ పేదలతో మమేకమవ్వాలని, వారి కనీస అవసరాలు తీర్చాలని చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో పర్యాటక ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. రాబోయే ఐదేళ్ల ఈ రంగంపై శ్రద్ధ పెడితే ఉపాధి అవకాశాలు పెద్దయెత్తున పెరుగుతాయని తెలిపారు. పర్యాటక రంగానికి కావాల్సింది గదులు, ఆస్పత్రులు, ఈవెంట్స్, ట్రావెల్ సదుపాయాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో 20 వేల గదులు నిర్మించేలా టాటా కంపెనీతో చర్చలు జరుపుతామని తెలిపారు. ఈ రంగంలో ప్రభుత్వం

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్కుషాప్‌లో మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు, చిత్రంలో చంద్రబాబు, తదితరులు వార్త-2లో

రూపాయి ఖర్చు చేస్తే రూ.6 ఆదాయం వస్తుందన్నారు. ఎక్కువ కష్టపడాల్సిన అవసరం కూడా ఉండదని చెప్పారు. ఎంత అభివృద్ధి చేస్తే అంత ఆదాయాన్ని రాబట్టొచ్చని వెల్లడించారు. ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. దీపం-2 పథకంలో సమస్యలొస్తే తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ఎస్‌సి వర్గీకరణపై ఇప్పటికే ఎమ్మెల్యేలతో మాట్లాడామని, జిల్లా వారీ ఎబిసి కేటగిరీలు పెట్టి జిల్లా, జోన్, స్టేట్ వారీ కమిటీలు వేసి అమలు చేస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను పునర్వ్యవస్థీకరణ చేయాల్సి ఉందని అన్నారు. అకౌంటబిలిటీ సెట్ చేసి అన్ని సచివాలయాలను ఇంటిగ్రేట్ చేసి మరింతగా సేవలందించేలా చేస్తామన్నారు. తాను, పవన్‌కల్యాణ్ చెప్పేది ఆచరించాల్సింది ఎమ్మెల్యేలే అని తెలిపారు. 2029లోనూ మీరంతా మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలిచి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బిజెపి పక్ష నేత విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చీరాల ఎమ్మెల్యేపై చంద్రబాబు ఆగ్రహం

ఇసుక విధానంపై మాట్లాడిన చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య యాదవ్‌పై కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇసుక పాలసీలో లోపాలు ఉన్నాయని చీరాల ఎమ్మెల్యే మిగతా 7లో

చీఫ్ విప్‌గా జివి ఆంజనేయులు

- అసెంబ్లీలో 15 మంది విప్‌లు
- శాసనమండలి చీఫ్ విప్‌గా అనూరాధ, ముగ్గురు విప్‌లు

2

ఎగిసిన ద్రవ్యోల్బణం

- 14 నెలల గరిష్టానికి ధరలు
- అక్టోబర్‌లో 6.2 శాతానికి చేరిక

5

పిడిఎఫ్ నిర్మాణాత్మక ప్రతిపక్షం

- టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపిమూర్తి నామినేషన్
- గెలిపించాలంటూ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు విజ్ఞప్తి

3

రూ.5.29 లక్షల కోట్లు
ఆవిరి..

- సెన్సెక్స్ 821 పాయింట్ల పతనం

ముంబయి : దలాల్ స్ట్రీట్‌పై మరోమారు బేర్ పంజా విసిరింది. మదుపర్లు ఒక్క పూటలో రూ.5 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్ 821 పాయింట్లు లేదా 1.03 శాతం పతనమై 78,675.18కి పరిమితమైంది. ఇంట్రాడేలో ఏకంగా 948 పాయింట్లు కోల్పోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 257.85 పాయింట్ల నష్టంతో 23,883 వద్ద ముగిసింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.5.29 లక్షల కోట్లు హరించుకుపోయి.. రూ.437 లక్షల కోట్లకు పడిపోయింది. ఉదయం లాభాల్లోనే ప్రారంభమైన సూచీ.. గరిష్ఠాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణ భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ముందస్తు అప్రమత్తతతో అమ్మకాలకు దిగారు. సోమవారం ఒక్క సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.2,306.88 కోట్ల విలువ చేసే పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ పరిణామం భారత మార్కెట్లు వరుసగా పతనం కావడానికి దారితీసింది. రంగాల వారీగా విద్యుత్ 2.79 శాతం, కాపిటల్ గూడ్స్ 2.14 శాతం, ఆటో 1.95 శాతం, లోహ రంగం 1.52 శాతం చొప్పున నష్టపోయాయి. బిఎస్ఇలో 2,742 స్టాక్స్ నష్టాలను చవి చూడగా.. 1,226 స్టాక్స్ లాభాల్లో.. మరో 93 సూచీలు యథాతథంగా నమోదయ్యాయి.

ఫిబ్రవరి 23న గ్రూప్-2 పరీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రూప్-2 ప్రధాన పరీక్ష వాయిదా పడింది. జనవరి 5న నిర్వహించాల్సిన పరీక్షను ఫిబ్రవరి 23న నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) కార్యదర్శి జె ప్రదీప్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షకు లక్ష మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. జనవరి 5న నిర్వహిస్తామని అక్టోబరు 30న కమిషన్ వెల్లడించింది. అయితే శిక్షణ పొందేందుకు సమయం కావాలని అభ్యర్థులు, యువజన సంఘాల కమిషన్‌ను కోరాయి.

స్మార్ట్ మీటర్ల అడ్డగింత

- వినియోగదారుల ప్రతిఘటనతో నిలిపివేసిన అధికారులు

ప్రజాశక్తి- విజయవాడ

స్మార్ట్ మీటర్ల బిగింపును వినియోగదారులు విజయవాడలో మంగళవారం అడ్డుకున్నారు. గాంధీనగర్ రాజ్ యువరాజ్ థియేటర్ సమీపంలోని దత్త కాంప్లెక్స్‌లో వినియోగదారులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా అధికారులతో కలిసి అదానీ కంపెనీ సిబ్బంది విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను ప్రారంభించారు. దీనిని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. సమాచారం తెలుసుకొని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు అక్కడికి చేరుకొని స్థానికులతో కలిసి మీటర్ల బిగింపును అడ్డుకున్నారు. కాంప్లెక్స్‌లో బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను బయటకు తీసుకొచ్చి వాటిని ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు. వినియోగదారులకు భారంగా తయారైన స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, అదానీ కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేసుకోవాలని, ప్రభుత్వం మాట తప్పడం సరికాదని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

విజయవాడలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకుంటున్న స్థానికులు, సిపిఎం నేతలు సిహెచ్.బాబూరావు, డి.కాశీనాథ్ తదితరులు

చుట్టుపక్కల షాపింగ్ కాంప్లెక్స్‌లోని వారు ఈ ఆందోళనకు మద్దతు పలికారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు ఆందోళన కొనసాగింది. దీంతో, విద్యుత్ శాఖాధికారులు అక్కడికి చేరుకుని సిపిఎం నాయకులతో చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని బిగిస్తున్నామని సమాధానమిచ్చారు.

స్మార్ట్ మీటర్ల బిగింపుపై ప్రజల నిరసనను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని, మీటర్ల బిగింపు ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేశారు. అధికారుల హామీతో స్థానికులు, సిపిఎం నాయకులు ఆందోళన విరమించారు. మీటర్ల బిగింపును మిగతా 7లో

యురేనియం తవ్వకాల నిలిపివేత

- ప్రజల ఆందోళన నేపథ్యంలో సిఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో, కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలకు ప్రభుత్వం ఎటువంటి అనుమతులూ ఇవ్వలేదని, తవ్వకాలు జరగవని పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, కోడుమూరు ఎమ్మెల్యే బి దస్తగిరి తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంగళవారం వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగి యురేనియం తవ్వకాలపై స్పష్టత తీసుకున్నట్లు చెప్పారు. కప్పట్రాళ్లకు 150 కిలోమీటర్ల పరిధిలో యురేనియం తవ్వుతున్నట్లు, పరిసర ప్రాంతాల ప్రజలకు కేన్సర్ వస్తోందని వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలను కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే యురేనియం డ్రిల్లింగ్, తవ్వకాలకు అనుమతినిచ్చారని తెలిపారు. ఈ అంశంపై ప్రజలు ఆందోళన చెందొద్దన్నారు.

కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో యురేనియం లభ్యత, పరిశోధన కోసం బోర్ల తవ్వకాల ప్రక్రియను ఆపివేయాలని అధికారులకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక మీదట కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో యురేనియం బోర్ల తవ్వకాల అంశానికి సంబంధించి ఎలాంటి ప్రక్రియ కొనసాగదన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

పోరాట కమిటీ ఆందోళనల నేపథ్యంలో నిలిపివేస్తున్నట్లు ప్రకటన

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల, ఈదుల దేవరబండ, నెల్లిబండ, దుప్పనగుర్తి, జిల్లేడుబుడకల, చెల్లెల చెలిమెల, బండపల్లి, బంటుపల్లి, కోటకొండ, బేతపల్లికి చెందిన గ్రామాల ప్రజలు యురేనియం వ్యతిరేక పోరాట కమిటీగా ఏర్పడి తవ్వకాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు, సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట సోమవారం భారీ ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల ఆందోళనల నేపథ్యంలో యురేనియం తవ్వకాలను నిలిపివేస్తున్నట్లు సిఎం ఆదేశాలు జారీ చేశారు.

కొత్త కౌలు చట్టం ఎప్పుడో?

ఈ సమావేశాల్లో అనుమానమే

కేబినెట్‌కు వెళ్లనే లేదు

బిఎసి చర్చల్లోనూ లేదు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

కౌలు రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తెస్తామన్న కొత్త చట్టం ఇప్పుడే కాదని తెలుస్తోంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ఆమోదిస్తామని గతంలో స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఒకటికి రెండు సార్లు చెప్పారు. కాగా 2024-25 పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కౌలు చట్టం ఎప్పుడొచ్చేదీ స్పష్టంగా పేర్కొనలేదు. ఆర్థిక మంత్రి సాధారణ బడ్జెట్ ప్రసంగంలో అసలు ఆ ప్రస్తావనే లేదు. వ్యవసాయ శాఖ మంత్రి ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌లో చట్టం తెస్తామన్నారు తప్ప ఎప్పుడు తెచ్చేదీ వెల్లడించలేదు. పైగా ముసాయిదా బిల్లుపై విస్తృత సంప్రదింపులు, అభిప్రాయ సేకరణ చేయాలనుకున్నామని, అందుకోసం రాష్ట్రంలో ఏడు చోట్ల ప్రాంతీయ సమావేశాలు నిర్వహించదలిచామని, ఇప్పటికి ఐదు భేటీలు పూర్తయ్యాయని, తతిమ్మా రెండు సమావేశాలనూ త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి వల్లించిన ఈ వాక్యాలను విశ్లేషించుకుంటే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు

తెచ్చే అవకాశం లేదని అర్థమవుతోంది.

ఆలస్యం వెనుక...

రాష్ట్రంలో 25 లక్షల మంది కౌలు రైతులున్నారని, అత్యధిక భూమిని వారే సాగు చేస్తున్నారని, వారి గుర్తింపునకు గత వైసిపి ప్రభుత్వం భూమి యజమాని సంతకం తప్పనిసరి చేసిందని గత ఎన్నికలో కూటమి బాధ వ్యక్తం చేసింది. వైసిపి ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని రద్దు చేసి కౌలు రైతుల గుర్తింపునకు సరళమైన కొత్త చట్టం తెస్తామని ప్రకటించింది. 'అన్నదాత సుఖీభవ' సహా రైతులకు అమలు చేసే అన్ని పథకాలనూ కౌలు రైతులకూ వర్తింపజేస్తామంది. కసరత్తంతా పూర్తి చేసి ఈ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు మిగతా 7లో

సజ్జల భార్గవరెడ్డికి లుక్‌అవుట్ నోటీసులు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టడంలో కీలకపాత్ర పోషించారంటూ సజ్జల భార్గవరెడ్డి, అర్జున్‌రెడ్డి సహా పలువురిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. 2020 నుంచి సోషల్ మీడియాలో రాష్ట్రంలోని రాజకీయ ప్రముఖులపై అనుచిత పోస్టులు పెట్టారంటూ ప్రస్తుతం ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ముందు జాగ్రత్త చర్యగా లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 8న పులివెందులలో వర్రా రవీందర్‌రెడ్డితోపాటు సజ్జల భార్గవరెడ్డి, అర్జున్‌రెడ్డిలపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు కూడా నమోదైంది. భార్గవ్‌రెడ్డిపై ఇప్పటికే రాష్ట్రంలో పలు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో విదేశాలకు పారిపోతారనే అనుమానంతో లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశామని పోలీసులు తెలిపారు. వర్రా రవీందర్‌రెడ్డి వాంగ్మూలం నేపథ్యంలో భార్గవరెడ్డి, అర్జున్‌రెడ్డిల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు.

వెలిగొండ పూర్తికి కార్యాచరణ

- రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని బివి రాఘవులు డిమాండ్
- సిపిఎం జిల్లా నేతలతో కలిసి ప్రాజెక్టు రెండు సొరంగాల పరిశీలన
- మార్కాపురంలో నిర్వాసితులతో సదస్సు

వెలిగొండ టన్నెల్‌ను పరిశీలిస్తున్న బివి.రాఘవులు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా నేతలతో కలిసి ప్రాజెక్టులో కీలకమైన రెండు సొరంగాలను సందర్శించారు. సొరంగాల నుంచి నీటిని రిజర్వాయర్‌కు చేర్చే ప్రధాన కాలువను పరిశీలించారు. ప్రస్తుతం పనులు జరిగిన తీరును మీడియా ప్రతినిధులను, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కాపురంలో నిర్వాసితులతో జరిగిన సదస్సులో బివి.రాఘవులు మాట్లాడారు. ఇటీవల మంత్రులు ప్రాజెక్టును సందర్శించారని, రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ దానికి కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. ఇప్పటికే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 28 ఏళ్లు గడిచాయని తెలిపారు. తాను ఇప్పటికే నాలుగుసార్లు ఈ ప్రాజెక్టును సందర్శించానన్నారు. ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన ఇరిగేషన్ మంత్రి, జిల్లా మంత్రులు బడ్జెట్‌లో దీనికి రూ.393 కోట్లు మాత్రమే కేటాయించడం ఏమిటని, వాగ్దానాలను ఎలా నెరవేర్చుతారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కనీసం రూ.1500 కోట్లు కేటాయించినా చెప్పిన మాటలపై నమ్మకం ఉండేదన్నారు. అత్తెసరు కేటాయింపులు చాలవని తెలిపారు. ఈ ప్రాజెక్టును చాలా తక్కువ ఖర్చుతో పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా ఏళ్ల తరబడి జాప్యం చేశారని వివరించారు. ఇప్పటికే రూ.6 వేల కోట్లు వెచ్చించినా ఒక్క ఎకరాకూ నీరు ఇవ్వలేదన్నారు. మొదటి సొరంగం పూర్తి చేసినా లైనింగ్ పనులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. రెండో సొరంగంలో తవ్విన మట్టిని మొదటి సొరంగంలో పోశారన్నారు. హెడ్ రెగ్యులేటర్, కాలువలు పూర్తి కాలేదని, అన్నీ అసంపూర్తిగానే ఉన్నాయని తెలిపారు. వెనుకబడిన ప్రాంతంపై చిత్తశుద్ధి మిగతా 7లో

చీఫ్ విప్‌గా జివి ఆంజనేయులు

- అసెంబ్లీలో 15 మంది విప్‌లు
- శాసనమండలి చీఫ్ విప్‌గా అనూరాధ, ముగ్గురు విప్‌లు
- డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ?

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభ, మండలిలో చీఫ్ విప్, విప్‌లను నియమించారు. గతంలో ఎన్నడూ లేనంతగా 15 మంది విప్‌లను నియమించారు. అసెంబ్లీలో చీఫ్ విప్‌గా జివి ఆంజనేయులు, విప్‌లుగా బెందాళం అశోక్, బొండా ఉమా, దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, డాక్టర్ విఎం థామస్, తొయ్యక జగదీశ్వరి, కాలువ శ్రీనివాసులు, రెడ్డప్పగారి మాధవి, పిజివిఆర్ నాయుడు (గణబాబు), తంగిరాల సౌమ్య, యార్లగడ్డ వెంకట్రావు, బిజెపి నుండి సి ఆదినారాయణరెడ్డి, జనసేన నుండి అరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాసులు, బొమ్మిడి నాయకర్ ఉన్నారు. శాసనమండలిలో చీఫ్ విప్‌గా పంచుమర్తి అనూరాధను నియమించారు. విప్‌లుగా టిడిపి నుండి వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, జనసేన నుండి పిడుగు హరిప్రసాద్‌ను నియమించారు. మంత్రి పదవి ఆశించి భంగపడ్డ వారందరికీ విప్ పదవులతో సరిపెట్టారనే చర్చ జరుగుతోంది. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణంరాజును నియమించినట్లు తెలిసింది. మంగళవారం అర్ధరాత్రి వరకు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల కాలేదు.

అల్పపీడన ఎఫెక్ట్

- పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు
- నెల్లూరులో పిడుగుపాటుకు 11 జీవాలు మృతి

ప్రజాశక్తి-యంత్రాంగం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచే ఆకాశ మేఘావృతమై, వర్షం కురిసింది. చలిగాలి తీవ్రత సైతం పెరిగింది. నెల్లూరు జిల్లాల్లో పిడుగుపాటుకు 11 గొర్రెలు మృతి చెందాయి. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నెల్లూరు జిల్లాలో భారీ వర్షంతో పాటు, పిడుగు పడటంతో 11 గొర్రెలు మృతి చెందాయి. కావలి మండలం కొత్తసత్రంరెడ్డి పాలానికి చెందిన నక్కా రామచంద్రయ్య తన గొర్రెలను పొలాల్లోకి మేత కోసం తోలుకెళ్లారు. ఒక్కసారిగా భారీ వర్షంతోపాటు పిడుగుపడటంతో ఈ ఘటన చోటుచేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై చిరు జల్లులు పడ్డాయి. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పరిసర ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో చలిగాలులు వీస్తున్నాయి. వాతావరణం మేఘావృతమై, చినుకులు పడుతున్నాయి. తిరుమల కొండపై భక్తులు చలికి ఇబ్బందులు పడుతున్నారు.

పరువు నష్టం కేసులో జగన్‌కు ఊరట

ప్రజాశక్తి-అమరావతి: తెలుగుదేశం పార్టీ నేతలు భూ దందాలకు పాల్పడుతున్నారంటూ సాక్షి పత్రికలో వచ్చిన కథనాలు నేపథ్యంలో పురపాలక శాఖ మంత్రి హోదాలో పొంగూరు నారాయణ అప్పట్లో దాఖలుచేసిన పరువు నష్టం కేసులో మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి విజయవాడ ఎంపి, ఎమ్మెల్యే కేసుల ప్రత్యేక కోర్టులో జరుగుతున్న విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి జగన్‌కు మినహాయింపు ఇచ్చింది. కింది కోర్టు విచారణకు జగన్‌కు బదులుగా న్యాయవాది హాజరయ్యేందుకు అనుమతి మంజూరుచేసింది. తదుపరి విచారణ వచ్చే నెల 20కు వాయిదా వేసింది.

సాగుదారుల హక్కు చట్టానికి సవరణలు

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

ఎపి కౌలు రైతు సంఘం చర్చా కార్యక్రమంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, చిత్రంలో వి శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కు చట్టానికి పలు సవరణలను ఎపి కౌలు రైతు సంఘం ప్రతిపాదించింది. ఈ చట్టంపై సవరణలు, ప్రత్యామ్నాయాలపై చర్చా కార్యక్రమాన్ని విజయవాడలోని ఎంబివికెలో మంగళవారం నిర్వహించింది. వివిధ జిల్లాల నుంచి హాజరైన కౌలు రైతు సంఘం నాయకులు పలు అంశాలను చర్చలో ప్రస్తావించారు. ముఖ్యంగా ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం రూ.1.60 లక్షల వరకూ హామీ లేని రుణాలివ్వాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ విధానం అమలు చేసే అంశాలను చట్టంలో చేర్చాలని కోరారు. కౌలు రైతులకు ఇచ్చే కార్డుల కాలపరిమితిని కనీసం మూడేళ్లు ఉండాలని, కార్డును ప్రతియేటా రెన్యువల్ చేసుకోవాలనే విధానం ఉండాలన్నారు. కౌలు రైతుల కార్డులు, పంట నష్టపరిహారం తదితర అంశాలపై సోషల్ ఆడిట్ నిర్వహించాలనే అంశాన్ని చట్టంలో చేర్చాలని తెలిపారు. పంటల వారీ ఖరీఫ్‌కు, రబీకి రెండు పర్యాయాలు కార్డుల కోసం దరఖాస్తు చేసేకునే అవకాశం ఇవ్వాలని కోరారు. సర్వే నెంబరు, ఖాతా నెంబరు వంటి సాంకేతికపరమైన విషయాలన్నీ వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు భర్తీ చేస్తారని చట్టంలో చేర్చాలన్నారు. కౌలుదారులకు కార్డులు ఇచ్చేందుకు రైతు అభ్యంతరం వ్యక్తం చేస్తే, దరఖాస్తు తిరస్కరించకుండా భూమి చుట్టుపక్కల రైతుల కౌలు రైతులను విచారించి కౌలుదారు సాగు చేస్తున్నాడని తేలితే అభ్యంతరాలు పక్కనపెట్టి అతనికే కార్డు ఇస్తామని చట్టంలో సవరణ చేయాలని తీర్మానించారు. ఆలయ, వక్ఫ్ భూములను భూమిలేని పేదలకే కౌలుకు ఇవ్వాలని, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో సాగునీటి సంఘాల్లో వీరిని సభ్యులుగా చేరడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులుగా గుర్తిస్తూ సవరణను ప్రతిపాదించారు. ఆర్బిట్రేషన్ అధికారం గ్రామ స్థాయి వ్యవసాయ అధికారికి ఉండాలని, రైతులు, కౌలు రైతులకు మధ్య సమస్య తలెత్తినప్పుడు పరిష్కరించడానికి ఈ అధికారి బాధ్యత తీసుకునే అంశాన్ని పొందుపరచాలని కోరారు. సున్నా వడ్డీ పథకం అమల్లో భాగంగా రుణాలు వసూళ్లలో తీసుకున్న మొత్తాన్నే తిరిగి చెల్లించే అవకాశం ఇవ్వాలని బ్యాంకులను ఆదేశించడం, వ్యవసాయ పరికరాల్లో సబ్సిడీ పథకాలన్నీ కౌలు రైతులకు వర్తించే అంశాలను పొందుపరచాలని పేర్కొన్నారు. కొన్నిచోట్ల వందల ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారని, ఇలా కాకుండా కౌలు రైతులు తీసుకునే కౌలు భూమి విస్తీర్ణానికి ఒక పరిమితి పెట్టాలని, ముందస్తుగా కౌలు చెల్లించే విధానాన్ని నిషేధించాలని సవరణలు చేయాలని చర్చలో పలువురు ప్రతిపాదించారు.

ఎపి సాగుదారుల హక్కు చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే సభలో ప్రవేశపెట్టి, చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కౌలు రైతుల రక్షణ కోసం గతంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 2011 ఎల్ఇసి చట్టాన్ని గత ప్రభుత్వం రద్దు చేసి, యజమాని సంతకం తప్పనిసరి చేస్తూ తీసుకొచ్చిన చట్టం వల్ల సుమారు 4.50 లక్షల మంది కార్డులు పొందే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ నిబంధన కౌలు రైతులు కార్డులు పొందటానికి ఆటంకంగా మారిందని, ఫలితంగా కౌలు రైతులకు పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు తదితర ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో వారు వ్యవసాయానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకురానున్న కౌలు రైతుల గుర్తింపు కార్డుల చట్టానికి సవరణలు చేస్తూ కౌలు రైతు సంఘం రూపొందించిన నూతన ముసాయిదా చట్టాన్ని గుంటూరు జిల్లా రేవేంద్రపాడుకు చెందిన అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు ఓ శ్రీనివాసరావు భార్య నాగమణి ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. కౌలు రైతు సంఘం ప్రవేశపెట్టిన ముసాయిదా చట్టాన్ని వ్యవసాయ నిపుణులు, న్యాయవాదులు, అధికారులు, సాగు రైతులతో చర్చించి సవరణలు, ప్రత్యామ్నాయాలు తయారుచేశామని, ప్రభుత్వం సాకులు చెబుతూ చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టకుండా కాలయాపన చేయడం తగదన్నారు. చట్టం అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కౌలు రైతులు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.కె.ఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ఇ-క్రాప్‌లో పంట, సాగుదారుని వివరాలు నమోదైన వెంటనే వాటిని బ్యాంకులకు అందించాలన్నారు. రైతులకు అందిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ చాలా తక్కువగా ఉన్నందున పెంచాలని కోరారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం దేశ వ్యాప్తంగా అమలు చేయాలన్నారు. 2006 నుంచి ఈ చట్టం అక్కడ అమలు చేస్తున్నట్లు చెప్పారు. పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ చర్చా కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు చుండూరు రంగారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు టివి లక్ష్మణస్వామి, బైరగాని శ్రీనివాసరావు, పంచకర్ల రంగారావు, పి రాజబాబు, ఎం రామాంజనేయులు, జి గోపాల్, ఎస్ మార్క్, కె శివనాగేంద్ర, బాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

18న కలెక్టరేట్ల ఎదుట ధర్నా

- జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వేతనాలు పెంచాలని, ఒప్పంద జిఓలు విడుదల చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న కలెక్టరేట్ల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె పోశమ్మ, కె ధనలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని, ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని కోరారు. ఫిబ్రవరిలో ఆశావర్కర్లతో ప్రభుత్వం చర్చలు జరిపి అంగీకారం కుదిరిన అంశాలపై వెంటనే జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త రికార్డ్స్ ప్రభుత్వం ఇవ్వాల్సి ఉండగా నేటికీ ఇవ్వలేదని, ఆశాలు చేతి నుంచి ఖర్చు చేయాల్సి వస్తుందని వెల్లడించారు. జిఓలు ఇవ్వని కారణంగా మరణించిన ఆశాలకు బీమా, మట్టి ఖర్చులు ఇవ్వటం లేదని పేర్కొన్నారు. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించినా అమలుకావడం లేదని తెలిపారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్ అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆశాల నియామకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని, రాజకీయ జోక్యం తగ్గించాలని కోరారు. ఎఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశా వర్కర్లకు ఎఎన్ఎం, హెల్త్ సెక్రటరీ, స్టాఫ్ నర్స్ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వాయిదా పడింది. పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా ఆధ్వర్యాన ఈ నెల 14న నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సమగ్రశిక్షా డైరెక్టర్ బి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, త్వరలో తేదీ, ఇతర వివరాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు

మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు లక్ష్యంగా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయడానికి ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని అధికారులను రోడ్లు, భవనాలశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఆర్అండ్‌బి శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మొత్తం 45,378 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా ప్రధాన రోడ్లు ఉండగా, అందులో 22,798 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం 9,484 కిలోమీటర్ల మేర గుంతల మరమ్మతులకు రూ.283 కోట్ల నిధులతో 1,658 పనులకు ఆమోదం తెలిపి, ఇప్పటికే టెండర్లను ఆహ్వానించిందన్నారు. ఇందులో 1,547 పనులకు ఇప్పటికే టెండర్లు రాగా, మిగిలిన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. 1,408 పనులకు సంబంధించి పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ఇప్పటికే అంగీకారం తెలిపారని, 925 పనులు చేయడానికి ఒప్పందాలు చేసుకున్నామన్నారు. దెబ్బతిన్న మొత్తం రోడ్లు 9,484 కిలోమీటర్లు కాగా, 506 పనులు ఇప్పటికే ప్రారంభం కావడంతోపాటు, దాదాపు 563 కిలోమీటర్ల రోడ్లకు గుంతలు పూడ్చే పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయని, అవి తగ్గిన వెంటనే ఆయా డివిజన్లలో పనులు మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. అదే సమయంలో రోడ్ల పనులు పూర్తయిన తర్వాత రోడ్ల వారీ గుంతలు రహిత సర్టిఫికెట్లను క్షేత్రస్థాయి సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్అండ్‌బి శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఇఎన్‌సి నయిముల్లా, ఎన్‌హెచ్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టుల ఫీజిబులిటీ స్టడీ కోసం రూ.2.27 కోట్లు

రాష్ట్రంలో 6 గ్రీన్ ఎయిర్‌పోర్టుల ఫీజిబులిటీ స్టడీ కోసం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేయనున్నామని మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని, అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలులో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు నెల్లూరు (దగదర్తి) ఎయిర్‌పోర్టుకు సంబంధించి, ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా భూమి కోసం అధ్యయనం చేసి, కేంద్రానికి నివేదికలు ఇచ్చామన్నారు.

ట్రూఅప్ ఛార్జీలపై అభ్యంతరాలకు మరో 15 రోజులు సమయం ఇవ్వండి

- ఎపిఇఆర్‌సి కార్యదర్శికి వి.శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యుత్ పంపిణీ సంస్థలు దాఖలు చేసిన ట్రూఅప్ ఛార్జీలపై అభ్యంతరాలు తెలియజేసేందుకు మరో 15 రోజులు సమయం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆయన ఎపిఇఆర్‌సి సెక్రటరీకి మంగళవారం లేఖను రాశారు. ఈ నెల నాలుగో తేదీన ప్రకటించిన బహిరంగ నోటీసు ద్వారా 2023-24 ఎఫ్‌పిపిసిఎ ప్రతిపాదనలపై ఈనెల 19వ తేదీలోపు అభిప్రాయాలు అభ్యంతరాలు తెలియజేయాలని కోరారని, అంత తక్కువ సమయం సరిపోదని పేర్కొన్నారు.

దీనిపై పూర్తి సమాచారం సేకరించి, పట్టికలు పరిశీలించి విశ్లేషించి అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలిపేందుకు ప్రస్తుతం ఇచ్చిన సమయం ఏ మాత్రమూ సరిపోదని ఆయన వివరించారు. గత నెలలో 2022-23 సంవత్సరానికి సంబంధించి రూ.8,114 కోట్ల ట్రూఅప్‌పై రిటైర్ అవుతున్న ఛైర్మన్ హడావుడిగా నోటిఫికేషన్ ఇచ్చి బహిరంగ విచారణ కూడా తక్కువ సమయంలోనే జరిపి రూ.6072 కోట్ల భారాన్ని వినియోగదారులపై మోపిన సందర్భంలోనూ తగు సమయం ఇవ్వలేదని, అయినా అభ్యంతరం తెలిపామని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై ఎటువంటి భారం మోపబోమని ప్రజలకు హామీ ఇచ్చిందని, ఈ నేపథ్యంలో 2023-24 సంవత్సరం ట్రూఅప్ ఛార్జీల ప్రతిపాదనలు ప్రజలకు ఆమోదయోగ్యంగా లేవని తెలిపారు. ఈ భారాలు ప్రజలు మోయలేనివిగా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై సిపిఎంతో పాటు ఇతర సంఘాలు, సాధారణ ప్రజలు అభ్యంతరాలు, అభిప్రాయాలు సమగ్రంగా తెలిపేందుకు మరొక 15 రోజుల పాటు సమయం పొడిగించాలని కోరారు. కనీసం నవంబరు నెల ఆఖరి వరకూ అభ్యంతరాలకు అవకాశం కల్పించాలని, గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

వైసిపిది ద్వంద్వ వైఖరి

- ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీ సమావేశాలకు వైసిపి ఎమ్మెల్యేలు హాజరవ్వడం లేదని, శాసనమండలి సమావేశాలకు మాత్రం ఆ పార్టీ ఎమ్మెల్సీలు హాజరవుతున్నారని బిజెపి ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణ అన్నారు. ఇది వైసిపి ద్వంద్వ వైఖరికి అద్దం పడుతోందన్నారు.

బడ్జెట్‌పై అవగాహన పెంచుకునేందుకు ఉపయోగం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన శిక్షణ శాసనసభ నిర్వహణ, బడ్జెట్‌పై అవగాహన పెంచుకునేందుకు ఎంతో ఉపయోగపడిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. 84 మంది కొత్త ఎమ్మెల్యేలు సభకు వచ్చారని, వీరందరికీ అవగాహన సదస్సు దోహదపడుతుందన్నారు.

చంద్రబాబు పాలనలోనే సభకు గౌరవం : ఎమ్మెల్సీ కె శ్రీకాంత్

చంద్రబాబు పాలనలోనే శాసనసభ గౌరవ సభగా ఉంటుందని ఎమ్మెల్సీ కె శ్రీకాంత్ అన్నారు.

సభను మరింత హుందాగా నిర్వహించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన శిక్షణ ఉపయోగపడుతుందన్నారు.

అభివృద్ధిపై అవగాహన : ఎమ్మెల్యే నజీర్ అహ్మద్

బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి అంశాలపై శిక్షణ కార్యక్రమంలో మంచి అవగాహన కల్పించారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. బడ్జెట్‌లో ఏయే శాఖలకు ఎంత కేటాయించారు... ఆయా శాఖల్లో ఎలా అభివృద్ధి జరుగుతుందో తెలియజేశారన్నారు.

బడ్జెట్‌పై జగన్, బుగ్గన వ్యాఖ్యలు సరికాదు

- టిడిపి అధికార ప్రతినిధి విజయకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర బడ్జెట్‌పై వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్థికశాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని టిడిపి అధికార ప్రతినిధి విజయకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగ్ నివేదిక ప్రకారం గతేడాదితో పోలిస్తే నాలుగు నెలల్లో దాదాపు రూ.3,900 కోట్ల ఆదాయం పెరిగిందని అన్నారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్, బుగ్గన, ఐఎఎస్ అధికారులు సత్యనారాయణ, రావత్‌లే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు.

ఓట్లు వేసిన 1.32 కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని వైసిపి నాయకులు అసెంబ్లీకి వెళ్లకుండా వమ్ము చేశారని టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి విమర్శించారు. ఏ అర్హత ఉందని జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ప్రశ్నించారు. పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు

చేబ్రోలులో నిరసన తెలుపుతున్న స్థానికులు

మద్యం షాపులను తొలగించాలని నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ల మధ్యలో మద్యం షాపులు ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ గుంటూరు, విజయనగరం జిల్లాల్లో మంగళవారం స్థానికులు నిరసన తెలిపారు. మద్యం షాపులను జనావాసాలకు దూరంగా తరలించాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెంలోని చెన్నారెడ్డి కాలనీలో అక్రమంగా మద్యం అమ్మకాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళనలో సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాల, కాలేజీల పిల్లలు, మహిళలు నిరంతరం సంచరించే ప్రాంతంలో మద్యం అమ్మకాలు చేపట్టడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. మహిళలకు రక్షణ ఉండదన్నారు.

మందుబాబులు చుట్టుపక్కల ఇళ్లలోకి ప్రవేశించి తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం మేదరబంద జంక్షన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, పిసిసి సభ్యులు ముప్వల శ్రీనివాసరావు, రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు మాట్లాడుతూ.. జంక్షన్‌లో ఏర్పాటు చేసిన మద్యం షాపును నివాసాలకు దూరంగా తరలించి మహిళలు, బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

సజ్జల భార్గవ్‌రెడ్డిపై కేసుల వివరాలివ్వండి : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

సిఎం చంద్రబాబు ఆయన భార్యపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టింగ్లు పెట్టారంటూ వైసిపి సోషల్ మీడియా మాజీ ఇన్‌ఛార్జి సజ్జల భార్గవ్‌రెడ్డిపై నమోదైన కేసు వివరాలను తమ ముందుంచాలని గుడివాడ రెండో పట్టణ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 14కు వాయిదా వేసింది. ఆ రోజున మధ్యంతర ఉత్తర్వుల జారీ విషయాన్ని పరిశీలిస్తామంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణా జిల్లా, గుడివాడ రెండో పట్టణ పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సజ్జల భార్గవ్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి భీమవరం వన్‌టౌన్, కదిరి గ్రామీణ, పులివెందుల పోలీసులు వేర్వేరుగా నమోదు చేసిన కేసుల్లో కూడా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ భార్గవ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

అసెంబ్లీ నిబంధనలు తెలియాల్సిందే : స్పీకరు

- బిల్లులు, పాలసీలపై అధ్యయనం చేయాలి : సిఎం
- పుస్తక రూపంలో ఎన్‌టిఆర్, పుచ్చలపల్లి సుందరయ్య ప్రసంగాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభ రూల్స్, సభ్యులు సభలో ఏం చేయాలో ఏం చేయకూడదో తెలుసుకోవాలని స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. మొదటి, రెండోసారి గెలిచిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలైన ప్రజా ప్రతినిధులకు అసెంబ్లీ కమిటీ హాలులో స్పీకరు అధ్యక్షతన ఒకరోజు వర్కుషాప్ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సంస్థ ప్రతినిధులు ప్రెజెంటేషన్ ఇచ్చారు. వర్కుషాప్‌ను ప్రారంభించిన అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. తాను 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ఇంకా నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని అన్నారు. రోజుకు పది ప్రశ్నలకే సమయం సరిపోతుందని, జీరో అవర్‌లో చెయ్యి ఎత్తిన సభ్యులకు సభలో మాట్లాడే అవకాశం ఇస్తున్నామని చెప్పారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలన్నారు. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలను భాగస్వామ్యులను చేస్తామన్నారు. బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని, సభ్యులకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోవాలని సిఎం సూచించారు. గతంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎన్‌టిఆర్, పుచ్చలపల్లి సుందరయ్య చేసిన ప్రసంగాలు నేడు పుస్తక రూపంలో వస్తున్నాయన్నారు. గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించే వాళ్లమని, రానురానూ ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని, ఇది మంచిది కాదని అన్నారు. ప్రతి సభ్యుడు నిరంతరం సమాజంలో జరుగుతున్న ప్రతి మార్పునూ తెలుసుకోవడంతోపాటు ప్రతి విషయంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శాఖల్లో ఏం జరుగుతుందో అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో.. ఏది కాదో.. తెలియదని, ప్రతి ఒక్కరికీ బడ్జెట్ సమావేశాలపై అవగాహన తప్పనిసరి అని అన్నారు. ప్రజల నమ్మకం మేరకు వారి సమస్యలపై సభలో చర్చించాలని, అర్థవంతమైన చర్చలకు సభావేదిక కావాలని సిఎం పేర్కొన్నారు. ఈసారి సభలో 84 మంది కొత్తవారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, రెండోసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో 30 మంది టిడిపి నుంచి ఉన్నారని అన్నారు.

ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో వచ్చేవని, నేడు లైవ్ టెలికాస్ట్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అవుతున్నాయన్నారు. గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించామని సిఎం చంద్రబాబు అన్నారు.

మనం తీసుకొచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయన్నారు. సభలో ప్రతిపక్షం లేదు కదా అని అనుకోవద్దని, వాళ్లకు బాధ్యత లేకపోవచ్చు, మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దామని సభ్యులకు సూచించారు. సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వాగతించరని పేర్కొన్నారు. మాజీ శాసన సభాపతిగా నాదెండ్ల మనోహర్ తన అనుభవాలను సభ్యులతో పంచుకున్నారు.

సిఎం చంద్రబాబు సమక్షంలో ఎంఒయు మార్చుకుంటున్న రిలయన్స్ ఇండస్ట్రీస్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు

రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టులు

- 500 ప్లాంట్లు ఏర్పాటు
- రిలయన్స్‌తో ప్రభుత్వం ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రూ.65 వేలకోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో సచివాలయంలో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఎంఒయుపై ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ముంబై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ద్వారా రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయం, 2.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఒక్కో ప్లాంట్ రూ.130 కోట్లతో ఏర్పాటవుతుందని, 2.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సాలిడ్ వేస్ట్‌ను ప్లాంట్స్‌కు ఇస్తామన్నారు. రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించాలనే లక్ష్యంగా క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 తీసుకొచ్చామన్నారు. పెట్టుబడులకు రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఎపి కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు. ఇలాంటి భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్‌గా ఐఎఎస్ అధికారులను నియమించి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా వేగంగా ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పారు. ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ట్రాన్స్‌కో జెఎండి కీర్తిని ఎస్కార్ట్ అధికారిగా నియమిస్తున్నామని వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి, ఉద్యోగాల కల్పన ఛైర్మన్ నారా లోకేష్ మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఇది ముందడుగని చెప్పారు. దేశవ్యాప్తంగా రెండు వేల ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రిలయన్స్ లక్ష్యంగా పెట్టుకోగా అందులో 500 ప్లాంట్లు రాష్ట్రంలో పెట్టడం సంతోషకరమన్నారు. ఒప్పందం మేరకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. ఏ అవసరం వచ్చినా తాను వెంటనే స్పందిస్తానని తెలిపారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రిలయన్స్ 8 జిల్లాల్లో ప్లాంట్లు పెడుతుందని అన్నారు. మొదటి ప్లాంట్ ప్రకాశం జిల్లా కనిగిరిలో ఏర్పాటవుతుందని చెప్పారు.

కక్ష కట్టి అక్రమ కేసులు : అంబటి, నాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి కార్యకర్తలు, నాయకులను టిడిపి కూటమి ప్రభుత్వం కక్షకట్టి అరెస్టులు చేయిస్తోందని, ఎప్పుడో జరిగిన ఘటనలను ఇప్పుడు బూతద్దంలో చూపెడుతోందని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని ధ్వజమెత్తారు. వివిధ కేసుల్లో నిందితులుగా అరెస్టు అయి గుంటూరు జైలులో ఉన్న పలువురు వైసిపి నేతలను మంగళవారం వారు పరామర్శించారు. జైలులో ఉన్న మేకా వెంకట్రామిరెడ్డి, కళ్లం హరికృష్ణారెడ్డి, పానుగంటి చైతన్యతో వారు ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జైల్లో నిర్బంధించిన చిలకలూరిపేటకు చెందిన సుధారాణి దంపతులను పరామర్శించడానికి వస్తే, తమ రాకకు కొద్ది గంటల ముందే వారిని పీటీ వారెంట్‌తో వేరే జైలుకు తరలించారని తెలిపారు. హెబియస్ కార్పస్ పిటిషన్ వేస్తే తప్ప కార్యకర్తల ఆచూకీ చెప్పని పోలీసులు, వర్రా రవీంద్రారెడ్డిని సైతం సంధ్యారాణి మాదిరిగానే అర్ధరాత్రి మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారని తెలిపారు. తమ కార్యకర్తను తుళ్లూరు డిఎస్‌పి మురళీకృష్ణ బూటు కాలితో తన్నారని ఆరోపించారు. తుళ్లూరు డిఎస్‌పి లాలాపేట పిఎస్‌కి వచ్చి కార్యకర్తపై క్రౌర్యం ప్రదర్శించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ఆ కేసును ఏం చేయదలచుకున్నారు?

- మహిళ ఫిర్యాదు వాపస్‌పై పోలీసులను ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి : మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మరొకరిపై తాను చేసిన ఆరోపణలన్నీ అసత్యాలని, ఆయన తనపై అత్యాచారం చేయలేదంటూ ఫిర్యాదుదారే స్వయంగా ప్రమాణపూర్వక అఫిడవిట్ దాఖలు చేసిన నేపథ్యంలో, అంతకు ముందు ఆమె ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేసిన కేసును ఏం చేయదలచుకున్నారో చెప్పాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఆ కేసును కొనసాగిస్తారో లేదో చెప్పాలంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను లిఖితపూర్వకంగా తమ ముందుంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 28కు వాయిదా వేసింది. అప్పటి వరకు మేరుగ నాగార్జునపై కఠిన చర్యలేవీ తీసుకోవద్దని పోలీసులకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

పిడిఎఫ్ నిర్మాణాత్మక ప్రతిపక్షం

- టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపీమూర్తి నామినేషన్
- గెలిపించాలంటూ కెఎస్ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు విజ్ఞప్తి

ర్యాలీలో పాల్గొన్న నాయకులు (ఇన్‌సెట్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న గోపీమూర్తి)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికవర్గ సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో పిడిఎఫ్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి కాకినాడ కలెక్టరేట్‌లో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ అనంతరం జరిగిన బహిరంగ సభలో కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ.. షేక్ సాబ్జీ అకాల మరణంతో టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అనివార్యమైందని తెలిపారు. గోపీ మూర్తిని గెలిపించుకోవడం ద్వారా సాబ్జీకి ఘననివాళులర్పించాలని అన్నారు. ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోపీ మూర్తిని గెలిపించడం అంటే మన ఉద్యమాన్ని, ప్రజా పక్షాన్ని, బాధిత వర్గాన్ని గెలిపించుకోవడమేనని తెలిపారు. అభ్యర్థి గోపీమూర్తి మాట్లాడుతూ కార్పొరేట్ వ్యక్తులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న తనను ఉద్యమ సంఘాలు బలపర్చాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఎపిటిఎఫ్, అంగన్‌వాడీ, కెవిపిఎస్ తదితర ప్రజా సంఘాలు బలపరిచిన గోపి మూర్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిట్టిబాబు, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకులాల్లో ప్రజల కోసం పనిచేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బారావమ్మ, ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గోపి మూర్తికి సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆయన గెలుపు కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎపిటిఎఫ్ నాయకులు వెంకట్రావు మాట్లాడుతూ పోరాడే పటిమ ఉన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి మాట్లాడుతూ .. కుల, మత, ప్రాంతీయ రాజకీయాలకు అతీతంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పని చేస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. కాంట్రాక్టు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జి.మాణిక్యం, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.అరుణ కుమారి, జ్యోతిబసు, టి.అన్నారం, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉదయ బ్రహ్మం, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సురేష్, పాలిటెక్నిక్ కాలేజీల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాలో ఉప్పు భూముల లీజు నిలిపివేత



- కార్పొరేట్లకు కట్టబెట్టడానికేనా?
- త్వరలో ఎస్‌పివి ఏర్పాటు ?

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

ఉప్పు సాగు చేయని భూములను మిగులు భూములుగా పరిగణించి కార్పొరేట్లకు అప్పచెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఒకవైపు అడుగులు వేస్తుండగా, కృష్ణా జిల్లాలోని ఉప్పు భూములను లీజుకు ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. 2022లో కేంద్ర ప్రభుత్వం సాగు చేయని ఉప్పు భూములను మిగులు భూములుగా నోటిఫై చేయగా, ఆ సంవత్సరం నుండే కృష్ణా జిల్లాలో లీజు ప్రక్రియను కూడా నిలిపివేయడం గమనార్హం. దీంతో ఈ భూములను కూడా కార్పొరేట్లకు కట్టబెడతారన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఇప్పటికే మంగినపూడిలోని 509.29 ఎకరాలను బందరు ఓడ రేవుకు అనుబంధంగా కేటాయించాలన్న ప్రతిపాదన ఉంది. కొన్ని విండ్ పవర్ సంస్థలు కూడా ఈ భూముల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈ భూమల వ్యవహారంపై త్వరలో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి)ని ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

ఎక్కడెక్కడ ...?

మచిలీపట్నం మండలం పల్లెతుమ్మల పాలెంలో రాష్ట్ర ప్రభుత్వానికి 6,600 ఎకరాలు, మచిలీపట్నం మండలం మంగినపూడిలో 509.29 ఎకరాలు, కృత్తివెన్ను మండలం చినపాండ్రేక, ఇంతేరుల్లో 2025 ఎకరాలు చొప్పున మొత్తం 2,534.29 ఎకరాలు కేంద్ర ప్రభుత్వ ఉప్పు భూములున్నాయి. ఈ భూములు కేంద్ర ప్రభుత్వానికి చెందిన సాల్ట్ కంపెనీ పర్యవేక్షణలో ఉన్నాయి. పల్లెతుమ్మలపాలెంలోని 6,600 ఎకరాలు భారత్ సాల్ట్ రిఫైనరీ, మంగినపూడిలోని 509.29 ఎకరాలు గోదావరి సాల్ట్ కంపెనీ, చినపాండ్రేక, ఇంతేరుల్లో ఎం.వి సాల్ట్ (టిజి వెంకటేష్ కంపెనీ) 338 ఎకరాలు, ఇల్లూరి రాఘవయ్య కంపెనీ 60 ఎకరాలు, ఎస్‌కె షిప్పింగ్ (మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కుక్కల నాగేశ్వరరావు కంపెనీ)కి 800 ఎకరాలు, ఎన్‌విఎస్ మూర్తి కంపెనీ 155, శ్రీవాణి 70 ఎకరాలు, మరికొందరు వ్యక్తులు స్వల్ప మొత్తంలో భూములను లీజుకు తీసుకుని ఉప్పు పండిస్తున్నారు. వీటిలో వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఈ భూముల్లో సగటున ఏడాదికి 3 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ఉప్పు ఉత్పత్తి అవుతోంది. అయితే, ఈ సంస్థలకు ఇచ్చిన లీజు కాంట్రాక్టు రెండేళ్ల క్రితం ముగిసింది. ఆ సంస్థలు తిరిగి దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

ప్రార్థనా స్థలాలకు రక్షణ కల్పించాలి

- పాస్టర్ల ఆందోళన

ఆర్‌డిఒకి వినతి పత్రం అందజేస్తున్న పాస్టర్లు

ప్రజాశక్తి - నరసాపురం

ప్రార్థనా స్థలాలకు భద్రత కల్పించాలని కోరుతూ పలువురు పాస్టర్లు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. యలమంచిలి, నరసాపురం, మొగల్తూరు ప్రాంతాలకు చెందిన పాస్టర్లు ఈ అందోళనలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆర్‌టిఐ యాక్ట్ ప్రకారం క్రైస్తవ ప్రార్థనా మందిరాల సమాచారం అందించాలని కోరిన వ్యక్తిని అరెస్టు చేయాలంటూ పాస్టర్లు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్లు రూబెన్, గుమ్మాపు శ్యామ్, ఈదా జాషువా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాస్టర్ల డేటాను సచివాలయ సిబ్బంది ద్వారా ప్రభుత్వం సేకరించడం దారుణమన్నారు. ఈ విధానం సేవ చేసే వారిని భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. పాలకొల్లు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి మతవిద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం డేటా సేకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పాస్టర్లు ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్‌డిఒ దాసి రాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎడివి ప్రసాద్, కృపావరం, శ్యాంసన్, ఏలియరాజు, సి రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

- ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి- బేతంచెర్ల

నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధిత తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.... పెద్దకొలుములపల్లి గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలిక తన ఇంటి వద్ద ఆడుకుంటుండగా సమీప బంధువు, వరుసకు మామ అయిన ఎల్లయ్య తన ఇంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక అనారోగ్యంతో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యుల పరీక్షలో అసలు విషయం బయటపడింది. బాలికను ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Piramal Finance

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు- తాజా అమ్మకం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే', "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/రుణ గ్రహీత(లు)/సహ రుణ గ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (08.11.2024)
లోన్ కోడ్ నం.: 02400006996 విజయవాడ (శాఖ), వికాస్ బల్లి (రుణగ్రహీత) నాగేశ్వరరావు బల్లి (సహ రుణగ్రహీత 1)	తేది : 20.02.2020, రూ.26,66,240/- (ఇరవై ఆరు లక్షల అరవై ఆరు వేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520007, కృష్ణ, విజయవాడ, యనమలకుదురు, తాగూర్ రోడ్డు, యనమలకుదురు, తాగూర్ రోడ్డు ఎన్ఎ, శివ గంగా ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-1 : ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్. సరిహద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : లిఫ్ట్, మెట్లకేస్ మరియు కామన్ ఏరియా, పడమర : ఓపెన్ టు స్కై.	రూ.18,70,000/- (పద్దెనిమిది లక్షల డెభై వేల రూపాయలు మాత్రమే)	రూ.1,87,000/- (ఒక లక్షా ఎనభై ఏడు వేల రూపాయలు మాత్రమే)	రూ.46,81,249/- (నలభై ఆరు లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 20.12.2024, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 1.00 గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 19.12.2024, సా॥ 4.00 గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ www.piramalfinance.com/e-Auction.html లేదా మా ఇ మెయిల్ piramal.auction@piramal.com ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ & ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.

తేది : 13 నవంబరు, 2024, ప్రదేశం : ఎ.పి. సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు- తాజా అమ్మకం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే', "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/రుణ గ్రహీత(లు)/సహ రుణ గ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (08.11.2024)
లోన్ కోడ్ నం. : 02400007042 విజయవాడ (శాఖ), పూసల వెంకట శేషమ్మ (రుణగ్రహీత)	తేది : 22.02.2020, రూ.13,62,776/- (పదమూడు లక్షల అరవై రెండు వేల ఏడు వందల డెభై ఆరు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-521108, కృష్ణ, ప్రసాదంపాడు, సెంట్ ఆన్స్ స్కూల్ వద్ద, సెంట్ అన్స్ స్కూల్ నిలయం, శ్రీ సాయి నిలయం, ఒకటవ అంతస్తు ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-1 : ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు బాల్కానీ, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : మెట్లకేస్, ఫ్లాట్ నం.ఎఫ్.ఎఫ్-2 తర్వాత కారిడార్.	రూ.17,84,000/- (పదిహేడు లక్షల ఎనభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)	రూ.1,78,400/- (ఒక లక్షా డెభై ఎనిమిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)	రూ.19,21,912/- (పంతొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 05.12.2024, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 1.00 గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 04.12.2024, సా॥ 4.00 గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ www.piramalfinance.com/e-Auction.html లేదా మా ఇ మెయిల్ piramal.auction@piramal.com ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ & ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.

తేది : 13 నవంబరు, 2024, ప్రదేశం : ఎ.పి. సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

equitas Equitas Small Finance Bank

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(ఇంతకుముందు ఇక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడినది)
రిజిస్టర్డ్ ఆఫీసు: నెం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నాసలై, చెన్నై-600002.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఇక్విటాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇహెచ్ఎఫ్ఎల్) / ఇక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇఎఫ్ఎల్)/ ఇక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్ఎఫ్‌బి) వారి వద్ద నుంచి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు రుణాలను పొందారు. సదరు రుణగ్రహీతలు వాయిదాలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు ఆర్బీఐ జారీచేసిన మార్గదర్శకాల మేరకు వారి రుణ ఖాతాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్(ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూర్డు స్థిరాస్తులు, రుణం మరియు తేదినాటికి రుణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి వాన్న రుణాల మొత్తాలను దిగువ పేర్కొనబడ్డాయి. ఇందుమూలంగా రుణగ్రహీతలకు మరియు సమస్త ప్రజానీకానికి అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటార్ తెలియజేయునది ఏమనగా సర్ఫేసి చట్టం, 2002 యొక్క నియమాల క్రింద దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లపై చర్యను ప్రారంభించబడినది మరియు సదరు ఆస్తిలో లావాదేవీలు జరపరాదు. ఈ నోటీసు నుండి 60 (అరవై) రోజుల్లోపు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించుటలో విఫలం చెందితే, క్రింది సంతకతందారుడు ఆస్తుల స్వాధీనతా మరియు వాటిని విక్రయించు అధికారంతోసహా సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలలో ఏదేని ఒకటి లేదా మరిన్నింటిని వినియోగిస్తారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు) / హామీదారు(ల) పేరు (బ్రాంచ్ పేరు)/రుణ నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ (స్థిరాస్తి)
1	బ్రాంచ్: గుంటూరు L.No: 700009504449 రుణగ్రహీత: శ్రీ నీలం శ్రీనివాస రావు సహ-రుణగ్రహీత: శ్రీమతి నీలం అరుణ	30-10-2024 & 1525125	**షెడ్యూల్ -1,** ఆస్తి యజమాని: నీలం శ్రీనివాసరావు, కొలకలూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ, తెనాలి మండలం దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా-522307లోని ఆర్ఎస్.నెం.1269/1లోని 726 చ.గ.లు లేదా 607 చ.మీ.లు లేదా 6534 చ.మీ.ల విస్తీర్ణంలోని డోర్ నెం.19-110 దగ్గరలోని నివాసిత ఖాళీ సైటు. కింది సరిహద్దులను కలిగి ఉంది. ఉత్తరం: బి,సి,బి ఆస్తి షెడ్యూల్ 1వ ఐటం,, ఇ షెడ్యూల్, దక్షిణం: శ్రీ నీలం ఏడుకొండలు మరియు రత్తయ్య ఆస్తి, తూర్పు: శ్రీ.సుంకర వెంకటసత్యనారాయణ ఆస్తి, పడమర: ఎఫ్ షెడ్యూల్ ఆస్తి (దువుల్లా సామ్రాజ్యం), లినియర్ కొలతలు: 726 చదరపు గజాలు లేదా 607 చదరపు మీటర్లు లేదా 6534 చ.అ.ల ఆర్ఎస్ నెం.1269/4లోని విస్తీర్ణం (చ.అ.లు): 6534 చ.అ.లతో దుగ్గిరాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లాలో పరిధిలలో కలదు. **షెడ్యూల్-2:** ఆస్తి యజమాని: నీలం శ్రీనివాసరావు, కొలకలూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ, తెనాలి మండలం, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా -522307లోని ఆర్ఎస్ నెం.1269/1లోని 354చ.గ.లు లేదా 295.97 చ.మీ.లు లేదా 3186 చ.అ.ల విస్తీర్ణంతో డోర్ నెం.19-110 దగ్గరలోని కమర్షియల్ ఏసిసి షెడ్డు. కింది సరిహద్దులను కలిగి ఉంది. ఉత్తరం: గుంటూరు నుండి హనుమాన్‌పాలెం రోడ్డు, దక్షిణం: డి షెడ్యూల్ 2వ ఐటం నీలం ఏడుకొండలు, తూర్పు: పి నాగేశ్వరరావు యొక్క ప్రహరిగోడ, పడమర: పులి డెనిష్ బాబు మరియు ఇతరులు, లినియర్ కొలతలు: విస్తీర్ణం: 354 చదరపు గజాలు లేదా 295.97 చదరపు మీ.లు లేదా 3186 చ.అ.లతో ఆర్ఎస్ నెం.1269/1లోని (చ.అ.లు):3186 దుగ్గిరాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుంటూరులోని రిజిస్ట్రేషన్ జిల్లాలో ఉంది. **షెడ్యూల్-3:** ఆస్తి యజమాని: నీలం శ్రీనివాసరావు, కొలకలూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ, తెనాలి మండలం, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా-522307లోని ఆర్ఎస్‌నెం.1269/1లోని 77.92చ.గ.లు లేదా 65.15 చ.మీ.ల లేదా 701.28 చ.అ.ల విస్తీర్ణంతో డోర్ నెం.19-110 దగ్గరలోని నివాసిత ఖాళీ స్థలం, దిగువ సరిహద్దులను కలిగి ఉంది. ఉత్తరం: బి షెడ్యూల్ 2వ ఐటం నీలం ప్రసాదరావు ఆస్తి, దక్షిణం: ఇ షెడ్యూల్ 1వ ఐటం నీలం శ్రీనివాసరావు ఆస్తి, తూర్పు : శ్రీ.సుంకర వెంకట సత్యనారాయణ, పడమర: డి షెడ్యూల్ 1వ ఐటం నీలం యేడుకొండలు ఆస్తి, లినియర్ కొలతలు: విస్తీర్ణం 77.92 చదరపుగజాలు లేదా 65.15చదరపు మీటర్లు లేదా 701.28 చ.అ.ల విస్తీర్ణంతో ఆర్ఎస్ నెం.1269/1 లో(చ.అ.లు)701.28 చ.అ.ల విస్తీర్ణంతో దుగ్గిరాల సబ్ రిజిస్ట్రేషన్ మరియు గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకలదు.
2	బ్రాంచ్: విజయవాడ L.No: EMFVJAWD0062326 రుణగ్రహీత: శ్రీ. వీరంకి శివనాగేశ్వర రావు సహ-రుణగ్రహీత: శ్రీమతి వీరంకి భవాని	22-10-2024 & 2343348	కానూరు గ్రామం మరియు పంచాయతీ, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్రలోని ఆర్ఎస్ నెం.107/2, ప్లాట్ నెం.133, డోర్‌నెం.1-51 దగ్గర, సాయి ఎన్‌క్లేవ్‌లోని 200 చ.గ.లకుగాను 30చ.గ.ల విడదీయలేని స్థలభాగంతో 805.0చ.అ.ల నిర్మితమైన ఏరియా మరియు 100.0చ.అ.ల వుమ్మడి ఏరియా, 100చ.అ.ల పార్కింగ్ ఏరియా విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి, ఎఫ్-1 కలిగిన ఆస్తి మొత్తం. స్థలానికి సరిహద్దులు: తూర్పు: ఇతర ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం.13కు చెందిన ఆస్తి, పడమర: 33.0 అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33.0 అ.ల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: వుమ్మడి కారిడార్, లిఫ్ట్, మెట్లు. కొలతలు: 30.0 చ.గ.లు లేదా 25.08 చ.మీ.లు, 805.0చ.అ.ల విస్తీర్ణంతో పటమట సబ్ రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా క్రిష్ణ పరిధిలోని కలదు.
3	బ్రాంచ్: విజయవాడ L.No: SEVJAWD0376476 రుణగ్రహీత: శ్రీ దాసరి రమేష్ సహ-రుణగ్రహీత: శ్రీమతి దాసరి శివదుర్గ	22-10-2024 & 1006468	యాదవుల బజార్, ప్రసాదంపాడు గ్రామం & గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, గుణదల ఎస్ఆర్ఓ, విజయవాడ ఈస్ట్, రిజిస్ట్రేషన్ జిల్లా, కృష్ణా రెవెన్యూ జిల్లా పరిధిలోని ఆర్ఎస్ నెం.65/5 లోని 97.22 చ.గ.లు లేదా 81.28 చ.మీ.ల విస్తీర్ణంతో అసెస్మెంట్ నెం.6604, డోర్ నెం.11-39 కలిగిన నివాసిత ఇంటి మొత్తం. క్రింది సరిహద్దులను కలిగి ఉంది: ఉత్తరం: పంచాయతీ బజార్, దక్షిణం: ఇతరుల ఆస్తి, తూర్పు: కొప్పనాతి వీర్రాజు ఆస్తి సరిహద్దు, పడమర: యర్రంశెట్టి బుజ్జిబాబు ఆస్తి సరిహద్దు, కొలతలు: విస్తీర్ణం 97.22 చదరపు గజాలు లేదా 81.28 చ.మీ.ల విస్తీర్ణంలోని సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా గుణదల మరియు రిజిస్ట్రేషన్ ఈస్ట్ జిల్లాలో కలదు.

తేది :13-11-2024
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి,
ఇక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

IDBI BANK LTD

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
గుడివాడ శాఖ, చింతాస్ ప్లాజా, మెయిన్ రోడ్డు, కృష్ణా జిల్లా, గుడివాడ, పిన్-521301, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : శ్రీమతి సిమ్మశెట్టి మరియమ్మ మరియు శ్రీ సిమ్మశెట్టి చందు గారిని చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.4,18,218.93 (అక్షరాలా నాలుగు లక్షల పద్దెనిమిది వేల రెండు వందల పద్దెనిమిది రూపాయలు మరియు పైసలు తొంభై మూడు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.22-07-2024 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, చట్టం 2002 సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.08-11-2024 న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.05-11-2024 నాటికి రూ.4,26,917.93 (అక్షరాలా నాలుగు లక్షల ఇరవైఆరు వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మరియు పైసలు తొంభై మూడు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీతో **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తుల యొక్క వివరము

తనఖావుంచబడిన ఆస్తులు (ది.13-10-2022 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.11269/2022 మరియు ది.21-03-2023 నాటి దస్తావేజు నెం.3026/2023 ప్రకారం శ్రీమతి సిమ్మశెట్టి మరియమ్మకు చెందిన ఐడిబిఐ బ్యాంక్‌కు తనఖావుంచబడిన ఆస్తులు):

షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రేషన్, గుడివాడ మునిసిపాలిటీ పరిధిలోని మల్యాయపాలెం, గుడివాడ రూరల్‌లోని సర్వే నెం.లు 320,321,322-1,323,324,325,326-2,327,329-1,329-2,329-3,330-2,334,348-1,349 నందలి ఎ.77.46 సెంట్ల భూమి.

షెడ్యూల్-బి: గుడివాడ, మల్యాయపాలెం, పియంఎవై(యు)-వైఎస్ఆర్ జగనన్న నగర్‌లోని సర్వే నెం.లు 320,321,322-1,323,324,325,326-2,327,329-1,329-2,329-3,330-2,334,348-1,349 నందలి మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లలోని 22 చ॥గ॥లలోని బ్లాక్ నెం.సి80 గ్రౌండ్ ఫ్లోర్ నందలి 430చ॥అ॥ల (ఉమ్మడి ఏరియాలలో సమానమైన వాటాతో కలిపి) విస్తీర్ణం గల ఫ్లాట్ నెం.జి6కు సంబంధించిన యావదాస్తి. **బ్లాక్ యొక్క హద్దులు (సి80 బ్లాక్): ఉత్తరం:** 9 మీ॥ రోడ్డు, **దక్షిణం:** బ్లాక్-ఎ12, **తూర్పు:** బ్లాక్-సి79, **పడమర:** 12 మీ॥ రోడ్డు. **గ్రౌండ్‌ఫ్లోర్ నందలి ఫ్లాట్ నెం.జి6కు హద్దులు: ఉత్తరం:** మెట్ల మార్గము, **దక్షిణం:** సి80-జి5 ఫ్లాట్, **తూర్పు:** వరండా, **పడమర:** 12 మీ॥ రోడ్డు-ఖాళీ ప్రదేశము.

తేది : 08-11-2024, ప్రదేశం: గుడివాడ సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

ఋణగ్రహీతలు/ దరఖాస్తుదారు: 1) శ్రీ మల్లిపెద్ది కార్తిక్, తండ్రి: మల్లిపెద్ది వి.ఆర్ ప్రసాద్, డి.ఆర్ నెం. 3-499, ఉండవల్లి మెయిన్ రోడ్డు, టెలిఫోన్ ఎక్స్చేంజ్ ప్రక్కన, తాడేపల్లి మండలం, ఉండవల్లి రూరల్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522501. **శ్రీ మల్లిపెద్ది కార్తిక్, తండ్రి: మల్లిపెద్ది వి.ఆర్ ప్రసాద్,** డి.ఆర్ నెం. 6-418/3, గ్రౌండ్ ఫ్లోర్, రోడ్ నెం.2, ఎం.ఎల్.ఆర్ కాలని, మీర్‌పేట్, హైదరాబాద్-97.

అయ్యా / అమ్మా,

విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా చిరునామాదారు నెం.1 వారు మా ఎనికెపాడు బ్రాంచ్ నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలో మరియు ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను **31-03-2021** న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. **తేది.01.09.2024** నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము **రూ.35,22,120.98 పై॥ (అక్షరాల ముప్పైఐదు లక్షల ఇరవై రెండు వేల నూట ఇరవై రూపాయలు మరియు పైసలు తొంభై ఎనిమిది మాత్రమే)** మరియు **ది.01-09-2024** నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతరఖర్చులు బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

పైన పేర్కొన్న ఖాతాలకి సంబంధించి మీతో నెం.1 నుండి బ్యాంక్‌కి చెల్లించవలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ వివరించబడినవి.

సౌకర్యము	NPA తేదీ నాటికి బకాయి మొత్తము	01.09.2024 వరకు వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ (సరళమైన)	బ్యాంక్ చేసే ఖర్చు/ ఛార్జీలు	మొత్తం బకాయిలు
హౌసింగ్ లోన్ 329806650005982	రూ. 27,24,534.98	రూ. 7,96,406.00	0	రూ.1180.00	రూ. 35,22,120.98
మొత్తం	రూ. 27,24,534.98	రూ. 7,96,406.00	0	రూ.1180.00	రూ. 35,22,120.98

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు శ్రీ మల్లిపెద్ది కార్తిక్ గారు 12.09.2018న పత్రాలను సమర్పించి సెక్యూరిటి వడ్డీని సృష్టించి ఉన్నారు

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరములు: షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్ నెం.503/1, సమీప డోర్ నెం.1-47/14, అసెస్‌మెంట్ నెం.71, డోర్ నెం.1-73 నందు మొత్తం 676.00 చ॥గ॥ల విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 30.00 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇంటి స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఐటమ్ నెం.1లోని 371.38చ॥గ॥లకు హద్దులు: తూర్పు :** ఐటమ్-2లోని ఆస్తి, **దక్షిణం :** రాజా వీధి, **పడమర :** పుల్లగూర తిరుపతమ్మ యొక్క ఆస్తి, **ఉత్తరం :** పుల్లగూర లక్ష్మయ్య యొక్క ఆస్తి.**ఐటమ్ నెం.2లోని 304.00చ॥గ॥లకు హద్దులు: తూర్పు :** బుడ్డి ప్రకాశరావు మరియు పుల్లగూర నాగేశ్వరరావు యొక్క ఆస్తి, **దక్షిణం :** రాజా వీధి, **పడమర :** ఐటమ్-1లోని ఆస్తి, **ఉత్తరం :** పుల్లగూర లక్ష్మయ్య యొక్క ఆస్తి.

షెడ్యూల్-బి : షెడ్యూలు ఎ ఆస్తి లో పేర్కొన్న విస్తీర్ణములో నిర్మించిన **'అల్ఫా టవర్స్'** అను పేరు గల గ్రూప్ హౌస్ లో 2వ అంతస్తు లో 1200 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా, కారు పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు. అందులోని సాధారణ వినియోగాలు, నీటి సదుపాయం, డ్రైనేజీ, నడక మార్గాలు, లిఫ్ట్, ఓపెన్ టెర్రస్ మరియు మెట్లు మొదలగువాటితో గల **ఫ్లాట్ నెం.యస్‌యఫ్-4**కు సంబంధించిన యావదాస్తి. **దీనికిహద్దులు : తూర్పు:** శూన్యాకాశము మరియు బాల్కనీ, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 205, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశము.

కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.35,22,120.98 పై॥ (అక్షరాల ముప్పైఐదు లక్షల ఇరవై రెండు వేల నూట ఇరవై రూపాయలు మరియు పైసలు తొంభై ఎనిమిది మాత్రమే)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి **01-09-2024** వరకు వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేని-యెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కుల ను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

గమనిక : SARFAESI చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం **పూర్వం ది.07-04-2021 న జారీచేసిన డిమాండ్ నోటీసును ఉపసంహరించడమైనది.**

స్థలం : విజయవాడ
తేది: 05-09-2024
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం (హౌసింగ్)
ఎ.పి.హౌసింగ్ బోర్డు, భవానీపురం, విజయవాడ-12

బహిరంగ ప్రకటన

నోటిఫికేషన్ నం.52/ఈ.ఎం-4/ఇఇ-విజయవాడ/2024 తేది : **23.10.2024**

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, విజయవాడ డివిజన్ వారు జి.ఓ.యం.ఎస్.నెం.67/(హెచ్.జి) హెచ్.బి-బి2 శాఖ, తేది : 08.09.2001 యొక్క షరతులు అనుసరించి కేటాయింపుదారులు మరియు థర్డ్ పార్టీల మధ్య చేసుకున్న లావాదేవీల ఆధారంగా మరియు వారి అభ్యర్థన మేరకు ఈ దిగువ తెలిపిన ఇళ్లు, ఎల్ ఐ జి-2 ఇళ్లు రేపల్లె, బాపట్ల జిల్లా వద్ద మరియు ఎల్.ఐ.జి., ఎం.ఐ.జి మరియు ఎం.ఐ.జి-1 ఫ్లాట్లు, భవానీపురం, విజయవాడ, ఎన్ టి ఆర్ జిల్లా వద్ద థర్డ్ పార్టీ బదలాయింపు ఫీజు వసూలు చేస్తూ రిజిస్టరు చేయుటకు ప్రతిపాదించుచున్నారు.

క్ర. సం.	ప్రాంతము మరియు క్యాటగిరీ రేపల్లె, బాపట్ల జిల్లా మరియు భవానీపురం విజయవాడ	అసలు కేటాయించిన వ్యక్తి పేరు	కొనుగోలుదారుల పేరు (థర్డ్ పార్టీ)
1.	ఎల్ఐజి-2 హౌస్ నెం.01	శ్రీ (లేట్) జి.రాధాకృష్ణమూర్తి తండ్రి. లక్ష్మయ్య జి.నాంచారమ్మ (నామినీ) భర్త : (లేట్) జి. రాధాకృష్ణమూర్తి	1. శ్రీమతి. జి.సాంబ్రాజ్యం, భర్త : సుబ్బారావు, 2. శ్రీ.ఎస్.సత్యనారాయణ వర ప్రసాద్, తండ్రి. వెంకటప్పయ్య, 3. శ్రీమతి. జె.గృహలక్ష్మి కుమారి, భర్త : కూర్మాచారి
2.	ఎల్ఐజి-బి.09/ఎఫ్.12	శ్రీ.కె.ప్రసాద్, తండ్రి : సూర్యనారాయణ	శ్రీమతి. ఐ.వందన నీలావతి భర్త : జాన్ బెనర్జీ
3.	ఎంఐజి-బి.01/ఎఫ్.01	శ్రీ.కె.పార్థసారథి, తండ్రి : కృష్ణమూర్తి	శ్రీ.ఎం.మరియదాసు, తండ్రి : ఎం.రాయన్న (మరణించిన థర్డ్ పార్టీ కొనుగోలుదారు)
4.	ఎంఐజి-1-బి. 18/ఎఫ్.05	శ్రీమతి. ఎం.నిర్మల, భర్త : భరద్వాజ	శ్రీమతి. తిరునాథ్ విక్టోరియా, భర్త : తిరునాథ్

పైన తెలియజేసిన సదరు బదలాయింపు కొరకు ఎవరేని అలాటి/నామిని/థర్డ్ పార్టీ లేదా ఎవరేని ఇతర వ్యక్తి లేదా వ్యక్తులు ఏవేని అభ్యంతరాలు కలిగియున్న యెడల సంబంధిత డాక్యుమెంట్లతో వారి అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 15 రోజులలోపల కార్యనిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, విజయవాడ వారికి సమర్పించవలెను. ఆ తరువాత ఎటువంటి అభ్యంతరములు పరిశీలించబడవు మరియు ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించబడుతుంది మరియు భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే పరిమాణమాలకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు బాధ్యత వహించదు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, విజయవాడ
DIPRNo.3291PP/CL/ADVT/1/1/2021-22

AXIS BANK LIMITED

రీటైల్ లెండింగ్ మరియు చెల్లింపు గ్రూపు (లోకల్ ఆఫీస్/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520 002.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (3)తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే, మీ అభ్యర్థన పై దిగువ పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకు పేరున ఇంటరెస్ట్ చూపి దాని ద్వారా వివిధ ఆస్తుల పై ఆర్థిక సహాయం రూపేన సమయానుసారం వివిధ రుణ సదుపాయాలు మంజూరు పొందినారు. బ్యాంకు పేరునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ చూపి టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తాకట్టు పెట్టిన ఆస్తు(లు) వివరాలు క్రింద వివరించబడినవి. బ్యాంకు వారికి బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పార్పమింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సంబందిత ఖాతాలలో పేర్కొనబడిన డిమాండ్ నోటీసుల తేదీల ప్రకారం బ్యాంకుకు బాకీపడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపబడిన కాని తపాలా శాఖ చేత వెనుకకు పంపించబడినది, కావున ఈ నోటీసు జారీచేయబడుతుంది.

క్ర సం.	దరఖాస్తుదారులు / సహ దరఖాస్తుదారులు / హామీదారులు పేర్లు / అకౌంట్ నం.	బకాయి మొత్తం రూ.లో	సమానంగా తనఖాని అందించే ఆస్తులు
2	**1. శ్రీ చిలక విజయ్ శేఖర్,** తండ్రి చిలక సుందర రావు, డో.నం.14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హై స్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124, **ఇక్కడ కూడా : శ్రీ చిలక విజయ్ శేఖర్,** తండ్రి చిలక సుందరరావు, డో.నం.14-6-16 మరియు 17, బ్లాక్ నం.14, డో.నం.46, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హై స్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. ఇక్కడ కూడా : శ్రీ చిలక విజయ్ శేఖర్, కేరాఫ్. ఇన్నోవ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2, గ్రాఫిటీ ఇండియా మెయిన్ రోడ్డు, బెల్స్ లే అవుట్, బ్రూకె ఫీల్డ్, బెంగళూరు, కర్నాటక-560066. **2. శ్రీ చిలక సుందరరావు,** తండ్రి. చిలక నాగయ్య, డో.నం.14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హై స్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. **ఇక్కడ కూడా : శ్రీ చిలక సుందరరావు,** తండ్రి చిలక నాగయ్య, డో.నం.10-10-14, జె బి రెడ్డి కాలనీ, వార్డు నం.12, నిడుబ్రోలు, రామాలయం వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. **3. శ్రీ చిలక రాజశేఖర్,** తండ్రి చిలక సుందరరావు, డో.నం.14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హై స్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. **4. శ్రీమతి చిలక స్వర్ణ జ్యోతి,** భర్త చిలక సుందరరావు, డో.నం. 14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హై స్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. **రుణ ఖాతా సంఖ్య : PHR006908128928 డిమాండ్ నోటీసు తేది : 16-10-2024 ఎన్‌పిఎ తేది : 03-10-2024**	14-10-2024 నాటికి రూ. 31,20,402/- (ముప్పై ఒక్క లక్షల ఇరవై వేల నాలుగు వందల రెండు రూపాయలు మాత్రమే) 15-10-2024 నుండి తదుపరి వడ్డీతో ఒప్పందం ముగిసే సమయానికి చెల్లించాల్సిన మొత్తం, ఈ మొత్తంలో 14-10-2024 వరకు వడ్డీ ప్లస్ అదనంగా ఉన్న ఛార్జీలు.	గుంటూరు జిల్లా, పొన్నూరు ఉపజిల్లా, పొన్నూరు మున్సిపల్ ఏరియాలో బ్లాక్ నం.14, నిడుబ్రోలు గ్రామంలో నేతాజీ నగర్ సర్వే నం.46 అమ్మబడిన ఆ సైట్. **హద్దులు : తూర్పు :** అనంపుడి సాంబశివరావు సైట్-20.10. 3/4 అ.లు., **దక్షిణం :** విక్రేతల మిగిలిన ఇంటి సైట్ అన-60 అ.లు., **పడమర :** మున్సిపల్ రోడ్డు- 20.10. 3/4 అ.లు., **ఉత్తరం :** వద్రనం గోపాలకృష్ణ మూర్తి సైట్ -60 అ.లు. పై సరిహద్దుల సైట్ పరిధిలో 1253 చ.అ.లు. లేదా 139.1/4 చ.గ.లు. లేదా 116.431 చ.మీ.లు. మాత్రమే.
4	**మెసెర్స్ మహ్యాన్ ఫార్మాసిటికల్స్,** దీని ప్రొప్రైటర్. ఎరుగుల సాంబశివరావు ద్వారా ప్రాతినిధ్యం, ఎస్‌వై.నం.519-సి3ఎ2, అమర ఇంజనీరింగ్ కాలేజి ప్రక్కన, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, సాతులూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522549. **2. శ్రీ ఎరుగుల సాంబశివరావు,** తండ్రి. వై.హనుమంతరావు, డో.నం.19-3-4/3, కోట బజారు, నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. **3. శ్రీ ఎరుగుల హనుమంతరావు,** తండ్రి వై.వెంకట రామయ్య, డో.నం.19-3-4/1, కోట బజారు, నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. **4. శ్రీమతి ఎరుగుల కోమల,** భర్త. ఎరుగుల సాంబశివరావు, డో.నం.19-3-4/3, కోట బజారు, నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. **లోన్ అకౌంట్ నం.: 923060050565070, 923030011709724 మరియు 923060050402571 డిమాండ్ నోటీసు తేది : 21-10-2024 ఎన్‌పిఎ తేది : 28-09-2024**	29-09-2024 నాటికి రూ. 31,20,402/- (ముప్పై ఒక్క లక్షల ఇరవై వేల నాలుగు వందల రెండు రూపాయలు మాత్రమే) 30-09-2024 నుండి తదుపరి వడ్డీతో ఒప్పందం ముగిసే సమయానికి చెల్లించాల్సిన మొత్తం, ఈ మొత్తంలో 29-09-2024 వరకు వడ్డీ ప్లస్ అదనంగా ఉన్న ఛార్జీలు.	**తేది : 14.06.2017, సేల్ డీడ్ బేరింగ్ డాక్.నం.6896/2017 క్రింద కవర్‌చేయబడిన షెడ్యూల్ ఆస్తి :** పల్నాడు జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా, సాతులూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామం, డో.నం.519/సి, సబ్ డివిజన్ ప్రకారం కవర్‌చేయబడిన ఎ.లు. 4.43 సెంట్లు. డో.నం.519సి3ఎ కవర్ చేయబడిన పరిధి ఎ.లు. 3.18 సెంట్లు. బయట కవర్ చేయబడిన పరిధి ఎ.లు. 0.36 సెంట్లు. ఆర్‌సిసి రూఫ్ ఒకటవ అంతస్తు ఇప్పటికే ఉన్న గ్రౌండ్, ఒకటవ మరియు రెండవ అంతస్తులు ఫార్మాసిటికల్స్ భవనం ఉన్న **హద్దులు : తూర్పు :** జవ్వాజి సాంబశివరావు స్థలం, **దక్షిణం :** పంగులూరి రమాదేవి స్థలం, **పడమర :** శివరాత్రి శేషమ్మ, తండ్రి కుంచల జానకీ రాములు స్థలం, **ఉత్తరం :** ఎన్ఎస్‌పి మోజర్ కెనాల్. **తేది : 13.05.2015, సెటిల్‌మెంట్ డీడ్ బేరింగ్ డాక్.నం.6819/2015 క్రింద కవర్‌చేయబడిన షెడ్యూల్ ఆస్తి :** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజి-జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా, నరసరావుపేట మున్సిపల్ పరిధి రెవెన్యూ ఏరియా, సత్తెనపల్లి రోడ్డు తూర్పు వైపు సాయినగర్, 2వ లైన్, నరసరావుపేట రెవెన్యూ గ్రామం, డో.నం.77 కవర్‌చేయబడిన పరిధి ఎ.లు. 1.16 సెంట్లు. మరియు బయట కవర్‌చేయబడిన పరిధి 710.23 చ.గ.లు. ఖాళీ సైట్ బయట పరిధి 311.75 చ.గ.లు. లేదా 261.88 చ.మీ.లు. (దక్షిణం వైపు భాగం) ఉన్న **హద్దులు : తూర్పు :** 20 అ.లు. వెడల్పు రోడ్డు -54 అ.లు., **దక్షిణం :** 25 అ.లు. వెడల్పు రోడ్డు - 53.6 అ.లు., **పడమర :** ఏనుగుల బద్రయ్యకు ఇతరులకు అమ్మిన స్థలం-48.6 అ.లు., **ఉత్తరం :** ఏనుగుల నరసింహారావుకు చెందిన సైట్- 56 అ.లు. **తేది : 27.07.2010, సెటిల్‌మెంట్ డీడ్ బేరింగ్ డాక్.నం.11886/2010 క్రింద కవర్‌చేయబడిన షెడ్యూల్ ఆస్తి (షెడ్యూల్ సి) (అంశం 1) :** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజి-జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా, నరసరావుపేట మున్సిపల్ పరిధి రెవెన్యూ ఏరియా, సత్తెనపల్లి రోడ్డు తూర్పు వైపు సాయిబాబా గుడి వెనుక వైపు నరసరావుపేట రెవెన్యూ గ్రామం, డో.నం.77 కవర్‌చేయబడిన పరిధి ఎ.లు. 1.16 సెంట్లు. మరియు ఖాళీ సైట్ బయట కవర్‌చేయబడిన పరిధి 250.44 చ.గ.లు. ఉన్న **హద్దులు : తూర్పు :** బి- షెడ్యూల్ స్థలం-93 అ.లు., **దక్షిణం :** ఎ-షెడ్యూల్ స్థలం- 24 అ.లు., **పడమర :** ఏనుగుల భద్రయ్యకు ఇతరులకు అమ్మబడిన స్థలం- 91 అ.లు., **ఉత్తరం :** 25 అ.లు. వెడల్పు రోడ్డు- 25 అ.లు.

పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు చట్టం యొక్క విభాగము 13(2) క్రింద ఈ నోటీసులోని నియమాలలో పై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెన్షియల్ ఖర్చులు, ఖర్చులతో పాటు మీరు పైన పేర్కొనిన మొత్తంను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలం చెందినచో, SARFAESI చట్టం యొక్క విభాగము 13(4) క్రింద వివరించిన అన్ని హక్కుల ద్వారా బ్యాంకు తదుపరి చర్యలు తీసుకొనును. SARFAESI చట్టం క్రింద ఏదేని అవసరమైన సదరు ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రక్రియలు ఇతర చర్యలు ప్రారంభించుటకు బ్యాంకు అధికారులతో ఈ నోటీసు ఇవ్వడమైనది.

తేది:13.11.2024, ప్రదేశం:ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

హామీలు నెరవేర్చండి!

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ప్రజల ఆశలకు అనుగుణంగా లేదు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో కీలక రంగాలకు కేటాయింపుల్లో కోత స్పష్టంగా కనిపిస్తోంది. సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలను పునరావృతం చేయడం మినహా ఎప్పటి నుంచి అమలుచేస్తారో స్పష్టత లేదు. రూ.43,402 కోట్లతో అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌దీ అదేదారి. మొత్తంగా... ఆదివాసీలు, దళితులు, మహిళలు, మైనారిటీల సంక్షేమానికి నామమాత్రంగానే నిధులు విదిల్చారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో సరిపెట్టారు. మిగతా హామీల అమలుపై నిర్దిష్టత లేదు. 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు, రూ.3000 నిరుద్యోగ భృతిపై దాటవేశారు. 16,347 పోస్టుల భర్తీకి జారీ చేసిన మెగా డిఎస్‌సిని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి, జిఓ నెంబరు 3 పునరుద్ధరణ గురించి నోరుమెదపలేదు. ప్రతి రైతుకూ ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామన్న అన్నదాత సుఖీభవ పరిస్థితీ అలానే ఉంది. రాష్ట్రవ్యాప్త పోరాటాల ద్వారా కౌలు రైతులు సాధించుకున్న కౌలు రైతు చట్టాన్ని గత సర్కారు నీరుగార్చడంతో లబ్ధిదారుల సంఖ్య ఘోరంగా పడిపోయింది. పంట రుణాలు, గిట్టుబాటు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రకృతి ప్రకోపానికి బలైనప్పుడు నష్టపరిహారం తదితర ప్రయోజనాలు కలగాలంటే ప్రస్తుత చట్టాన్ని సవరించాల్సిందే! ఎన్నికల హామీల మేరకు కౌలు రైతుల, రైతు సంఘాల అభిప్రాయాలకు అనుగుణంగా మార్పులు చేసి ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే కొత్త చట్టాన్ని ఆమోదించి, దాదాపు 25 లక్షలుగా ఉన్న కౌలు రైతులను ఆదుకోవడం కనీస ధర్మం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పినా, నిర్వాసితులను పట్టించుకున్న పాపాన పోలేదు. జనాభా ప్రాతిపదికన ఆదివాసీలకు 6.59 శాతం నిధులు ఇవ్వాల్సి ఉండగా, కేటాయించింది రూ.7,557 కోట్లు అంటే 2.57 శాతం మాత్రమే. రాష్ట్రంలో 17 శాతంగా ఉన్న దళితులకు రూ.18,497 కోట్లు అంటే 6.28 శాతం మాత్రమే కేటాయించింది. గతంతో పోల్చినా... రూ.1507 కోట్లు తగ్గాయి.

ఆకాశంలో సగం... అవకాశాల్లో సగంగా ఉండాల్సిన మహిళలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడంపై చూపే ఆత్రం పథకాల అమలులో కానరావడం లేదు. 19 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున అందిస్తామన్న 'మహాశక్తి' జాడే లేదు. తల్లికి వందనం పథకం కింద విద్యార్థికి రూ.15 వేలు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 80 లక్షల మంది తల్లులకు చెల్లించేందుకు రూ.10 వేల కోట్లకుపైగా కేటాయించాల్సి ఉండగా, విదిల్చింది రూ.2,491 కోట్లే! బాలబాలికలకు, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతన పెంపు గురించి ఎక్కడా ప్రస్తావించ లేదు. కార్మికులు, స్కీమ్ వర్కర్ల వేతన పెంపు, సామాజిక భద్రత ఊసే లేదు. మాటిచ్చినట్టుగా విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా వేల కోట్ల ట్రూఅప్ భారం మోపుతున్నారు. 59.81 లక్షల స్మార్ట్ మీటర్ కనెక్షన్లు బిగిస్తామనడం గతంలో టిడిపి విమర్శించినట్టు అదానీ, షిరిడీసాయి ఎలక్ట్రికల్ కంపెనీలకు దోచిపెట్టడమే.

ఇటీవల కాలంలో తరచూ సంభవిస్తున్న తాగునీటి కాలుష్యం, ఆకస్మిక భారీ వర్షాలతో నీట మునగడం వంటి ఘటనల గురించి ప్రస్తావన కానీ, పరిష్కారం కానీ లేనే లేదు. కార్మికులు, సామాజిక భద్రత వంటి అంశాల జాడే లేదు. అమరావతి రాజధాని నిర్మాణానికి అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల నుంచి కేంద్రం ఇప్పిస్తామన్న రూ.15 వేల కోట్లు గ్రాంటో? రుణమో? తేల్చలేదు. కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, విద్యారంగానికి కేటాయించింది 9.8 శాతం నిధులే. నాడు-నేడు పనుల పూర్తికి, ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక బకాయిలు, 12వ పిఆర్‌సికి సంబంధించిన అంశాల ప్రస్తావనే లేదు. రాష్ట్రంలో ప్రతి పౌరుడిపై లక్షా 44 వేల అప్పుల భారం పడిందన్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో మరో రూ.68,743 కోట్ల భారాన్ని మోపడం అన్యాయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి సర్కారు అమలు చేస్తుందని జనం ఎదురుచూస్తున్నారు కనక వాటిని నెరవేర్చేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

మహనీయుల మాట



మాతృత్వపు హక్కును గుర్తించాలి. గౌరవించాలి. పసిబిడ్డల ఆలనా పాలనకు ప్రభుత్వం బాధ్యత పడాలి.

- వి.ఐ. లెనిన్

రాష్ట్ర ప్రభుత్వ 'వృద్ధిరేటు' మర్మమేమిటి?

విశ్లేషణ

డా॥ బి. గంగారావు

రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి జపం చేస్తున్నది. పారిశ్రామిక విధాన ప్రకటన కూడా విడుదల చేసింది. 20 లక్షల ఉద్యోగ కల్పన లక్ష్యంగా పెట్టుకున్నారు. 2047 నాటికి వికసిత ఆంధ్రప్రదేశ్ సాధించాలని అందుకు త్వరలో స్వర్ణాంధ్ర విజన్ పత్రాన్ని కూడా విడుదల చేయడానికి కసరత్తు చేస్తున్నామన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ సాధించటానికి ఏడాదికి కనీసం 15 శాతం వృద్ధి రేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. అలా ఆర్థిక వృద్ధి సాధిస్తే 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ సుమారు 200 లక్షల కోట్ల (2.4 ట్రిలియన్ డాలర్లు) రూపాయల ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుందని, ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ఉంటారని చెప్తున్నారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వ వికసిత భారత్ 2047లో భాగంగానే వికసిత ఆంధ్ర ప్రదేశ్ పత్రాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం తయారు చేస్తున్నదనే వాస్తవాన్ని విస్మరించకూడదు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యానికి నరేంద్ర మోడీ ప్రభుత్వ ఆమోద ముద్ర కూడా ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధి రేటును సర్వరోగ నివారిణిగా ప్రచారం చేస్తున్నది. పేదరికం, ఉపాధి కల్పన, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఆదాయ అసమానతలు వీటన్నింటికీ పరిష్కారంగా వృద్ధి రేటును ముందుకు తీసుకొస్తున్నది. వృద్ధి రేటు 15 శాతం చొప్పున పెరగాలంటే పెద్ద ఎత్తున రాష్ట్రం విదేశీ, స్వదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని చెబుతున్నారు. ఆకర్షించాలంటే భారీగా పన్ను రాయితీలు, సబ్సిడీలు ఇవ్వాలని అలాగే అందుకు తగిన విధంగా నూతన విధానాలు తీసుకురావడంతో పాటు ఉన్న విధానాల్లో మార్పులు కూడా చేపట్టాలని అంటున్నారు.

బడా కార్పొరేట్ సంస్థల పెట్టుబడులతో పెరిగే వృద్ధి రేటు వల్ల రాష్ట్రంలో జిడిపి భారీగా పెరిగి రాష్ట్రంలో పేదరికం తగ్గి ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున సృష్టి అవుతాయని ప్రభుత్వం చెప్పే మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదు. గత మూడు దశాబ్దాల నయా ఉదారవాద విధానాల అనుభవం దీనిని రుజువు చేస్తున్నది. వృద్ధి రేటు అంకెలపై విశ్వసనీయత ఎలా ఉన్నా ఉదారవాద విధానాల అమలు అనంతరం దేశ వృద్ధి రేటు 7 నుండి 8 శాతానికి కొనసాగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా విభజన అనంతరం 2014-19 మధ్య తెలుగుదేశం పాలనలో సుమారు 10 శాతం, ఆ తరువాత వైసిపి పాలనలో కూడా కోవిడ్ కాలం మినహాయిస్తే వృద్ధి రేటు 13 శాతానికి చేరుకున్న సందర్భం వుంది. కానీ రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అలాగే దేశంలో నయా ఉదార విధానాలకు ముందు ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ ఉన్న కాలంలో (అనగా 1991 పూర్వం) దేశ వృద్ధి రేటు 4.5 శాతం లోపే ఉండేది.

కానీ ఉద్యోగ కల్పనలో 2 శాతం వుండేది. 1991 తరువాత వృద్ధి రేటు, జిడిపి పరిమాణం పెరుగుతున్నా ఉపాధి రేటు మాత్రం 1 శాతం కన్నా తక్కువకే పరిమితమవుతున్నది. దీంతో నిరుద్యోగ సైన్యంతో పాటు పేదరికం కూడా పెరుగుతున్నది. ఆహార ధాన్యాల వినియోగం తగ్గిపోతూ పౌష్టికాహార లోపంతో బాధపడే వారి సంఖ్య పెరుగుతున్నట్లు అనేక నివేదికలు తెలియజేస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం బూటకమని తేలిపోతున్నది.

వృద్ధి రేటు జపం అనేది నయా ఉదారవాద భావజాలం నుండి పుట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వృద్ధి రేటు పేరుతో పెద్ద ఎత్తున భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేయటానికి సిద్ధమైంది. ల్యాండ్ బ్యాంకుల కోసం ప్రయత్నిస్తున్నది. రైతుల నుండి వ్యవసాయ భూములను బలవంతపు సేకరణకు సిద్ధమైంది. అసైన్డ్ భూములు కూడా పేదల నుండి బలవంతంగా గుంజుకుంటుంది. భూసేకరణకు ఆటంకంగా ఉన్న చట్టాలను ఇప్పటికే సరళతరం చేశారు. గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయక చట్టాలు తీసుకురావడానికి చేసిన తీవ్ర ప్రయత్నం మనం చూశాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ వారసత్వాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు వేగం పెంచుతోంది.

అటవీ ప్రాంతాన్ని కూడా విచ్చలవిడిగా కార్పొరేట్ల పరం చేసే చర్యలకు సన్నద్ధమవుతున్నారు. దీనివల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుంది. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పర్యావరణ చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా సరళతరం చేయటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. గత రెండు దశాబ్దాల నుండి అటవీ ప్రాంతంలో ముఖ్యంగా ఐదవ షెడ్యూల్లో ఉండే అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదను ప్రైవేట్ పెట్టుబడుదారులు కొల్లగొట్టటానికి ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఇప్పటి అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆ నాటి తెలుగుదేశం ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వం కూడా హైడ్రో విద్యుత్, గ్రీన్ ఎనర్జీల పేరిట అదానీకి వేలాది ఎకరాల అటవీ భూములను కేటాయించింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయబోతున్నది. అలాగే ఇటీవల శ్రీశైలం వెళ్లి నల్లమల అడవులను కూడా ప్రపంచ స్థాయి టూరిజం అభివృద్ధికి వినియోగించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామాల వల్ల కేవలం పర్యావరణ సమస్యలు తలెత్తటమే కాక, రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్లో పేర్కొన్న నిబంధనలు, ఆ ప్రాంతంలోని ఆదివాసులకు ఉన్న హక్కులు వాళ్ళ జీవితాలు బుల్డోజ్ చేయబడతాయి.

> వృద్ధి రేటు జపం అనేది నయా ఉదారవాద భావజాలం నుండి పుట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వృద్ధి రేటు పేరుతో పెద్ద ఎత్తున భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేయటానికి సిద్ధమైంది. ల్యాండ్ బ్యాంకుల కోసం ప్రయత్నిస్తున్నది. రైతుల నుండి వ్యవసాయ భూములను బలవంతపు సేకరణకు సిద్ధమైంది. అసైన్డ్ భూములు కూడా పేదల నుండి బలవంతంగా గుంజుకుంటుంది. భూసేకరణకు ఆటంకంగా ఉన్న చట్టాలను ఇప్పటికే సరళతరం చేశారు. గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయక చట్టాలు తీసుకురావడానికి చేసిన తీవ్ర ప్రయత్నం మనం చూశాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ వారసత్వాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు వేగం పెంచుతోంది.

వృద్ధి రేటు పెంపు కోసం భూ వినియోగంలో సామాజిక ప్రయోజనాలను దెబ్బతీసి పూర్తిగా కార్పొరేట్ల కొమ్ము కాయడం ముఖ్యమైన మార్పు. స్వాతంత్ర్యం అనంతరం భూ వినియోగంపై అనేక నియంత్రణలు, కఠిన ఆంక్షలు, చట్టాలు కొనసాగుతూ వస్తున్నాయి. ఎందుకంటే భూమి పరిమితమైన పరిమాణంలో ఉంటుంది. ఇతర ప్రయోజనాలకు కేటాయించే కొలదీ తరిగిపోతుంది. కనుక భూ కేటాయింపులు, వినియోగం వల్ల సమాజం గరిష్ఠ ప్రయోజనం పొందాలి. ఈ అవగాహనతోనే సామాజిక ప్రయోజనాలు, ఆహార భద్రత, నాణ్యమైన ఉపాధి కల్పన, ప్రాంతీయ అసమానతల తగ్గింపు, భూ కేంద్రీకరణ నియంత్రించడం వంటి అనేక లక్ష్యాల చుట్టూ భూ కేటాయింపు జరుగుతూ వచ్చింది. సరళీకరణ విధానాల అనంతరం ఈ ప్రయోజనాల నుండి పాలకులు క్రమేణా వైదొలుగుతున్నారు. ఇప్పుడు ఏకంగా విచ్చలవిడిగా భూములు కేటాయించటంతో పాటు కార్పొరేట్ శక్తులు ఇష్టారాజ్యంగా వాటిని వినియోగించుకునేందుకు సర్వహక్కులు కల్పిస్తున్నారు. కోట్ల విలువ కలిగిన భూములను నామమాత్రపు ధరకే పెట్టుబడిదారుల పరం చేస్తున్నారు.

గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేక ఆర్థిక మండళ్లు, కెమికల్, ఫార్మా హబ్‌లు, ఇండస్ట్రియల్ పార్కులు, కారిడార్లు ఇలా అనేక పేర్లతో బలవంతంగా రైతుల భూములు సేకరించి పారిశ్రామిక అధిపతుల పరం చేశారు. ఇప్పుడు హద్దూ అదుపు లేకుండా రైతుల భూములు కొల్లగొడతారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో చిన్న, సన్నకారు రైతులు, అసైన్డ్ భూముల నిరుపేదలు భూములు కోల్పోయి నిరాశ్రయులవుతారు.

ఆంధ్ర రాష్ట్రానికి ఉన్న 974 కిలోమీటర్ల పొడవు గల సముద్ర తీరప్రాంతాన్ని కార్పొరేట్ శక్తుల లాభాలు పోగేసుకోవటానికి కేటాయించబడుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోటే విశాఖ సముద్ర తీరాన్ని బీచ్ శాండ్ మైనింగ్ తవ్వకాల కొరకు అదానీకి కట్టబెట్టారు. సముద్ర తీర ప్రాంతాన్ని గుండుగుత్తగా కార్పొరేట్ల పరం చేయటం వల్ల లక్షలాది మంది మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటుంది. ఇప్పటికే ఉన్న చిన్న, సన్నకారు రైతులు, చిన్న ఉత్పత్తిదారులు తరిమివేయబడతారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పెట్టుబడులతో నిర్మించబడిన ఉత్పత్తి సంస్థలు ప్రైవేట్ పెట్టుబడులకు బదిలీ చేయబడతాయి. ఇటీవల గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం వాటాను అదానీకి హారతి కర్పూరంలా సమర్పించేశారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను విస్మరించి కేంద్ర బిజెపి సర్కార్‌తో కలిసి రాష్ట్రంలో వున్న విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను దెబ్బ తీసి మిట్టల్, జిందాల్ వంటి కార్పొరేట్లకు ఎర్ర తివాచీ పరుస్తారు. అంతేగాక కొత్తగా ప్రభుత్వం ఆర్థిక రంగంలో పెట్టుబడులు పెట్టటానికి కూడా నిరాకరిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మౌలిక సదుపాయాలు, కొత్తగా చేపట్టే మౌలిక సదుపాయాలు ప్రైవేట్ రంగంలోనే స్థాపనకు మొగ్గు చూపుతుంది. ముఖ్యమైన మంచినీటి సరఫరా, నీటి ప్రాజెక్టులను సైతం ప్రభుత్వ-ప్రైవేట్-పీపుల్-భాగస్వామ్యం (4 పి) చేతుల్లో పెట్టినా ఆశ్చర్యపోనక్కరలేదు. విద్యా వైద్యం వంటి సామాజిక రంగాలు, చివరికి సహకార రంగం కూడా ఇదే దారిలోకి నెట్టబడుతుంది.

వృద్ధి రేటు పెంపు పేరుతో ప్రభుత్వం కార్మిక వర్గంపై క్రూరమైన దాడికి పాల్పడుతుంది. పెట్టుబడి యథేచ్ఛగా కార్మికులను దోచుకోవటానికి ఉన్న ఆటంకాలు, చట్టాలన్నింటిని మార్చేస్తుంది. ఇప్పటికే కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సరళతరం చేసి నాలుగు లేబర్ కోడ్లుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం మార్చేసింది. ఇప్పుడు రాష్ట్రంలో అరకొరగా మిగిలి ఉన్న కార్మిక చట్టాల్ని కూడా అమలు కాకుండా చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ముందుకి తీసుకొచ్చింది. కార్మికుల ఆందోళనలు, నిరసనలపై ఆంక్షల విధింపు తీవ్రతరం చేస్తారు. సమ్మెలను నిషేధించడం లేదా పోలీస్ నిర్బంధాన్ని ప్రయోగించడం, యజమానులతో కుమ్మక్కై, కార్మికులను తొలగించడం వంటి చర్యలకు పాల్పడతారు. ఇప్పటికే చాలా కష్టంగా ఉన్న కార్మిక సంఘాల స్థాపన, సంఘ రిజిస్ట్రేషన్లు కాకుండా తీవ్ర ఆటంకాలు సృష్టిస్తారు. కార్మికుల ఉమ్మడి బేరసారాల శక్తిని దెబ్బతీస్తారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, కార్మికుల చట్టబద్ధ ప్రయోజనాలు, పనిగంటలు, ఇతర చట్టపర హక్కులు ఏ ఒక్కదానికి కూడ ఈ వృద్ధి రేటు పెంపు వ్యూహంలో స్థానం ఉండదు.

పైపెచ్చు కార్మికులు మెరుగైన జీవనం కోసం, వేతనాలు, సదుపాయాల పెంపు, చట్టాల అమలు కోసం చేసే ఆందోళనా పోరాటాలను ఉత్పత్తికి తీవ్ర ఆటంకాలుగా, వీటివల్ల వృద్ధి రేటు తగ్గి స్థూల ఉత్పత్తికి తీవ్ర నష్టం జరుగుతుందనే వాదనను ముందుకు తీసుకొస్తారు. తమ గుప్పెట్లో వున్న కార్పొరేట్ మీడియాతో కార్మిక వర్గానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం సాగిస్తుంది. ఒక వర్గాన్ని తనకు అనుకూలంగా మాట్లాడే విధంగా తయారు చేస్తుంది. గతంలో రైతు ఉద్యమాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ద్రోహ ఉద్యమంగా ప్రచారం చేసిన ఘటన తెలిసిందే.

రెండో వైపు అధికారులు, కార్మిక శాఖ, ఇఎస్ఐ, పిఎఫ్, పొల్యూషన్, పరిశ్రమల తదితర శాఖల జోక్యం చేసుకోకుండా, యజమానుల చట్ట వ్యతిరేక పోకడలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కాపలా కాస్తుంది. యజమానులతో స్నేహ స్వభావంతో వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేస్తారు. ఇప్పటికే రాష్ట్రంలో ఇవి కొన్ని అమల్లో ఉన్నాయి. భవిష్యత్తులో వీటిని తీవ్ర స్థాయిలో నిర్బంధ పూరితంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

మొత్తంగా చూస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్ శక్తుల గుత్తాధిపత్యంలోకి తీసుకెళ్ళడమే టిడిపి కూటమి ప్రభుత్వ వృద్ధి రేటు పెంపు వ్యూహం. సహజ వనరులు, ప్రజల ఆస్తులు, శ్రమశక్తిని విచ్చలవిడిగా కొల్లగొట్టటం ద్వారా రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెంచాలనేది దుష్ట పన్నాగం. ఈ దోపిడీ వ్యూహాన్ని అడ్డుకోవటమే రాష్ట్ర ప్రజల ముందున్న కర్తవ్యం.

/వ్యాసకర్త సెల్ : 9490098792 /

ట్రంప్ ముందు పెను సవాళ్లు!

అంతర్జాతీయం



ఎం. కోటేశ్వరరావు

అమెరికా అధ్యక్ష, పార్లమెంటు ఉభయ సభల మధ్యంతర ఎన్నికలు నవంబరు ఐదున జరిగాయి. అధ్యక్షుడిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీలో డోనాల్డ్ ట్రంప్ 312, కమలా హారిస్ 226 స్థానాలు తెచ్చుకున్నారు. ప్రజా ప్రతినిధుల సభ సభ్యుల సంఖ్య 435 కాగా మెజారిటీ 218. రిపబ్లికన్లు 217, డెమోక్రాట్లు 209 స్థానాల్లో ముందంజలో వున్నారు లేదా గెలిచారు. ఎన్నికలకు ముందు రిపబ్లికన్లు 222, డెమోక్రాట్లు 213 స్థానాలు కలిగి ఉన్నారు. ఎగువ సభ సెనేట్‌లో మెజారిటీకి 51 స్థానాలు అవసరం కాగా రిపబ్లికన్లకు 53, డెమోక్రాట్లకు 45, ఇతరులు రెండు సీట్లు గెలుచుకున్నారు. గతంలో డెమోక్రాట్లకు మద్దతు ఇచ్చిన ఇద్దరు స్వతంత్ర సెనెటర్లు ఈ సారి ఎన్నికల్లో పాల్గొనలేదు. ఆ స్థానాలను రిపబ్లికన్లు గెలుచుకున్నారు. ఇక రాష్ట్రాల వారీగా డెమోక్రాట్లు 23, రిపబ్లికన్లు 27 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చిన కొన్ని అంశాలను చూద్దాం. ఎన్నికల పండితులు చెప్పిన జోశ్యాలు నిజం కాలేదు. కృత్రిమ మేధను ఉపయోగించి కొందరు రూపొందించిన అంచనాలు కూడా తప్పాయి. ఈ పండితులంతా గతంతో పోల్చితే మా అంచనాలు దగ్గరగా ఉన్నాయనే కొత్త వాదనను ముందుకు తీసుకువచ్చారు.

సర్వేల అంచనాలకు భిన్నంగా ట్రంప్ గెలవటం గురించి మథనం జరుగుతున్నది. అతగాడు గెలిచినప్పటికీ ఓటింగ్ సరళిని చూసినపుడు కార్మికుల హక్కులు, అబార్షన్లకు వ్యతిరేకంగా, ఇతర పురోగామి విధానాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుగా పరిగణించాల్సిన అవసరం లేదన్నది ఒక అభిప్రాయం. గత ఎన్నికల్లో జో బైడెన్‌కు 8.128 కోట్ల ఓట్లు (51.3 శాతం) రాగా ట్రంప్‌కు 7.422 కోట్లు (46.8 శాతం) వచ్చాయి. ఈ సారి 95 శాతం లెక్కింపు పూర్తయ్యే సమయానికి ట్రంప్‌కు 7.51 కోట్లు (50.3 శాతం), కమలకు 7.18 కోట్ల ఓట్లు (48.1 శాతం) వచ్చాయి. గతంలో వచ్చిన వాటిలో కోటి ఓట్లను డెమోక్రటిక్ పార్టీ కోల్పోయింది. కార్మికులకు ప్రాధాన్యత, జాతి, లింగ వివక్షకు వ్యతిరేకమైన విధానాలకు ఓటర్లు స్పష్టమైన ధోరణి, మద్దతు కనబరిచారని వివిధ రాష్ట్రాల ఓటింగ్ తీరుతెన్నులను విశ్లేషించిన ఎకనమిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విశ్లేషణ పేర్కొన్నది. రాష్ట్రాలు, స్థానిక సంస్థలు విధానాలను రూపొందించే క్రమంలో ఈ ధోరణి ముఖ్య పాత్ర వహిస్తుందని చెప్పింది. ఐదు రాష్ట్రాలు వేతన సంబంధిత సమస్యల మీద ఓట్లు వేశాయి. 2009 నుంచి జాతీయ స్థాయిలో కనీస వేతనాలు పెంచకపోయినా 30 రాష్ట్రాలు, 63 స్థానిక సంస్థలు తమ ప్రాంతాల్లో కనీస వేతనాలను పెంచాయి. తాజా ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాలలో కనీస వేతనం గంటకు 15 డాలర్లు ఉండాలన్న వైఖరికి మద్దతు తెలిపారు. మహిళల అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ ఏడు రాష్ట్రాలు తమ రాజ్యాంగాల్లో అబార్షన్ హక్కును పొందుపరిచాయి. ప్రభుత్వ రంగంలోనే విద్య కొనసాగాలని, తలిదండ్రులకు ఓచర్ల రూపంలో డబ్బులిచ్చి బాధ్యతను వదిలించుకోవాలని చూస్తున్న ధోరణులను మూడు రాష్ట్రాలలో తిరస్కరించారు. కార్మిక సంఘాల ఏర్పాటులో కంపెనీల జోక్యం ఉండకూడదని కోరేవారు విజయాలు సాధించటం కార్మికుల వైఖరిని వెల్లడించింది.

కొన్ని వైరుధ్యాలు కూడా ఈ ఎన్నికల్లో వెల్లడయ్యాయి. అబార్షన్ హక్కు లేదని సుప్రీం కోర్టు చెప్పినదానిని ట్రంప్ తలకెత్తుకున్నప్పటికీ మహిళలు ఓటు వేయటం, గంటకు కనీస వేతనంగా ఉన్న 7.5 డాలర్లను స్వల్పంగా అయినా పెంచుతారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు ట్రంప్ నిరాకరించినా కార్మికులు కొంత మంది మద్దతు ఇవ్వటం వంటి అంశాలు ఉన్నాయి. గతంలో పురోగామి విధానాలకు ఓటు వేసిన చోట కూడా ఈ సారి డెమోక్రాట్లను కాదని ట్రంప్‌కు వేశారని తేలింది. ఎలక్టోరల్ కాలేజీ వ్యవస్థ కారణంగా స్వింగ్ స్టేట్స్‌ను తమ వైపు తిప్పుకొనేందుకే డెమోక్రాట్లు కేంద్రీకరించటం, రిపబ్లికన్లు మెజారిటీగా ఉన్న రాష్ట్రాలను పెద్దగా పట్టించుకోలేదని తేలింది. అదే సమయంలో ట్రంప్ తనకు వ్యతిరేకంగా డెమోక్రాట్లు బలంగా ఉన్న రాష్ట్రాలను 2022లో, తాజాగా కూడా వదల్లేదు. దాంతో ప్రజాప్రతినిధుల సభలో కొన్ని స్థానాలను అక్కడ గెలిచినట్లు ఫలితాలు వెల్లడించాయి. ఈ రాష్ట్రాలలో గెలిచిన స్థానాలతో దిగువ సభలో మెజారిటీ సాధిస్తే అది డెమోక్రాట్ల లోపంగానే చెప్పాల్సి ఉంటుంది. ఈసారి కార్పొరేట్లు భారీ ఎత్తున ట్రంప్‌కు మద్దతుగా డబ్బు సంచులను దింపాయి. రాష్ట్రాల కార్మిక చట్టాల నుంచి తమ డ్రైవర్లను మినహాయించాలంటూ ఉబర్, లిఫ్ట్ కంపెనీలు కాలిఫోర్నియాలో కోట్లాది డాలర్లను ఖర్చు చేశాయి. డబ్బు, సోషల్ మీడియా, టీవీలు, పత్రికలు పెద్ద ఎత్తున చేసిన ప్రచారానికి కూడా డెమోక్రటిక్ పార్టీ మద్దతుదార్లుగా ఉన్న ఓటర్లు ప్రభావితమై కొందరైనా ట్రంప్‌కు ఓట్లు వేశారు. మరొక అభిప్రాయం ప్రకారం తమను విస్మరించిన డెమోక్రాట్లకు గుణపాఠం చెప్పేందుకు కసితో ట్రంప్‌కు మద్దతు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఈ వ్యతిరేకతను గుర్తించటంలో ఆ పార్టీ నాయకత్వం విఫలమైంది. రిపబ్లికన్ పార్టీ నాయకత్వం పచ్చి మితవాదంతో, కార్మిక వ్యతిరేక వైఖరితో ఉంటుంది. ఎలాగైనా గెలవాలని అనుకున్న ట్రంప్ తన ఎత్తుగడలను మార్చాడు. ఒకవైపు అబార్షన్ల హక్కును సుప్రీం కోర్టు తిరస్కరించటాన్ని సమర్థిస్తూనే మరో వైపు తాను అధికారానికి వస్తే ఫెడరల్ ప్రభుత్వం తరపున అబార్షన్లపై నిషేధం విధించనని ప్రకటించి కొందరు మహిళలను ఆకట్టుకున్నాడు. అయితే అధికారానికి వచ్చిన తరువాత అతగాడి నిజ స్వరూపం వెల్లడి అవుతుంది.

> ఎలాగైనా గెలవాలని అనుకున్న ట్రంప్ తన ఎత్తుగడలను మార్చాడు. ఒకవైపు అబార్షన్ల హక్కును సుప్రీం కోర్టు తిరస్కరించటాన్ని సమర్థిస్తూనే మరో వైపు తాను అధికారానికి వస్తే ఫెడరల్ ప్రభుత్వం తరపున అబార్షన్లపై నిషేధం విధించనని ప్రకటించి కొందరు మహిళలను ఆకట్టుకున్నాడు. అయితే అధికారానికి వచ్చిన తరువాత అతగాడి నిజ స్వరూపం వెల్లడి అవుతుంది.



మరోసారి పోటీ చేసే అవకాశం లేదు గనుక నిర్దాక్షిణ్యంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఎంతగా అణచివేస్తే అంతగా కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. డెమోక్రాట్లు కాడి పడవేసినంత మాత్రాన కార్మికవర్గం నీరుగారిపోతుందని అనుకుంటే పొరపాటు. అవసరమైతే కొత్త నాయకత్వాన్ని ఎన్నుకుంటారు, కార్మికుల తరపున రాజీ లేకుండా పోరాడే శక్తులను ముందుకు తెస్తారు. అంతర్గత విధానాలు, విదేశీ విధానాలను జనవరిలో పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాతే ట్రంప్ ప్రకటిస్తాడు. అప్పటి వరకు వివిధ దృశ్యాలను ఊహించుకుంటూ సాగించే విశ్లేషణలే వెలువడతాయి.

చుక్క మంచినీటి కోసం...

జనవాక్యం

ఊళ్లు మర్రి ఊడల్లా పెరిగాక నాగరికత ఊసరవెల్లిగా మారి ప్రజలు యాంత్రిక జీవనానికి అలవాటు పడ్డారు. అన్ని వీధులలో రకరకాల వ్యర్థాలు భారీగా పెరిగిపోయాయి! ఈ కాలపు మనుషులు తమ స్వభావాలు మార్చుకోవడంతో నేలతల్లి కూడా పూర్తిగా మారిపోయింది. కురిసిన వర్షాలు నేల పొరలలోకి పోవటంలేదు. పాలిథిన్ కవర్లు కాలడ్డు పెడుతున్నాయి. మురికి గ్రామాలను వెల్లువలా ముంచెత్తుతున్నాయి. పాత రోజులలో ఎక్కడపడితే అక్కడ పది అడుగుల లోతులో పంపుకి బోరు వేసినట్లయితే మంచినీరు పడి ప్రజలకు దాహార్తిని తీర్చేవి. ఇప్పుడు ఎక్కడ వేసినా ఎన్ని అడుగుల మడుగుల లోతు తీసినా మంచినీరు లభ్యత కానరావటం లేదు. గుంటలు తీసినా గుక్కెడు నీరు గొంతుకు దొరకటంలేదు. గ్రామాలలో ఎన్ని రక్షిత మంచినీటి పథకాలు తామర తంపరగా వున్నా సురక్షిత మంచినీరు చుక్క దొరకటం లేదు. సామాన్య ప్రజల దగ్గర నుంచి అసామాన్యుల వరకు రసాయనాలు కలిపిన ఆర్వో ప్లాంట్ల మంచినీరే తాగుతున్నారు. పలు రోగాల బారిన పడుతున్నారు జనత. మంచినీటి వ్యాపారులు కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ఇప్పుడు ఎవరి చేతులలో చూసినా కిన్లే వాటర్ సీసాలు దర్శనమిస్తున్నాయి. పలు కార్యక్రమాలలో వాటర్ బాటిళ్లు తారస పడుతున్నాయి. కల్తీ వ్యాపారులు సందిట్లో సడేమియాలా హల్ చల్ చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా మంచి నీరు అందడంలా. కలుషిత నీరు తాగి గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. కూసింత దాహార్తిని కూడా తీర్చలేని ప్రభుత్వాలు ఎందుకని కన్నీటి చుక్కలు కార్చుతూ... కోట్లాది మంది ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- జి. సూర్యనారాయణ

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

బడ్జెట్టా... మేనిఫెస్టోనా!

● కేటాయింపులేవి? ● పిసిసి చీఫ్ షర్మిల ప్రశ్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది బడ్జెట్టా లేక మేనిఫెస్టోనా అనేది అర్థం కావడం లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బడ్జెట్ అయితే పథకాల అమలుకు నిధుల కేటాయింపులేవని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ అమలు చేయాలంటే ప్రతి ఏటా రూ.1.20 లక్షల కోట్లు కావాలని, బడ్జెట్లో వీటికి పావు వంతు కూడా నిధులు కేటాయించలేదని చెప్పారు. మహిళా శక్తి కింద ప్రతి నెల రూ.1,500 ఇస్తామని బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. తల్లికి వందనం కు రూ.10వేల కోట్లు కావాల్సి ఉండగా రూ.2 వేల కోట్లే కేటాయించారని చెప్పారు. ఉచిత బస్సు పథకానికి ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. బడ్జెట్లో కేటాయింపులు లేవు గాని ప్రజల నుంచి వసూలు చేసే పనులు ఉంటున్నాయి. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.17 వేల కోట్లు వసూలు చేస్తున్నారని, మరోవైపు రిజిస్ట్రేషన్ చార్జీలు త్వరలో భారీగా పెంచేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. పాలకపక్షం వైఖరిలా ఉంటే వైసిపి అధినేత జగన్ వైఖరి మరోలా ఉందన్నారు. అసెంబ్లీకి వెళ్లను అనడం జగన్ అహంకారానికి నిదర్శనమని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుంటే ప్రజలకు వెన్నుపోటు పొడిచినట్లేనన్నారు.. ఈ అంశంపై వైసిపి ఎమ్మెల్యేలకు లేఖ రాసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తనను, సునీతను, విజయమ్మను ఎలా బడితే అలా మాట్లాడారని, అసభ్యకరంగా పోస్టులు పెట్టాలని చెప్పింది జగనే అని తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఉండాలంటే భయపడే పరిస్థితికి తీసుకువచ్చారని చెప్పారు. ఈ సమావేశంలో పిసిసి నాయకులు నరహరిశెట్టి నర్సింహారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A.No. 201 OF 2024

UNION BANK OF INDIA, Ayodhya Nagar Branch, Vijayawada rep. by its Authorised officer. ....Applicant Bank

Sripathi Narendra Babu ....Respondent

To,
Defendant:
Sripathi Narendra Babu, S/o. Venkateswara Rao, aged 53 years, Flat No. 301(T-1) Third floor, Sri Subramanyeswara Residency, Plot No. 40, R.S. No. 561 Post office Road, Gollapudi Grama Panchayat Vijayawada, Rural Mandal, NTR District 520003.

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

Whereas, the Applicant Bank instituted an Application under Section 19 of THE RECOVERY OF DEBTS DUE TO BANKS AND FINANCIAL INSTITUTIONS ACT, 1993 against the Defendants for Recovery of a sum of mentioned therein together with current and future interest, costs and for other relief's. You are here by summoned to appear and file written statement before this Tribunal at 10.30 A.M. or at such time immediately thereafter according to the convenience of tribunal on **27-11-2024**.
2. If you intend to file any documents you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take Notice that, in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the 5th day of November, 2024.

Signature of the Officer
Authorized to issue summons

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance,Government of India)
Ground & 1st Floor,31-31-21,Sai Baba Street,Narayan Bhawan, Dabagardens,Visakhapatnam-530020

FORM No. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act,1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.347 of 2023 in OA No.337 of 2020
Union Bank of India,(e-Andhra Bank),Gudivada Branch,Krishna District
Versus
Sri Kodali Nageswara Rao

To
(CD-1) Sri Kodali Nageswara Rao, S/o. Sri Arjun Rao, D.No. 10/158-D, 4, 2nd Lane, Rejendra Nagar, 10th Ward, Gudivada, Krishna District-521301.

Whereas in execution of Recovery Certificate dated 01-06-2023 in **O.A.No.337/2020 for Rs. 1,27,43,767/- (Rupees one crore twenty seven lakhs forty three thousand seven hundred and sixty seven only)** along with pendentallite and future interest @10.20 % p.a. compounded with quarterly rests from 09-03-2020 till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery, Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You,the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the **proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE PROPERTY 'B'
(Property covered by Sale Deed bearing Document No. 3107/2012 dated 15.06.2012 registered at SRO-Gudivada belongs to the Defendant i.e Sri. Kodali Nageswara Rao).
All that part and parcel of the Property in Krishna District, Gudivada Mandal, SRO-Gudivada, Lingavaram Village & Grama Panchayati limits covered under R.S. No. 245/3 out of total extent of Ac. 3.0 Cents out of Gram Panchayati approved Lay-out for an extent of Ac. 1.20 Cents measuring total extent of 2400 Sq.yrds or 2006.64 Sq.mts comprising Plot Nos. 76 to 81 and 92 to 97 situated continuously in a single block within the following **boundaries : East :** 30 Feet Wide Road - 216 feet; **West :** 30 Feet Wide Road - 216 feet; **North :** Plot Nos. 75 & 98 - 100 feet; **South :**Plot No. 82 & 91 - 100 feet.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 21st October, 2024)

Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance,Government of India)
Ground & 1st Floor,31-31-21,Sai Baba Street,Narayan Bhawan, Dabagardens,Visakhapatnam-530020

FORM No. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act,1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.175 of 2024 in OA No.342 of 2020
Union Bank of India,(e-Andhra Bank),Gudivada Branch,Krishna District
Versus
Sri Chilukuri jijiya Bhai.

To
(CD-1) Sri Chilukuri jijiya Bhai, W/o. Sree Rama Murthy, D.No. 8-326-15, Shanti Nagar, Gudivada, Krishna District-521301.

Whereas in execution of Recovery Certificate dated 29-02-2024 in **O.A.No.342/2020 for Rs.40,46,476/-** (Rupees Forty Lakhs Forty Six Thousand Four Hundred Seventy Six only) along with pendentallite and future interest @12% p.a. compounded with quarterly rests from 07-03-2020 till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery, Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You,the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the **proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE PROPERTY 'B'
Item No.1 (Property covered by Registered Title Deed bearing Document No. 2339/1973 dated 01.10.1973 registered at SRO-Gudivada belongs to the Defendant i.e Smt. Chilukuri Jijiya Bhai).
All that part and parcel of the Property in Krishna District, SRO-Gudivada, Kundaravalli Village and Grama Panchayati covered under; (a) R.S No. 49/2 measuring an extent of Ac. 2.08 Cents and (b) R.S No. 13/ measuring an extent of Ac. 1.82 1/2 Cents situated continuously in a single block within the following **boundaries : East :** Merakachevikodu (Panta Kaluva); **South :** Sarkar Porambok; **West :** Panta Bode; **North :** Property of P Ranga Dasu and others.
Item No.2 (Property covered by Registered Sale Deed bearing Document No. 1319/2010 dated 25.03.2010 registered at SRO-Gudivada belongs to the Defendant i.e Smt. Chilukuri Jijiya Bhai).
All that part and parcel of the Property in Krishna District, SRO-Gudivada, Kundaravalli Village and Grama Panchayati covered under; (a) R.S No. 18/1 measuring an extent of Ac. 0.97 Cents; (b) R.S No. 18/1b measuring an extent of Ac. 0.51 Cents; (c) R.S No. 18/1d out of an extent of Ac. 0.62 Cents measuring an extent of ac. 0.15 Cents total of an extent of measuring Ac. 1.63 Cents situated continuously in a single block within the following **boundaries : East :** Fish ponds belong to KV Satyanarayana and others; **South :** Fish ponds belong to AV Rao and others; **West :** Fish ponds belongs to Seetharavamma and others; **North :** Panta Bode.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 21st October, 2024)

Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam

ప్రజా సమస్యలు తెలుసుకుంటూ...

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వినాశకర విధానాలను వివరిస్తూ సాగిన ప్రజాపోరు

అనకాపల్లి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, తదితరులు

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలపై పడుతున్న భారాలను ప్రజలకు వివరిస్తూ సిపిఎం చేపట్టిన ప్రజాపోరు యాత్ర మంగళవారం కొనసాగింది. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సమస్యలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. ఈ నెల 14 మండల కేంద్రాలు, కలెక్టరేట్ వద్ద జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని కోరారు.

గుంటూరు జిల్లా దుగ్గిరాలలో ప్రజాపోరును సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత బడ్జెట్లో హై లెవెల్ ఛానెల్కు కనీసం రెండు కోట్ల రూపాయలు కూడా కేటాయించలేదని తెలిపారు. పంట కాలువలలో గుర్రపు డెక్క, తూటి కాడ తొలగించి డెల్టా కాలువలు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా నకరికల్లు వై జంక్షన్లో ప్రజాపోరు ప్రచార యాత్రను ప్రారంభించిన పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడారు.. ట్రూ అప్ ఛార్జీల సర్దుబాటు పేరుతో గత ప్రభుత్వం ప్రజలపై భారం మోపిందని, వాటిని రద్దు చేస్తామని ఎన్నికలలో కూటమి నాయకులు హామీ ఇచ్చారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల నుంచి రూ. 6000 వేల కోట్ల వసూలు చేయడానికి విద్యుత్తు సంస్థలకు అనుమతి ఇచ్చిందని విమర్శించారు. విశాఖ జివిఎంసి 62వ వార్డు పరిధి త్రినాధపురం, దుర్గానగర్, ఎఎస్ఆర్.కాలనీ, 63వ వార్డు పరిధి క్రాంతినగర్లో సిపిఎం నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనకాపల్లి జిల్లా పరిధి అనకాపల్లి పట్టణంలోని పూడిమడక రోడ్డు, రామాలయం వీధి, పెదరెడ్డి వీధి, శారదా కాలనీల్లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పాల్గొన్నారు. మద్యం షాపులను ఇష్టానుసారంగా పెట్టి ప్రజల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారన్నారు. అచ్యుతాపురం, కె.కోటపాడు మండల కేంద్రాల్లోనూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

కర్నూలు బుధవారం పేటలో నిర్వహించిన ప్రజాపోరులో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్దేశాయ్ పాల్గొని మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలను ప్రజలపై మోపవద్దని కోరారు. లక్ష్మీనగర్, మద్దూరు నగర్, ఎర్రబురుజు, మాలగేరి, కురువ గేరి, మించిన్ బజార్, పాత కల్లూరు, షరీన్ నగర్లలోనూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు జిల్లా మంత్రాలయం, ఆదోని, ఎమ్మిగనూరు, కౌతాళంలోనూ ప్రచారం చేపట్టారు. నంద్యాల జిల్లా ఆత్మకూరులో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం మామిడిపల్లిలో ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేశారు. కురుపాం మండలంలోని మొండెంఖల్ సంతలో ప్రచారం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డివేణు, కార్యదర్శివర్గ సభ్యులు వి. ఇందిర మాట్లాడారు. నిత్యావసర ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండల కేంద్రం, కొత్తూరు మండల కేంద్రంలో ప్రజా పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.తేజేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ పాల్గొన్నారు. అనంతపురంలో పలు ప్రాంతాల్లో నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. నెల్లూరు, లింగసముద్రం, ఆత్మకూరులో ప్రచారం చేపట్టారు. ఏలూరు నిడమర్రు మండలం బావాయిపాలెం వద్ద తాగునీటి కోసం ధర్నా చేపట్టారు. పశ్చిమ గోదావరి, కుక్కునూరు, విజయవాడ, తిరువూరులో కరపత్రాలు పంపిణీ చేశారు.

మానవ హక్కుల ఉల్లంఘనపై జోక్యం చేసుకోండి

● ఎన్హెచ్ఆర్సికి వైసిపి ఎంపిల ఫిర్యాదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనపై జోక్యం చేసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్హెచ్ఆర్సి)కు వైసిపి కోరింది. రాష్ట్రంలో డిజిపి కూడా పట్టించుకోవటం లేదని, వెంటనే జోక్యం చేసుకుని విచారణ జరపాలని ఎన్హెచ్ఆర్సిని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం నాడిక్కడ ఎన్హెచ్ఆర్సి యాక్టింగ్ ఛైర్పర్సన్ విజయభారతిని వైసిపి ఎంపిలు వైవి సుబ్బారెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎం రఘునాథ్ రెడ్డి, తనూజ రాణి, జి బాబురావుతో కూడిన బృందం కలిసి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం దాడులు చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో 57 మందిపై అక్రమంగా కేసులు బనాయించారని, 12 మంది కార్యకర్తల ఆచూకీ లేదని పేర్కొన్నారు. కొంత మందిని అరెస్టు చేశారని, మరి కొంత మందిని చిత్ర హింసలకు గురి చేస్తున్నారని తెలిపారు. తక్షణమే డిజిపికి అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ఎల్ఐసి పరిరక్షణకు ఫిబ్రవరి 11న చలో పార్లమెంట్

● ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సంస్థ ఎల్ఐసిని రక్షించుకునేందుకు 2025 ఫిబ్రవరి 11న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ మంజునాథ్ తెలిపారు. ఒంగోలు రెడ్ క్రాస్ భవనంలో మంగళవారం ఎల్ఐసిఎఒఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా మంజునాథ్, యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఐఆర్డిఎ, కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా దశలవారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా అన్ని బ్రాంచీల వద్ద గేట్ మీటింగ్లు, ఈ నెల పది నుండి డిసెంబర్ పది వరకు డివిజనల్ ఆఫీసు వద్ద ధర్నాలు చేపడుతున్నామని తెలిపారు. డిసెంబర్ 20 నుండి ఏజెంట్లు, ఖాతాదారులు, ప్రజల దగ్గర నుండి కోటి సంతకాల సేకరణ, దేశంలోని అన్ని నియోజకవర్గాల పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు అందజేస్తామని వివరించారు. అంతిమంగా 2025 ఫిబ్రవరి 11న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రవి కిషోర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాజశేఖర్, రాష్ట్ర కోశాధికారి పి శ్రీనివాసరావు, నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి వెంకట్రావు, కోశాధికారి జి ధనుంజయ పాల్గొన్నారు.

ఎగిసిన ద్రవ్యోల్బణం

● 14 నెలల గరిష్టానికి ధరలు
● అక్టోబర్లో 6.2 శాతానికి చేరిక

న్యూఢిల్లీ : దేశంలో ధరలు ఎగిసిపడుతున్నాయి. అధిక అహారోత్పత్తుల ధరలు వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ)కి ఆజ్యం పోశాయి. ఈ ఏడాది అక్టోబర్లో ద్రవ్యోల్బణం సూచీ 6.21 శాతానికి ఎగిసి.. 14 నెలల గరిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించుకున్న స్థాయి కంటే ఎక్కువ కావడం ఆందోళనకరం. ఇంతక్రితం సెప్టెంబర్ నెలలో సిపిఐ 5.49 శాతంగా ఉండగా.. గతేడాది అక్టోబర్లో 4.87 శాతంగా నమోదయ్యింది. బుధవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. గడిచిన అక్టోబర్లో ఆహార పదార్థాల ధరలు 10.87 శాతానికి ఎగిశాయి. ఇంతక్రితం మాసంలో ఇది 9.24 శాతంగా ఉంది. గతేడాది ఇదే అక్టోబర్ నెలలో ఆహార పదార్థాల ధరల సూచీ 6.61 శాతంగా నమోదయ్యింది.

"అక్టోబర్లో అధిక అహార ద్రవ్యోల్బణం చోటు చేసుకుంది. ముఖ్యంగా కూరగాయలు, పళ్లు, చమురు, కొవ్వుల ధరలు పెరిగాయి." అని ఎన్ఎస్ఒ వెల్లడించింది. సెప్టెంబర్లో కూరగాయల ద్రవ్యోల్బణం 36 శాతానికి చేరగా.. అక్టోబర్లో 42.2 శాతానికి ఎగిసింది. వంట నూనెలు 9.5 శాతం ప్రియమయ్యాయి. గడిచిన రెండేళ్లలో ఈ స్థాయిలో చమురు ధరలు పెరగడం ఇదే తొలిసారి. దేశంలో ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి రెండు శాతం అటూ, ఇటుగా నియంత్రించాలని ఆర్బిఐ లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా ఆరు శాతం ఎగువకు చేరడంతో ఆర్బిఐ మానిటరీ పాలసీపై ఒత్తిడి పెరగనుంది. కీలక వడ్డీ రేట్లను తగ్గించడానికి ధరలు ప్రధాన అడ్డంకిగా మారనున్నాయి. ఇప్పటికే హెచ్చు వడ్డీ రేట్లతో రుణ గ్రహీతలు ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ తాజా ద్రవ్యోల్బణ గణంకాలతో ఇప్పట్లో రేట్లు తగ్గే అవకాశాలు లేదని స్పష్టమవుతోంది.

కాలువలో పడి చిన్నారి మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కాలువలో పడి ఆరేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం బసవయ్య పాలెంలో మంగళవారం చోటు చేసుకుంది. టూ టౌన్ సిఐ వెంకటేశ్వ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని బంగారమ్మ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు మధు, కల్పన దంపతుల కుమార్తె లహరి(6) మానసిక వ్యాధితో బాధపడుతోంది. దీంతో, రెండు రోజుల క్రితం లహరిని సమీపంలోని ఉన్న భవిత పాఠశాలలో చేర్పించారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన లహరి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కనిపించలేదు. పాఠశాల నిర్వాహకులు లహరి ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు పాఠశాలకు సమీపంలోని ఉన్న కాలువలో లహరి విగత జీవిగా కనిపించింది. హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. చిన్నారి మతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. పాఠశాలకు ప్రహరీ లేని కారణంగా ఈ ఘటన చోటు చేసుకుందని గ్రామస్తులు తెలిపారు.

సిఐఎస్ఎఫ్లో పూర్తిస్థాయి మహిళల రిజర్వ్ బెటాలియన్

న్యూఢిల్లీ : కేంద్ర పారిశ్రామిక రక్షణ బలగాలు (సిఐఎస్ఎఫ్)లో తొలిసారి పూర్తి స్థాయిలో మహిళల రిజర్వ్ బెటాలియన్ ఏర్పాటుకానుంది. ఈ మేరకు అనుమతిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విమానాశ్రయాలు, ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో పెరుగుతున్న అవసరాల రీత్యా దాదాపు 1000 మంది పైగా మహిళా సిబ్బందితో కూడిన సిఐఎస్ఎఫ్ రిజర్వ్ బెటాలియన్ను నియమించాలని మంత్రిత్వశాఖ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. సిఐఎస్ఎఫ్లో ప్రస్తుతం 12 రిజర్వ్ బెటాలియన్లు ఉన్నాయి. మహిళా సిబ్బందితో కూడిన రిజర్వ్ దళాలు పౌర విమానాశ్రయాలు, ఢిల్లీ మెట్రోతో పాటుగా తాజ్ మహల్, ఎర్రకోట వంటి చారిత్రక కట్టడాల వద్ద పహారా కాస్తాయని అధికారులు తెలిపారు. సిఐఎస్ఎఫ్ అనేది దాదాపు 1.7 లక్షల మంది సిబ్బందితో కూడిన కేంద్ర హోంశాఖ అధీనంలోని కేంద్ర సాయుధ పోలీసు దళం. ఇది న్యూఢిల్లీలోని పలు కేంద్రశాఖల భవనాలు, పౌర విమానాశ్రయాలు, అణుశక్తి, ఏరోస్పేస్ కేంద్రాలకు భద్రత కల్పించడంతో పాటు పుణెలోని ఇన్ఫోసిస్ కార్యాలయాలు, జామ్నగర్లోని రిలయన్స్ రిఫైనరీ (గుజరాత్) వంటి ప్రైవేట్ సంస్థలకూ తమ సేవలు అందిస్తోంది.

జగదీష్ టైట్లర్కు భారీ ఊరట

వీసా కేసులో నిర్దోషిగా ప్రకటించిన కోర్టు

న్యూఢిల్లీ : చైనా వీసా కేసులో కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్కు, ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో వీరిద్దర్నీ న్యూఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. కాంగ్రెస్ నేత లెటర్హెడ్తో నకిలీ లేఖను సష్టించినట్లు నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది. చైనా టెలికాం కంపెనీ అధికారులకు వీసా నిబంధనల్లో సడలింపు ఇవ్వాలని అభ్యర్థిస్తూ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్కు కాంగ్రెస్ నేత లేఖ రాసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై జగదీష్ టైట్లర్, అభిషేక్ వర్మలపై ఐపిసితో పాటు అవినీతి నిరోధక సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి. దర్యాప్తు చేపట్టిన సిబిఐ..ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మతో కలిసి జగదీష్ టైట్లర్ కుట్ర పన్నారని ఆరోపించింది. ఇందులో టైట్లర్ను సూత్రధారిగా పేర్కొంది. ఈ కేసులో గతంలో అరెస్టైన టైట్లర్ బెయిల్పై విడుదలయ్యారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL : AT VISAKHAPATNAM

O.A.No. 1057 OF 2023

Between :
UNION BANK OF INDIA, Ayodhya Nagar Branch, Vijayawada, Krishna District, rep. by its Authorized officer. ....Applicant Bank
And :
Pilwar Praveen Kumar ....Defendant

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

Whereas, the Applicant Bank instituted an Application under Section 19 of THE RECOVERY OF DEBTS DUE TO BANKS AND FINANCIAL INSTITUTIONS ACT, 1993 against the Defendants for Recovery of a sum of mentioned therein together with current and future interest, costs and for other relief's. You are here by summoned to appear and file written statement before this Tribunal at 10.30 A.M. or at such time immediately thereafter according to the convenience of tribunal on **08-01-2025**.
2. If you intend to file any documents you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take Notice that, in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the day of 01.11.2024.

Signature of the Officer
Authorized to issue summons

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance,Government of India)
Ground & 1st Floor,31-31-21,Sai Baba Street,Narayan Bhawan, Dabagardens,Visakhapatnam-530020

FORM No. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act,1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 517 of 2023 in OA No.857 of 2020
Union Bank of India,(e-Andhra Bank),Gudivada Branch,Krishna District
Versus
Smt. Polavarapu Sridevi & others.

To
(CD-1) Smt. Polavarapu Sridevi, W/o. Sri. P. Janardhan, D.No. 54-20/8-10C, Plot No. 48, Road No. 3, Kanakadurga officers Colony, Vijayawada, Krishna District - 520008.
(CD-2) Sri. P. Janardhan, S/o. Sri. Jagadhiswara Rao, D.No. 54-20/8-10C, Plot No. 48, Road No. 3, Kanakadurga officers Colony, Vijayawada, Krishna District - 520008.
(CD-3) Sri. Potluri Venkata Appa Rao, S/o. Sri. Suryanarayana Rao, D.No. 10/154-H-5, 4th Lane, Rajendra Nagar, Gudivada, Krishna District - 521301.

Whereas in execution of Recovery Certificate dated 17-11-2023 in **O.A.No. 857/2020 for Rs. 72,51,333/- (Rupees Seventy Two Lakhs Fifty One Thousand Three Hundred and Thirty Three only)** along with pendentallite and future interest @10.20 % p.a. compounded with quarterly rests from 01-03-2020 till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery, Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You,the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the **proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B"
Item No.1 (Property covered by Sale Deed bearing Document No. 3020/2008 dated 29.07.2008 registered at SRO-Samalkot, belonging to 1st Defendant i.e Smt. Polavarapu Sridevi).
All that the part and parcel of the Property in East Godavari District, Samalkot Sub Registry. Samalkot Mandal, Bhimavaram Village zeroiti wet property covered under old R.S No. 89, corresponding new R.S. No. 96/3 out of full extent of Ac. 4.30 Cents out of it of Ac. 2.10 Cents out of it an extent measuring Ac. 0.60 cents or Ha. 0.242 situated within the following **boundaries : East :** Dondapadu Kaluva; **South :** Property of M. Vara Lakshmi; **West :** Sarpavaram Panta Kaluva; **North :** Property of CH. Bharathi.
Item No.2 (Property covered by Sale Deed bearing Document No. 3021/2008 dated 29.07.2008 registered at SRO-Samalkot, belonging to 1st Defendant i.e Smt. Polavarapu Sridevi).
All that the part and parcel of the Property in East Godavari District, Samalkot Sub Registry. Samalkot Mandal, Bhimavaram Village zeroiti wet property covered under old R.S No. 89, corresponding new R.S. No. 96/3 out of full extent of Ac. 4.30 Cents out of it of Ac. 2.10 Cents out of it an extent measuring Ac. 0.50 cents or Ha. 0.202 situated within the following **boundaries : East :** Dondapadu Kaluva; **South :** Property of P. Janardhan; **West :** Sarpavaram Panta Kaluva; **North :** Property of M. Sowjanya.
Item No.3 (Property covered by Sale Deed bearing Document No. 3022/2008 dated 29.07.2008 registered at SRO-Samalkot, belonging to 1st Defendant i.e Smt. Polavarapu Sridevi).
All that the part and parcel of the Property in East Godavari District, Samalkot Sub Registry. Samalkot Mandal, Bhimavaram Village zeroiti wet property covered under old R.S No. 89, corresponding new R.S. No. 96/3 out of full extent of Ac. 4.30 Cents an extent measuring Ac. 0.35 cents or Ha. 0.141 situated within the following **boundaries : East :** Dondapadu Kaluva; **South :** Property of M. Sowjanya; **West :** Sarpavaram Panta Kaluva; **North :** Property of KVN Babu.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 21st October, 2024)

Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత: శ్రీ కూలి సుబ్బారావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డోర్ నెం.133-10-2334, 1వ లైను, ప్రశాంతి నగర్, బివిఆర్ కన్వెన్షన్ రోడ్డు ఎదురు, నగరాలు, గోరంట్ల, గుంటూరు-522034. **శ్రీ కూలి సుబ్బారావు, తండ్రి: వెంకటేశ్వర్లు,** డోర్ నెం.4-8-280, సాకేతపురం స్ట్రీట్, కొరటెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీ కూలి సుబ్బారావు, తండ్రి: వెంకటేశ్వర్లు,** డోర్ నెం.11-483, గోరంట్ల, అమరావతి రోడ్డు, నగరాలు, ప్రశాంతి నగర్, 1వ లైను, గుంటూరు-522034. **శ్రీమతి కూలి జ్యోతిర్మయి, తండ్రి: కూలి సుబ్బారావు,** డోర్ నెం. 133-10-2334, 1వ లైను, ప్రశాంతి నగర్, బివిఆర్ కన్వెన్షన్ రోడ్డు ఎదురు, నగరాలు, గోరంట్ల, గుంటూరు-522034. **శ్రీమతి కూలి జ్యోతిర్మయి, తండ్రి: కూలి సుబ్బారావు,** డోర్ నెం.4-8-280, సాకేతపురం స్ట్రీట్, కొరటెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీమతి కూలి జ్యోతిర్మయి, తండ్రి: కూలి సుబ్బారావు,** డోర్ నెం.11-483, గోరంట్ల, అమరావతి రోడ్డు, నగరాలు, ప్రశాంతి నగర్, 1వ లైను, గుంటూరు-522034.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ కూలి సుబ్బారావు, శ్రీమతి కూలి జ్యోతిర్మయి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14.06.2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.16.09.2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్బి బ్రాంచ్కు** చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చుధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కోటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14.06.2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరాలు క్రింద వివరించబడ్డాయి:

షెడ్యూలు-ఏ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపాలిటీ కార్పొరేషన్ లిమిట్స్, గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు, నగరాలు, ప్రశాంతినగర్, 1వ లైను, డోర్ నెం.149, కొరిటెపాడు గ్రామము, అసెస్మెంట్ నెం.2018 మరియు డోర్ నెం.11-483 నందు 336 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలములోని ''వాసవి హౌస్'' అపార్ట్మెంట్ **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** చావలి దేవానంద ప్రసాద్ యొక్క ఆస్తి; **దక్షిణం:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** దాసరి జయలక్ష్మి మొ॥ వారి స్థలము; **పడమర:** నాదెండ్ల వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి.

షెడ్యూలు-బి: మొత్తం స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగమైన 42 చ॥గ॥ లేదా 35.11 చ॥మీ॥ స్థలము మరియు మొత్తం స్థలములో నిర్మించిన ''వాసవి హౌస్'' రెండవ అంతస్తులో కామన్ మరియు కార్పార్కింగ్ ఏరియా కలుపుకొని 1050 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.301 మరియు పైన పేర్కొన్న స్థలములో భాగముతో సహా యావదాస్తి. **ఫ్లాట్కు హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** మెట్లు, లిఫ్ట్ & ఉమ్మడి వరండా.

ఈ హద్దుల మధ్యలో స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ కలిగిన ''వాసవి హౌస్'' అపార్ట్మెంట్ రెండవ అంతస్తులో **శ్రీ కూలి సుబ్బారావు మరియు శ్రీమతి కూలి జ్యోతిమ్మయి పేరునగల** కామన్ ఏరియా కలుపుకొని 1050 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.301 మరియు స్టిల్ట్ ఫ్లోర్లో కేటాయించిన ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సౌకర్యాలతో పాటు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతోపాటు ఉపకరణాలు, సౌలభ్యాలు మొదలైన వాటి హక్కులతో సహా.

తేది : 01-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశము : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మోడీకి, అమిత్ షాకు ఇసి నిబంధనలు వర్తించవా?

- వారి హెలికాప్టర్లు ఏనాడైనా తనిఖీ చేశారా?
- ఇసికి శివసేన ఎంపి సంజయ్ రౌత్ ప్రశ్నల వర్షం

ముంబయి: ఎన్నికల కమిషన్ కొందరు నాయకులపై పక్షపాతం చూపిస్తోందని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ విమర్శించారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే బ్యాగును ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందిస్తూ దేశంలోని అగ్ర రాజకీయ నాయకులకు సంబంధించిన హెలికాప్టర్లలో కూడా సోదాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆ క్రమంలోనే ఠాక్రే బ్యాగును పరిశీలించినట్లు సమర్థించుకున్నారు. సిఇసి స్పందనపై సంజయ్ రౌత్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇవే నిబంధనలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇతర కాషాయ పార్టీ అధినేతల విషయంలో ఏనాడైనా అమల్జేశారా? అని ప్రశ్నించారు. మోడీ, అమిత్ షా హెలికాప్టర్లను ఎప్పుడైనా తనిఖీ చేశారా? అని నిలదీశారు. తనిఖీ విధానాల్లో ఇసి పక్షపాత ధోరణి చూపిస్తోందని, ఇకనైనా పక్షపాత రహితంగా సోదాలు వ్యవహరించాలని కోరారు. యుబిటి నాయకులు ఇళ్లు, బ్యాగులు, హోటళ్లు, హెలికాప్టర్లను మాత్రమే ఇసి అధికారులు తనిఖీ చేస్తున్నారని, అధికార కాషాయ కూటమికి చెందిన ప్రముఖ నాయకులకు సంబంధించిన విమానాల్లో సోదాలు చేయట్లేదని తెలిపారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఒడిషాలో ప్రధాని మోడీ హెలికాప్టర్‌ను తనిఖీ చేసిన వ్యక్తిని సస్పెండ్ చేశారని..ఎన్నికల సంఘం పాటించే నిష్పాక్షిక న్యాయం ఇదేనా? అని నిలదీశారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్‌కు ప్రయాణించిన హెలికాప్టర్లను కూడా ఇసి అధికారులు తనిఖీ చేయడం లేదని తెలిపారు. బిజెపి నేతలు ఒక్కో నియోజకవర్గానికి రూ.20-25 కోట్లు చొప్పున తరలించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న డబ్బు పంపిణీ ఇసి అధికారులకు కనిపించట్లేదా? అని సంజయ్ నిలదీశారు.

ప్రియాంక గాంధీపై ఇసికి ఎల్‌డిఎఫ్ ఫిర్యాదు

తిరువనంతపురం : వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ప్రియాంకగాంధీ వాద్రా ఎన్నికల ప్రచారానికి మత ప్రదేశాలను దుర్వినియోగం చేశారని ఎల్‌డిఎఫ్ ఆరోపించింది. ఈమేరకు ఎన్నికల సంఘానికి (ఇసి)కి మంగళవారం ఎల్‌డిఎఫ్ వయనాడ్ పార్లమెంటరీ కమిటీ ఫిర్యాదు చేసింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిందని ఫిర్యాదులో పేర్కొనడంతో పాటు సంబంధిత వీడియోలను, ఫోటోలను కూడా జత చేసింది. ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 10న పల్లిక్కున్ను చర్చ్‌ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేయడంతో పాటు అక్కడకు విచ్చేసిన వారిని కాంగ్రెస్‌కు ఓటేయాల్సిందిగా అభ్యర్థించినట్లు వార్తలొచ్చాయి. ఆమెతో పాటు కేరళ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే టి సిద్దికి, వయనాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్‌డి అప్పచన్ తదితర నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఎల్‌డిఎఫ్ ఇసికి ఫిర్యాదు చేసింది. ఇలాంటి చర్యలు ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని నిస్సందేహంగా ఉల్లంఘించడమేనని తన ఫిర్యాదులో పేర్కొంది.

ఇంకెంతకాలం మతం పేరుతో ఓట్లు

- బిజెపిని నిలదీసిన సచిన్‌పైలెట్

ముంబయి : ఇంకెంతకాలం మతం పేరుతో ఓట్లు అడుగుతారని కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ బిజెపిని నిలదీశారు. మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమికి మద్దతుగా బుల్దానాలో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వం ఏర్పాటు కానుందని అన్నారు. ప్రజా సమస్యలను తాము లేవనెత్తామని చెప్పారు. ప్రచారంలో ప్రజల మద్దతు, వారు చూపుతున్న ఉత్సాహం, స్పందన సానుకూలంగా ఉన్నాయని అన్నారు. బిజెపి భయాందోళనలు సృష్టించాలనుకుంటుందని మండిపడ్డారు. విద్య, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను పక్కన పెట్టి ఎంతకాలం మతం పేరుతో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.

బిజెపిని గద్దెదించితేనే ఉద్యోగావకాశాలు

- సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్

న్యూఢిల్లీ : మత విద్వేషాలను రెచ్చగొట్టే బిజెపిని గద్దెదించితేనే ఉద్యోగావకాశాలు వస్తాయని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. రివ్యూ ఆఫీసర్ (ఆర్ఒ), అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ (ఎఆర్ఒ) మరియు ప్రొవిన్షియల్ సివిల్ సర్వీస్ (పిసిఎస్) ప్రిలిమనరీ పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించాలన్న ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిపిఎస్‌సి) నిర్ణయంపై అభ్యర్థులు సోమవారం ప్రయాగ్‌రాజ్‌లోని యుపిపిఎస్‌సి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. గేటువద్దే కమిషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వారికి మద్దతుగా మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ ఎక్స్‌లో స్పందించారు. అన్యాయంగా బుల్డోజర్‌ను ప్రయోగించే బిజెపి.. మెరుగైన పాలన సాగించి వుంటే విద్యార్థుల ఆగ్రహానికి భయపడి ఇళ్లలో దాక్కునే అవసరం వచ్చేది కాదని అన్నారు. సంవత్సరాలుగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. బిజెపి ప్రభుత్వ తీరుతో విద్యార్థులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అఖిలేష్ పేర్కొన్నారు. విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన అసమర్థ ప్రభుత్వం ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి ఉండటానికి వీల్లేదని అన్నారు. ఉద్యోగాల కల్పన అనేది వారి అజెండాలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావంతులు, ఉద్యోగాలు చేసే మధ్యతరగతి ప్రజలు ఇకపై బిజెపి భావోద్వేగాలకు లొంగిపోరని అన్నారు. ఒకప్పుడు వాట్సాప్ గ్రూపుల్లో బిజెపి తప్పుడు ప్రచారానికి బలైన వారి తల్లిదండ్రులు బిజెపి వారిని మానసికంగా ఎలా ఉపయోగించుకుందో ఇప్పుడు తెలుసుకుంటున్నారని తెలిపారు. బిజెపి చేస్తున్న విభజన, మత రాజకీయాలను ప్రజలు తిరస్కరిస్తున్నారని, మంచి రాజకీయాల వైపు చూస్తున్నారని అన్నారు. బిజెపికి మానసిక బానిసలుగా ఉండేందుకు ఎవరూ సిద్ధంగా లేరని స్పష్టం చేశారు.

అవినీతిలో వాళ్లు పిహెచ్‌డి చేశారు : మోడీ

ముంబయి : అవినీతి, అభివృద్ధిని అడ్డుకోవడంలో మహారాష్ట్రలోని ప్రతిపక్ష పార్టీలు పిహెచ్‌డి చేశాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం ఆరోపించారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలోని చిమూర్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. మహారాష్ట్ర అభివృద్ధిని మహ వికాష్ అఘాడి (ఎంవిఎ) కూటమిలోని కాంగ్రెస్, ఎన్‌సిపి (శరద్‌పవార్), శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ మాత్రం అవినీతిలో డబుల్ పిహెచ్‌డి చేసిందని పేర్కొన్నారు.

ఇడికి నోటీసులిచ్చిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో తనకు జారీ చేసిన సమన్లను సవాలు చేస్తూ ఆప్ అధ్యక్షులు కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు మంగళవారం ఇడికి నోటీసులు జారీచేసింది. క్రిమినల్ కేసు విచారణపై స్టే ఇచ్చేందుకు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రీ నిరాకరించారు. కేజ్రీవాల్ సవాలు చేసిన ట్రయల్ కోర్టు నోటీసు రెండు నెలల కిందటిదని, తాజా ఉత్వర్వు కాదని తెలిపారు. ఇడికి చెందిన ఓ అధికారి ఫిర్యాదు చేయగా, మరో అధికారి సమన్లు జారీ చేశారని కేజ్రీవాల్ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

షేక్ హసీనా అరెస్టుకు ఇంటర్‌పోల్ సాయం కోరిన బంగ్లాదేశ్

ఢాకా : దేశం విడిచి పారిపోయిన మాజీ ప్రధాని షేక్ హసీనాను అరెస్టు చేయడానికి సహాయం చేయాలని అంతర్జాతీయ పోలీసు సంస్థ ఇంటర్‌పోల్‌ను బంగ్లాదేశ్ కోరింది. హసీనాకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో వందలాది మంది నిరసనకారుల మరణానికి సంబంధించి ఆమెపై రెడ్ నోటీసు జారీ చేయాలని ఇంటర్‌పోల్‌ను బంగ్లాదేశ్ ప్రత్యేక ట్రిబ్యునల్ కోరింది. ఈ విషయాన్ని ట్రిబ్యునల్ ప్రాసిక్యూటర్ మీడియాకు వెల్లడించారు. ఈ మేరకు ఇంటర్‌పోల్‌కు పోలీసు చీఫ్ లేఖ రాశారని చెప్పారు. హసీనా నేరాలపై విచారణ చేస్తామని మహమ్మద్ యూనస్ ప్రభుత్వం పేర్కొన్న సంగతి విదితమే.

మణిపూర్‌లో మళ్లీ కర్ఫ్యూ

ఇంఫాల్ : మణిపూర్‌లో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్‌లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది.

ఎన్‌కౌంటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండప్రాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate — విజయవాడ మెయిన్ బ్రాంచ్ (13340), విజయవాడ, ఆంధ్రప్రదేశ్. 0866-2567779, 9440905155
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు
దిగువ వారికి:
1) M/s శ్రీ శ్రీ శ్రీ జగత్‌గురు ట్రేడర్స్ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: దుర్గాసి వెంకట నానాజీ, షాపు నెం. 4, 4 1 35, కె.టి. రోడ్డు, చిట్టినగర్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా-520001. 2) శ్రీ దుర్గాసి వెంకట నానాజీ ...
తేది: 30.10.2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007. ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com
డిమాండ్ నోటీసు
తేది : 12.11.2024 ప్రదేశం : గుంటూరు సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (CIN : L85110KA1987PLC008699)
డిమాండ్ నోటీసు
తేది : 12.11.2024 ప్రదేశం : గుంటూరు సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank — నాగార్జున నగర్ బ్రాంచ్ (6080) 48-13-1/4A, శ్రీరామచంద్రనగర్, నాగార్జుననగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు
తేది: 29.10.2024 ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

డిమాండ్ నోటీసు
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
తేది : 13.11.2024 ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

IDBI BANK LTD ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ గుడివాడ శాఖ, చింతాస్ ప్లాజా, మెయిన్ రోడ్డు, కృష్ణా జిల్లా, గుడివాడ, పిన్-521301, ఆంధ్రప్రదేశ్.
స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సదరు చట్టం ...
తేది : 08-11-2024, ప్రదేశం: గుడివాడ సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

IDBI BANK LTD ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ గుడివాడ శాఖ, చింతాస్ ప్లాజా, మెయిన్ రోడ్డు, కృష్ణా జిల్లా, గుడివాడ, పిన్-521301, ఆంధ్రప్రదేశ్.
స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)
తేది : 08-11-2024, ప్రదేశం: గుడివాడ సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

AHAM HOUSING FINANCE — మెసర్స్ అహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు ...
తేది: 13.11.2024 ప్రదేశం: గుంటూరు అధీకృత అధికారి, మెసర్స్ అహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

భారత ఐటీ కంపెనీలకు వీసా కష్టాలు

- హెచ్1బిపై ఆంక్షలతో ఇబ్బందులే : ఎస్‌బిఐ

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి రెండో సారి బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్.. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్', 'అమెరికా ఫస్ట్' అనే నినాదాలతో ప్రచారం సాగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వలసదారులపై ఆయన కఠినంగానే వ్యవహరించొచ్చనే వార్తలు, వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, హెచ్1బి వీసా విషయంలో నిబంధనలను కఠినతరం చేసే వీలుందని కథనాలొస్తున్నాయి. ఇదే జరిగితే భారత ఐటీ సంస్థలు, ఉద్యోగులకు కష్టాలు తప్పవని భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బిఐ) ఒక నివేదికలో పేర్కొంది. 'హెచ్1బి వీసా ఆంక్షలు కార్మిక చలనశీలతను తగ్గిస్తుంది. యూఎస్‌లో పని చేస్తున్న భారత ఐటీ కంపెనీల నియామక సామర్థ్యాలను ఇది ప్రభావితం చేస్తుంది. దీంతో యూఎస్‌లో స్థానికంగా ఉద్యోగాల కోసం భారత సంస్థలు అధిక వనరులను కేటాయించాల్సి ఉంటుంది. ఇది కంపెనీల లాభాలపై ప్రభావం చూపుతుంది" అని ఎస్‌బిఐ తెలిపింది. వాస్తవానికి హెచ్1బి ప్రోగ్రామ్‌ను డొనాల్డ్ ట్రంప్ ఆది నుంచీ వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానం అమెరికన్లను దెబ్బతీస్తుందని ఆయన వాదన. 2023లో అధిక సంఖ్యలో 14 లక్షల మంది భారతీయులు ఈ హెచ్1బి వీసా ద్వారానే అమెరికా వెళ్లారు.

అమెరికా విదేశాంగ మంత్రిగా మార్కో రూబియో ?

వెస్ట్ పామ్ బీచ్, ఫ్లోరిడా : అమెరికా కొత్త విదేశాంగ మంత్రిగా సెనేటర్ మార్కో రూబియో (53)ను అధ్యక్షుడు ట్రంప్ నియమించనున్నట్లు వార్తలొస్తున్నాయి. అదే గనుక జరిగితే ఈ పదవిని చేపట్టిన మొదటి లాటిన్ అమెరికన్ జాతీయుడవుతారు. రూబియోకు దూకుడెక్కువ.. చైనా, ఇరాన్, క్యూబాలతో సహా అమెరికా శత్రు దేశాలుగా పరిగణించే వాటి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని గత కొన్ని సంవత్సరాలుగా రూబియో వాదిస్తూ వచ్చారు. ఫ్లోరిడా నుంచి మూడు సార్లు సెనేటర్‌గా ఎన్నికైన రూబియో ఇంటెలిజెన్స్ పై సెలెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గాను, విదేశీ సంబంధాల కమిటీ సీనియర్ సభ్యుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు. క్యూబా నుంచి మియామికి పారిపోయివచ్చిన రూబియో అమెరికా పౌరసత్వాన్ని తీసుకున్నారు.

కార్మిక ఆందోళనలే లక్ష్యంగా ప్రత్యేక పోలీసు దళం

(మొదటి పేజీ తరువాయి)

స్టోన్‌గార్డ్, లాంగ్‌రేంజ్, షార్ట్ రేంజ్ షెల్స్, స్మోక్ షెల్స్ వినియోగం, గ్యాస్ గన్ ఫైర్ చేయడం, రైట్‌గేర్ ఎక్విప్‌మెంట్‌ను ఎస్‌పి తనిఖీ చేశారు' అని ప్రకటనలో పేర్కొన్నారు. ఆందోళనకారులను లిఫ్ట్ చేసి వాహనాల్లో ఎలా ఎక్కించాలో ఆయన వివరించారు. స్వాట్ టీమ్ విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు

రెండవ ప్రకటనలో...

మొదటి ప్రకటన చర్చనీయాంశం కావడంతో 'ముఖ్యంగా పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకున్నప్పుడు సహాయం చేయడం కోసం 30 మంది సభ్యులతో ఉన్న స్వాట్ టీమ్‌ను ఉపయోగిస్తాం' అని తెలిపారు. ఈ తరహా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనే సిబ్బందికి స్మోక్‌షెల్స్, గ్యాస్ గన్ వంటి ఆయుధాలు అవసరం లేదన్న సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఏమిటీ స్వాట్...?

సాధారణ పోలీసులు చేయలేని హైరిస్క్ టాస్క్‌ల కోసం దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈ స్వాట్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. బంధీలను విడిపించడం, ఉగ్రవాద వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకోవడం, ప్రమాదకరమైన ఆయుధాలను భారీగా కలిగి

ఉన్నవారిని పట్టుకోవడం వంటివి ఈ బృందాల ప్రత్యేక లక్ష్యాలు. ఈ దిశలోనే ఈ బృందాల్లోని సిబ్బందికి ప్రత్యేక శిక్షణ, ఆయుధాలను అందిస్తారు. ఈ లక్ష్యాలతో 1960లో వీటిని మొదటిసారి ఏర్పాటు చేశారు. కొన్ని ప్రత్యేక లక్ష్యాలతో కూడా ఈ బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. 2011లో పంజాబ్‌లో ఉగ్రవాదులపై పోరాటం కోసం స్వాట్‌టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఆ తరువాత దేశ రాజధాని ఢిల్లీలో మరో స్వాట్ ఏర్పాటైంది. వీరికి టెలిస్కోపిక్ రైఫిల్ వినియోగించడం వంటి వాటిలో శిక్షణ ఇచ్చారు. మన రాష్ట్రంలోనూ ప్రకాశం జిల్లాలో 2019లో నక్సలైట్ల కార్యకలాపాలను అదుపుచేసేందుకు స్వాట్ ఏర్పాటు చేశారు. కరోనా సమయంలోనూ ఈ బృందం పనిచేసింది.

'ఇసుక' బాధ్యత మీదే

(మొదటి పేజీ తరువాయి)

మాలకొండయ్య యాదవ్ ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో అన్నట్లు తెలిసింది. పాలసీ చదవకుండా మాట్లాడొద్దని మాలకొండయ్యపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మద్యం విషయంలో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లేఖలను ఎమ్మెల్యేల కోటా సిఫార్సు లేఖలను 6కు పెంచుతామని గత సమావేశంలో చెప్పారు. ఈ అంశంపై ప్రస్తావించేందుకు ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు ప్రయత్నించగా విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆపి సమాధానం చెప్పారు. ఈ నెల 18న జరిగే టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని లోకేష్ అన్నారు. చంద్రబాబే మనకు మార్గదర్శి అని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పవన్‌కల్యాణ్ అన్నారు.

ఇప్పుడుకాకపోతే ఇంకెప్పుడు?

- నిర్లక్ష్యం వహిస్తే భారీ మూల్యం తప్పదు
- కాప్-29లో గుటెరస్ హెచ్చరిక

బాకూ : భూతాపాన్ని తగ్గించి వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రపంచ నేతలకు పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సు (కాన్ఫెడరేషన్ ఆఫ్ పార్టీస్-కాప్) - 29 సదస్సులో మంగళవారం ఆయన ప్రసంగించారు. దాదాపు 200 దేశాల నుంచి ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. రాబోయే రెండు రోజుల్లో 75 దేశాలకు పైగా అధినేతలు హాజరు కావచ్చని భావిస్తున్నారు. అయితే కాలుష్యాన్ని పెద్దయెత్తున విడిచిపెడుతున్న అమెరికా వంటి సంపన్న దేశాల నేతలు కొందరు ముఖం చాటేసే అవకాశముందని నిర్వాహకులు చెబుతున్నారు. రెండవ రోజు మంగళవారం జరిగిన సదస్సులో ఐరాస చీఫ్ గుటెరస్ ప్రసంగిస్తూ సమయం మించిపోతోందని, తక్షణమే భూతాప నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? తక్షణ కార్యాచరణకు నడుం బిగించకపోతే మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అని ఆయన హెచ్చరించారు. వాతావరణ మార్పులతో ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అధ్వానంగా మారుతున్న దశలో సత్వర కార్యాచరణకు నడుం బిగించాలని కోరారు. భూ మండల ఉష్ణోగ్రతలు మరింత వినాశకరమైన రీతిలో పెరగకుండా అడ్డుకునేందుకు సమయం మించి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ నిధి విషయంలో ప్రపంచ దేశాలు వెంటనే స్పందించాలి, లేని పక్షంలో మానవాళి విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సివస్తుందని హెచ్చరించారు.

ఇటువంటి ఆందోళనకర పరిణామాల నేపథ్యంలో జరుగుతున్న వాతావరణ సదస్సుకు అమెరికా అధ్యక్షులు జో బైడెన్, చైనా అధినేత జిన్‌పింగ్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షులు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ వంటి ప్రముఖ నాయకులు గైర్హాజరవ్వడం పట్ల వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరి గైర్హాజరు వల్ల సత్వర కార్యాచరణ విషయంలో ఐక్యతపై అనిశ్చిత నెలకొందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపొందడం ఈ దఫా వాతావరణ చర్చలను తీవ్రంగా ప్రభావితం చేసిందని వారు విశ్లేషించారు. ఇప్పటికైనా సంఘీభావంతో వ్యవహరించాలని ఐక్యరాజ్యసమితి చీఫ్ సిమన్ స్టీల్ ప్రపంచ అగ్ర నేతలకు విజ్ఞప్తి చేశారు.

గ్లోబల్ కార్బన్ మార్కెట్‌కు గ్రీన్ సిగ్నల్

బాకూ : కాప్ 29 సదస్సు ప్రారంభం అట్టహాసంగా జరిగినప్పటికీ అధికార ఎజెండా మాత్రం గంటల తరబడి ఆలస్యమైంది. అనంతరం సోమవారం సాయంత్రం అంతర్జాతీయ కార్బన్ మార్కెట్‌కు కొత్త యుఎన్ ప్రమాణాలను ప్రభుత్వాలు ఆమోదించాయి. అంతర్జాతీయ కార్బన్ మార్కెట్‌ను ఖరారు చేసేందుకు ఎంతోకాలంగా అవి ఎదురు చూస్తున్న దేశాలు దానికి అనుకూలంగా ఓటు వేశాయి. పారిస్ ఒప్పందంలో ఆర్టికల్ 6గా పిలిచే సెక్షన్ ద్వారా ఈ కార్బన్ మార్కెట్ రూపొందింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, సౌదీ అరేబియా, టర్కీలతో సహా జి-20 కూటమిలోని పలు దేశాలు వాతావరణ కార్యాచరణను గణనీయంగా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి.

విద్యార్థులను రోడ్డుపైన ఈడ్చుకెళ్తున్న పోలీసులు

ఎస్‌ఎఫ్‌ఐ నేతలను అరెస్టుచేసి తరలిస్తున్న దృశ్యం

మెట్రో పాస్‌ల కోసం ఉద్యమించిన

విద్యార్థులపై ఢిల్లీ పోలీస్ జులుం

- లాఠీలతో చితకబాది.. రోడ్డుపై ఈడ్చి పడేసి.. విచక్షణారహితంగా దాడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మెట్రో రైళ్లలో ప్రయాణించేందుకు రాయితీ ధరలతో పాస్‌లు మంజూరు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. స్థానిక నిర్మాణ్ భవన్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యవేక్షణలో పనిచేసే ఖాకీలు విచక్షణ రహిత దాడులకు తెగబడ్డారు. యువతీ, యువకులనే తేడా లేకుండా మగ పోలీసులే ఈడ్చి పడేశారు. లాఠీలతో చితకబాదారు. విద్యార్థినీలను నేలపైన ఈడ్చుకెళ్లారు. లాగి పడేశారు. అనంతరం అరెస్టు చేసి వాహనాల్లో కుక్కారు. భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం ఈ ఆందోళన నిర్వహించారు. పోలీసుల దాడిని ఎస్ఎఫ్ఐ ఢిల్లీ అధ్యక్ష, కార్యదర్శులు సూరజ్, ఐషీఘోష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఎంతటి కర్కశంగా వ్యవహరిస్తోందో చెప్పడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. రైళ్లలో ప్రయాణించే పాసులను అడిగే స్వేచ్ఛ కూడా విద్యార్థులకు లేదా? అని నిలదీశారు. విద్యార్థులకు ఢిల్లీ మెట్రో పాసులను మంజూరు చేయాలని కోరుతూ తాము చేపట్టిన ప్రచార కార్యక్రమానికి మద్దతుగా 60 వేల మంది విద్యార్థులు సంతకాలు చేశారని, వీటిని సంబంధిత అధికారులకు పంపామని, ఏమాత్రం స్పందించకపోవడంతోనే శాంతియుతంగా ఆందోళన చేపట్టాల్సివచ్చిందని తెలిపారు. తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా విద్యార్థులపైనే కర్కశ దాడులకు పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం (జెఎన్‌యుఎస్‌యు) ఉపాధ్యక్షులు అవిజిత్ మాట్లాడుతూ శాంతియుతంగా వెళ్లి తమ విన్నపాన్ని వినిపించేందుకు కూడా పోలీసులు అనుమతించలేదని వాపోయారు. ఈ ఆందోళనలో ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం (డియుఎస్‌యు) ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ తరపున పోటీ చేస్తున్న స్నేహ, అనామిక తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విచారణ వాయిదా

- తప్పుకున్న జస్టిస్ సంజయ్ కుమార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సంబంధించిన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దాఖలైన రెండు వేర్వేరు పిటిషన్లపై విచారణ మరోమారు వాయిదా పడింది. ఈ కేసు విచారణ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకున్నారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా ఈ పిటిషన్‌ను విచారణ కోసం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వ ధర్మాసనానికి బదిలీ చేశారు. వైఎస్ జగన్ బెయిల్ రద్దు చేయాలని, అలాగే కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో చోటుకి మార్చాలని కోరుతూ టిడిపికి చెందిన ఉండి ఎమ్మెల్యే రఘురామకష్ణరాజు రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.

అయితే ఈ పిటిషన్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినదని..వైఎస్ జగన్ తరపున సీనియర్ న్యాయవాది రంజిత్ కుమార్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. మారిన పరిస్థితుల్లో కౌంటర్ దాఖలుకు కొంత సమయం కావాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనాన్ని కోరారు. ఇదే క్రమంలో జస్టిస్ సంజయ్ కుమార్ 'నాట్ బిఫోర్ మీ' అని స్పందించడంతో కేసు విచారణ నుంచి ఆయన తప్పుకున్నారు. దీంతో ఈ రెండు పిటిషన్ల విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు వచ్చే నెల డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీని సిజెఐ జస్టిస్ సంజయ్ ఖన్నా ఆదేశించారు.

గాజాకు సాయంపై కొనసాగుతున్న అడ్డంకులు

- అంతర్జాతీయ సహాయ సంస్థల ఆందోళన
- వెస్ట్ బ్యాంక్‌ను ఆక్రమిస్తామన్న ఇజ్రాయిల్

దుబాయ్/గాజా/బీరుట్ : ఇజ్రాయిల్ అమానవీయ భీకర దాడులతో విలవిల్లాడుతున్న గాజాకు మానవతా సాయం కూడా అందనీయకుండా అడ్డంకులు సృష్టిస్తున్న నెతన్యాహూ ప్రభుత్వ దుర్మార్గ వైఖరి పట్ల అంతర్జాతీయ సహాయక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గాజాకు సాయాన్ని అడ్డుకోవద్దు అని పదేపదే విజ్ఞప్తులు చేస్తున్నా..ఇజ్రాయిల్ పెడ చెవిన పెడుతోందని, అడ్డంకులను కొనసాగిస్తూనేవుందని తప్పుబట్టాయి. గాజాలో 13 మాసాలు ఇజ్రాయిల్ బలగాలు సాగిస్తున్న దాడుల్లో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా మారాయని, బాలల భవిష్యత్తు అందకారంలోకి నెట్టేస్తున్నారని ఆయా సంస్థలు మంగళవారం పేర్కొన్నాయి. గాజాకు మరింత ఆహారాన్ని, ఇతర అత్యవసర సాయాన్ని అందించాలని గత నెల్లో ప్రపంచ దేశాలు ఇజ్రాయిల్‌ను కోరాయి. దానికి ఆయుధాలను, ఆర్థిక అండదండలనూ అందించి ఈ దాడులకు ఆజ్యం పోస్తున్న అమెరికా సైతం మానవతా సాయాన్ని అడ్డుకోవద్దంటూ ఇజ్రాయిల్‌ను కోరాల్సివచ్చింది. కానీ ఇజ్రాయిల్ సర్కార్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇందుకోసం ప్రపంచ దేశాలు విధించిన 30 రోజుల గడువు మంగళవారంతో ముగిసింది. కొత్త సంవత్సరంలో ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌ను ఇజ్రాయిల్‌లో కలిపేస్తామని ఆ దేశ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ వ్యాఖ్యానించారు. సోమవారం రియాద్‌లో అరబ్, ముస్లిం లీగ్ నేతలు సమావేశమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాల్లో వివాదాస్పదమైన ఆవాసాల విస్తరణ కార్యకలాపాలను మంత్రి పర్యవేక్షిస్తున్నారు. వెస్ట్ బ్యాంక్‌ను ఆక్రమించుకోవడానికి అవసరమైన చర్యలు, మౌలిక వసతులు చేపట్టాల్సిందిగా స్మోట్రిచ్ ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని కోరారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడిగా వున్న సమయంలో ఈ అంశాన్ని చర్చించామని, ఇప్పుడు కూడా దీనికి ముందు వాషింగ్టన్‌లో తమ మిత్రులతో చర్చించాల్సి వుందని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడెన్ సార్ వ్యాఖ్యానించారు.

బీరుట్, గాజాలపై కొనసాగుతున్న దాడులు

గాజాలో మంగళవారం ఉదయం నుండి నిరంతరంగా దాడులు కొనసాగుతునే వున్నాయి. జనసాంద్రత అత్యధికంగా ఉండేటువంటి డేర్ అల్ బాలాహ్ నగరంపై జరిగిన వైమానిక దాడిలో ఆరుగురు మరణించారు. దీంతో మొత్తంగా తెల్లవారు జాము నుండి జరిగిన దాడుల్లో మరణించిన వారి సంఖ్య 25కి పెరిగింది. మరోవైపు తూర్పు లెబనాన్‌లోని హెర్మల్ పట్టణంపై జరిగిన దాడిలో ఒకరు మరణించారు. హిజ్బుల్లాతో కాల్పుల విరమణ కుదుర్చుకునే ప్రసక్తే లేదని ఇజ్రాయిల్ కొత్త రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ తేల్చి చెప్పారు. ఇరాన్ అణు స్థావరాలపై దాడి చేస్తామంటూ హెచ్చరించారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్‌లోని కఫర్ యువల్ సెటిల్‌మెంట్‌పై హిజ్బుల్లా రాకెట్ దాడులకు పాల్పడింది.

ఇజ్రాయిల్‌కు వెళ్లే ఆయుధ నౌకలకు స్పెయిన్ బ్రేక్

మాడ్రిడ్ : ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, ఇతర మిలటరీ పరికరాలను తీసుకెళుతున్న రెండు పెద్ద ఓడలను నిలువరించనున్నట్లు స్పానిష్ ప్రభుత్వం ప్రకటించింది. షిప్పింగ్ సంస్థ మార్స్క్ నిర్వహిస్తున్న రెండు ఓడలు డెన్వర్, సెలెటర్‌లను అల్జెసిరస్ పోర్టులో నిలిపేశారు. పాలస్తీనియన్లపై సాగిస్తున్న ఊచకోతలో ఉపయోగించేందుకు ఆయుధాలు, మిలటరీ పరికరాల తరలింపునకు తమ ఓడరేవును ఉపయోగించడాన్ని అనుమతించేది లేదని స్పెయిన్ స్పష్టం చేసింది. స్పెయిన్ కార్మికవర్గం పోరాటం ఫలితంగా అక్కడి ప్రభుత్వం ఈ వైఖరి తీసుకుంది. పెడ్రో శాంచెజ్ ప్రభుత్వానికి నిజంగానే ఈ తరలింపు గురించి తెలియదా లేక ఉద్దేశ్యపూర్వకంగానే చేసిందా అన్న విషయం స్పష్టంగా తెలియరాలేదని పాలస్తీనా యూత్ మూవ్‌మెంట్ (పివైఎం), ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్ (పిఐ)కి చెందిన పరిశోధకులు వ్యాఖ్యానించారు. మేలోనే ఇజ్రాయిల్‌పై స్పెయిన్ ఆంక్షలు విధించింది. అయినా, ఇజ్రాయిల్‌కు వేలాది టన్నుల మిలటరీ పరికరాలను ఈ షిప్పింగ్ సంస్థ తరలిస్తూ వస్తోంది. దాదాపు వారానికి ఒక నౌకను న్యూ జెర్సీ నుండి స్పెయిన్‌కు పంపినట్లు తెలుస్తోంది. ఇజ్రాయిల్ మిలటరీకి వెయ్యి టన్నులకు పైగా మిలటరీ పరికరాలు వెళ్ళాయి.



అమెరికా సుంకాల పెంపుపై భయాలు

- ఆందోళనలో ఆసియన్ దేశాలు

హాంకాంగ్ : అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక ఆసియన్ దేశాల్లో ఆందోళనలు పెంచుతోంది. ఇతర దేశాల నుంచి వచ్చే దిగుమతులపై సుంకాలను పెంచుతామని ట్రంప్ ఎన్నికల ప్రచార వేళ ప్రకటించడంతో ఎగుమతి దేశాల్లో భయాలు నెలకొన్నాయి. మరోవైపు ఆగ్నేయాసియా దేశాల సంఘం సభ్యులతో ట్రంప్ మరింత సన్నిహితంగా ఉండటానికి తన రెండవ పదవీకాలాన్ని ఉపయోగించుకుంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాకు ఆసియాన్ ఎగుమతులు బలమైన ఎదురుగాలిని ఎదుర్కొంటాయని సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్‌లో సీనియర్ ఫెలో అయిన ఓహ్ ఈయ్ సన్ పేర్కొన్నారు. ఇది నిజంగా ఆసియన్ దేశాలకు చేదు వార్తనే కానుందన్నారు. తమ దేశంలోనే ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని ట్రంప్ డిమాండ్ చేసే అవకాశం ఉందన్నారు. అమెరికా మరిన్ని రక్షణాత్మక విధానాల్లో భాగంగా ఆసియన్ దేశాల ఎగుమతులు తగ్గొచ్చన్నారు. దిగుమతులపై అదనంగా 10 శాతం సుంకాల ప్రతిపాదన ఆసియన్ దేశాల ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ప్రభావం చూపొచ్చని మలేషియా-చైనా ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు, చైనాలో మాజీ మలేషియా రాయబారి అబ్దుల్ మజిద్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.

స్మార్ట్ మీటర్ల అడ్డగింత

(మొదటి పేజీ తరువాయి)

ఆపకపోతే ప్రతిఘటిస్తామని, స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలకు వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తామని హెచ్చరించారు. సిహెచ్.బాబూరావు, డి.కాశీనాథ్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి విద్యుత్ వినియోగదారులకు దొంగచాటుగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించడం శోచనీయమన్నారు. దశలవారీగా రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు, వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు, వ్యాపార సంస్థలకు మీటర్లు బిగించడానికి రంగం సిద్ధం చేసిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా టిడిపి, జనసేన నేతలు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని, హైకోర్టులో కేసులు వేశారని, స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని చంద్రబాబు, లోకేష్ నాడు పిలుపు ఇచ్చారని గుర్తు చేశారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి మీటర్లు బిగించడం సరికాదన్నారు. గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని చేపట్టిందంటూ, అదానీ, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ తదితర సంస్థలతో కుమ్మక్కయి అవినీతికి పాల్పడిందంటూ ఈ ఒప్పందాలను టిడిపి వ్యతిరేకించిందని గుర్తు చేశారు. అధికారంలోకొచ్చాక వీటిని రద్దు చేయాల్సిందిపోయి ప్రజావ్యతిరేక, అవినీతికర ఒప్పందాన్ని చట్టబద్ధం చేసి అమలు చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విజయవాడ పశ్చిమ, సెంట్రల్ సిటీ కార్యదర్శులు బోయి సత్యబాబు, బి.రమణరావు పాల్గొన్నారు.

సోమవారం బాకులో క్లైమేట్ కార్యకర్తల నిరసన ప్రదర్శన

కాప్-29 సమ్మిట్‌లో బడా చమురు కంపెనీల లాబీయిస్టులు

బాకు: అపారమైన చమురు నిక్షేపాలు కలిగివున్న దేశాల్లో ఒకటైన అజర్‌బైజాన్‌లో జరుగుతున్న ఐరాస కాప్-29 సమ్మిట్‌కు 200 దేశాల ప్రతినిధులతో బాటు బ్రిటిష్ పెట్రోలియం కంపెనీ లాంటి ప్రపంచంలోనే అతి పెద్ద కంపెనీలకు చెందిన 600 మందికి పైగా లాబీయిస్టులు హాజరయ్యారు. ఈ లాబీయిస్టులు వచ్చింది భూగోళం వేడెక్కడంపై చర్చించడం కోసం కాదు, బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధన పరిశ్రమ ప్రయోజనాలను కాపాడడం కోసమే. అసలు ఈ సమ్మిట్‌కు ఆతిధ్యమిస్తున్న అజర్ బైజానే చమురు దిగ్గజ కంపెనీలకు పెద్ద అడ్డాగా ఉంది. ప్రస్తుతం ఇది 700 కోట్ల బ్యారెళ్ల చమురు నిల్వలు కలిగివుంది. వచ్చే పదేళ్లలో 105 కోట్ల టన్నుల చమురు అదనంగా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అటువంటి గడ్డపై జరుగుతున్న కాప్-29 సమ్మిట్‌పై ఇప్పటికే పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియే సోమవారం ఈ సదస్సును ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. చమురు, గ్యాస్ వంటివి దేవుడిచ్చిన వరం అని చెప్పడంపై క్లైమేట్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడంతో. , తన మాటలను వక్రీకరించారంటూ ఆయన వివరణ ఇచ్చారు. చమురు, గ్యాస్ వంటి నిల్వలు కలిగిన దేశాలను నిందించొద్దన్నదే తన అభిప్రాయమని అన్నారు.

అజర్ బైజాన్ ఇంధన శాఖ మంత్రి ముక్తార్ బబయెవ్ ఓ అతి పెద్ద చమురు వ్యాపారి.. ప్రభుత్వ చమురు రంగ కంపెనీ సోకార్‌తో 26 ఏళ్లపాటు ఆయన కలసి పనిచేయడమే కాదు, ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్‌గా కూడా. పనిచేశారు. అజర్ బైజాన్ అధ్యక్షుడికి కూడా బ్రిటిష్ పెట్రోలియం (బిపి) కంపెనీతో గట్టి సంబంధాలున్నాయి. అజర్‌బైజాన్ జాతీయి చమురు కంపెనీ సోకార్‌లో మెజార్టీ వాటా బిపి కంపెనీ కలిగి ఉంది.బాకు-సిబిలిసి- కేహాన్ (బిటిసి) పైపులైన్ ద్వారా ఇజ్రాయిల్‌కు ఈ కంపెనీ నిరంతరాయంగా చమురు సప్లై చేస్తోంది. లాభాల కోసం ఎంతటి అనైతిక చర్యకైనా బిపి వెనుకాడదని దాని చరిత్రే తెలియజేస్తోంది. గాజా, లెబనాన్‌లో నెత్తుటేరులు పారిస్తూ, వేలాది మంది అమాయకులను స్వదేశంలోనూ, అంతర్జాతీయంగాను తీవ్ర నిరసనలు వస్తున్నా లెక్కచేయకుండా బిపి ఇజ్రాయిల్ యుద్ధ మెషిన్‌కు పెద్దయెత్తున చమురు సరఫరా చేస్తూ దండిగా లాభాలు గడిస్తోంది.

కాప్-29ని హైజాక్ చేయొద్దంటూ నిరసనలు

కాప్-29 ప్రక్రియను హైజాక్ చేయొద్దంటూ సామాజిక కార్యకర్తలు కాప్ సమ్మిట్ నిర్వహణ స్థలి బాకులో సోమవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. వాతావరణ మార్పులకు కారణమైన శిలాజ ఇంధన కార్పొరేట్ సంస్థలే క్లైమేట్ సమ్మిట్ ప్రక్రియను హైజాక్ చేయాలని చూస్తున్నాయని వారు విమర్శించారు. క్లైమేట్ జస్టిస్ కావాలంటూ బిగ్గరగా నినదించారు. ఇజ్రాయిల్‌కు చమురు సరఫరా చేస్తున్న దేశాలు పాలస్తీనీయులపై నెతన్యాహు సాగిస్తున్న దారుణ మారణకాండ, యుద్ధ నేరాలను ఉపేక్షిస్తున్నాయని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

యుద్ధాలు ఆపాలి

యుద్ధాల వల్ల కర్బన ఉద్గారాలు పెరిగిపోతున్నాయని, కాబట్టి యుద్ధాలకు తక్షణమే ముగింపు పలకాలని కాప్-29 సదస్సు పిలుపునిచ్చింది. గాజాపై ఏడాదికిపైగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల అపార ప్రాణ నష్టంతోబాటు వాతావరణంలో పెను మార్పులకు కారరణమవుతున్నాయని పరిశోధకులు పేర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల 17.5 మిలియన్ టన్నుల కర్బన్, ఇతర గ్రీన్‌హౌస్ వాయువులు వెలువడ్డాయి. అలాగే పశ్చిమాసియాలో యుద్ధం వల్ల 50 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలు వెలువడ్డాయని ఒక అంచనా. వీటన్నిటి మూలంగా 2024 సంవత్సరం ప్రపంచంలోనే అత్యంత వేడి సంవత్సరంగా నమోదయిందని సదస్సు పేర్కొంది.

వెలిగొండ పూర్తికి కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే ఈ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని కోరారు. మొదటి సొరంగం పనులు పూర్తయినందున లైనింగు పనులు పూర్తి చేసి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రెండో సొరంగం పనులు పూర్తి చేసి దాన్నుంచీ నీటిని విడుదల చేయవచ్చని తెలిపారు. నిర్వాసితులకు రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తే వారికి ప్యాకేజీలు అందుతాయన్నారు. ప్యాకేజీ, పరిహారం చెల్లించాక గ్రామస్తులను అక్కడ నుంచి ఖాళీ చేయించి వారికి పునరావాసం కల్పించాలని కోరారు. పనులు ఎంత మేరకు జరిగాయి? ఇంకా జరగాల్సిన పనులు ఏమిటి? ఎన్ని కోట్ల రూపాయల నిధులు కావాలి? నిర్వాసితుల సమస్యలు ఎలా పరిష్కరించాలి? వచ్చే జూన్ నాటికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ఆ నీటిని రిజర్వాయర్‌కు నింపేలా చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రాజెక్టు పనులను అధ్యయనం చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై సిఎం చంద్రబాబుకు లేఖ రాస్తానని రాఘవులు చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు కోసం ఈ ప్రాంత రైతులు, కార్మికులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజానీకం పోరాడాలన్నారు.

ప్రజాప్రతినిధులపైనా ఒత్తిడి చేయాలని కోరారు. వెలిగొండతోనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పాలకపక్ష ప్రజాప్రతినిధులూ వెలిగొండకు నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబును అడగాలని కోరారు. ప్యాకేజీలు, పునరావాసం కోసం నిర్వాసితులు ఐక్యంగా పోరాటాలు చేయక తప్పదన్నారు. వారికి సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, మార్కాపురం నాయకులు డి.సోమయ్య, బాలనాగయ్య, రఫీ తదితరులు పాల్గొన్నారు.

కొత్త కౌలు చట్టం ఎప్పుడో?

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదిస్తామంది. పూర్తి స్థాయి బడ్జెట్ నిమిత్తం అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై భేటీ అయిన మంత్రి మండలి ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు సహా పలు ముసాయిదా బిల్లులకు లైన్ క్లియర్ చేసింది. ఆ జాబితాలో కౌలు బిల్లు లేదు. సోమవారం నిర్వహించిన సభా వ్యవహారాల సలహా కమిటీ (బిఎసి)లో 'కౌలు' బిల్లు లేదని సమాచారం. దాంతో ఇప్పుడే కొత్త చట్టం రాదని అంచనా వేస్తున్నారు. కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు బిల్లును తొలి సమావేశాల్లోనే ఆమోదించగా, లక్షలాది మంది కౌలు రైతుల సంక్షేమానికి సంబంధించిన బిల్లు ఇప్పుడు కూడా రాకపోవడంపై చర్చ సాగు తోంది. అసెంబ్లీ సమావేశాలు మళ్లీ వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలోనేనని, అవి కూడా బడ్జెట్ సమావేశాలని, అప్పుడే కౌలు బిల్లు వస్తుందని చెబుతున్నారు. ఆ లోపు తీసుకురాదలిస్తే ఆర్డినెన్స్‌కు అవకాశం ఉందని, విస్తృత సంప్రదింపులని చెబుతున్నందున ఆర్డినెన్స్ కాకుండా నేరుగా అసెంబ్లీలో బిల్లే పెడతారన్న వాదనలూ వినిపిస్తున్నాయి. రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని కౌలు రైతులకు కూడా అమలు చేస్తామని సర్కారు తెలిపింది. ఆ పథకానికి త్వరలో విధి విధానాలు జారీ చేస్తామని వ్యవసాయ బడ్జెట్‌లో మంత్రి తెలిపారు. విధి విధానాల్లో కౌలు రైతుల అంశం కూడా ఉండాలి. 'అన్నదాత సుఖీభవ'కు కౌలు చట్టానికి సంబంధం ఉంటుందని గుర్తు చేస్తున్నారు. అన్నదాత సుఖీభవను పిఎం కిసాన్‌తో కలిపి అమలు చేస్తామన్నారు తప్ప ఎప్పటి నుంచి అమలు చేస్తారో నిర్దిష్టంగా వెల్లడించలేదు. ఆ రీత్యా చూసినా కౌలు చట్టం ఆలస్యమవుతుందని తెలుస్తోంది.

9 లక్షల కార్డులా?

కౌలు రైతులకు ఇప్పుడున్న చట్టం ప్రకారం 9.08 లక్షల మందికి సిసిఆర్‌సిలు జారీ చేశామంటోంది కూటమి ప్రభుత్వం. గడచిన నాలుగేళ్లలో ఏ సంవత్సరమూ ఇన్ని కార్డులివ్వలేదు. 11 మాసాల కాలపరిమితిపై నాలుగేళ్లలో ఇచ్చిన కార్డులన్నీ కలుపుకుంటే కూడా అన్ని కావు. కానీ బడ్జెట్‌లో కూటమి సర్కారు 9 లక్షలకు పైన కార్డులిచ్చామని, ఖరీఫ్‌లో రూ.1,443 కోట్ల పంట రుణాలిప్పించామని పేర్కొంది. సహకార రంగంలోకొచ్చే సరికి 18,626 మందికి రూ.163.69 కోట్ల రుణాలిచ్చినట్లు తెలిపింది.

మీకోసం

నిమ్మకాయలను ఫ్రిడ్జ్‌లో పెట్టేముందు వాటికి కొంచెం నూనెరాసి పెడితే అవి 20 నుండి 25 రోజుల వరకు నిల్వ ఉంటాయి.

జీవన సౌరభం

పిల్లలు ఎలా ఉండాలో తల్లిదండ్రులు నేర్పించే కంటే ఆచరించి చూపించాలి. ఎందుకంటే తల్లిదండ్రులు ఆచరించినదే పిల్లలు అనుసరిస్తారు.

పిల్లల లోకం పిల్లలకు ఇచ్చేద్దాం..

పిల్లలు చిన్నవాళ్లే.. కానీ వాళ్ల ప్రపంచం చాలా పెద్దది. అక్కడ ఎన్నో అద్భుతాలు, ఆశ్చర్యాలు, నవ్వులు, తుళ్లింతలు, కేరింతలు, కోపాలు, చికాకులు, అలకలు.. అబ్బబ్బో.. ఎన్నెన్నో భావాల కలబోతలు.

పిల్లలు ఈ ప్రపంచాన్ని మన కళ్లతో చూస్తారు. మనం మంచి చూస్తే మంచి, చెడు చూస్తే చెడు.. ఇదే పిల్లలకు అర్థమయ్యేది. మాటలు కూడా రాని వయసులోనే చుట్టూ చూస్తున్నవి, వింటున్నవి వాళ్ల మెదళ్లో నాటుకుపోతాయి. పరిసరాలను అంతలా పరిశీలించే జ్ఞానం పిల్లలకి మాత్రమే ఉంది. కానీ అది గుర్తించని అజ్ఞానంలో మనం ఉంటున్నాం.

బాల్యం ఎన్నో మధుర జ్ఞాపకాల భాండాగారం. అక్కడే ఎన్నో పాఠాలూ నేర్వాలి. ప్రకృతి నుండి మనం ఎన్నో నేర్చుకుని ఎదిగాం. చెట్టూ, చేమ, పువ్వు, పుట్ట, కాయ, పండు ఇలా ప్రతి ఒక్కటీ మనకు ఎన్నో నేర్పింది.

ఈ తరం పిల్లలు అలా కాదు. వాళ్లు మన ముందు తరం వారసులు. మనం ఆలోచించిన దానికంటే, ఆలోచిస్తున్న దానికంటే ముమ్ముందుకు అడుగులు వేస్తూ, పరుగులు తీస్తూ విస్తృత పరిజ్ఞానంతో ఉరకలు వేస్తున్నారు. అయితే ఈ వేగం, ఆలోచనలు వారిని ఒక్కోసారి శక్తివంతులుగా చేస్తుంది. మరోసారి బలహీనులుగా మార్చేస్తుంది.

ఈ కాలం పిల్లలు పక్కవాడికి ఎక్కువ మార్కులు వస్తే ఈర్ష్యపడిపోవడమో, తమలో తాము కుంగిపోవడమో చేస్తున్నారు. వాళ్ల ఎదుట తోటివారిని మెచ్చుకుంటే ముడుచుకుపోతున్నారు. స్కూల్లో స్నేహితులతో గడపడం చాలా తక్కువైంది. ఆటపాటలు తగ్గిపోయాయి. మొబైళ్లలో గడపటం ఎక్కువైంది. ఈ వాతావరణం పిల్లల భవిష్యత్తును భయంకరంగా తయారుచేస్తోంది. చిన్న చిన్న విషయాలకి భయపడిపోతున్నారు. కష్టం ఎదురైనప్పుడు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. ధైర్యంగా నిలబడి పోరాడలేకపోతున్నారు. పిల్లలు ఇంత బలహీనంగా ఎందుకు తయారయ్యారు?

బాల్యంలోనే పిల్లలకి ఈ లోకం తీరు అర్థం అవ్వాలి. దయ, కరుణ, ప్రేమ, ఆప్యాయత కనబరిచే ఆ పసి గుండెలు చిన్నతనంలోనే ధైర్యం, సమయస్ఫూర్తి అలవరుచుకోవాలి. చుట్టూ ఉన్న ప్రకృతి నుండి ఎన్నో నేర్చుకోవాలి. నేల మీద, నీటిలోనా ఒకే తీరుగా నడవలేమని అర్థమవ్వాలి. పోటీలో గెలవడం కంటే పాల్గొనడం ముఖ్యమని తెలుసుకోవాలి.

పిల్లల లోకం ఎన్నో ప్రశ్నలతో మొదలవ్వాలి. వాటన్నింటికీ ఓపిగ్గా సమాధానం చెప్పినప్పుడే బాల్యం పరిపుష్టమవుతుంది. గుడ్డు బలవర్ధక ఆహారమని పిల్లలకి తెలుసు. అయితే కోడి నుండి గుడ్డు వస్తుందని, గుడ్డు మళ్లీ కోడిపిల్లగా రూపాంతరం చెందాలంటే ఎన్ని రోజులు పడుతుందో పిల్లలకి చెప్పాలి. ప్రకృతి పరిణామ క్రమాన్ని వర్ణించాలి. చీదరపుట్టే గొంగళిపురుగు నుండే అందమైన సీతాకోక చిలుక ఉద్భవిస్తుందని చెప్పి చూడండి పిల్లల కళ్లు ఆశ్చర్యంతో ఎంతలా మెరిసిపోతాయో!

అయితే చాలామంది 'మా చిన్నప్పుడు ఇలా ఉండేవాళ్లం. అలా ఉండేవాళ్లం. మీలా అసలు ఉండేవాళ్లం కాదు..' అని పిల్లలతో అంటుంటారు. గతమెప్పుడూ భవిష్యత్తుకు పునాదే. కానీ ఇప్పటి పిల్లలకి ఆ జ్ఞాపకాలతో పనిలేదు. పుస్తకాల్లో నీతికథలు నేర్వక్కర్లేదు. ఆ కథంతా ఎంచక్కా బొమ్మల రూపంలో చెప్పే వీడియోలు వచ్చేశాయి. అమ్మానాన్నలతో ఎలా ఉండాలి? అక్కచెల్లెళ్లతో ఎలా ప్రవర్తించాలి? పెద్దలతో ఎలా మెలగాలి? దగ్గర నుండి వినోదంగా, విజ్ఞానంగా ఎలా ఎదగాలి అని చెప్పే వీడియోలు ఇప్పుడు కోకొల్లలు.

ఇదేనా పిల్లల లోకం. ఇది కాదు.. ఇంతకు మించి ఉంది. పసి హృదయాల్లో ద్వేషం, పగ, ప్రతీకారానికి తావు లేదు. అవమానం, హేళన అన్న పదాలకు వాళ్లకి అర్థాలు తెలియవు. హింసకు బాల్యంలో చోటు లేదు. కానీ నేటి సమాజంలో పిల్లలు అలా లేరు.

అనుకరణ పిల్లల నైజం. అలా చేస్తుంటే తెగ ముచ్చటపడిపోతాం. కానీ సినిమా హీరోలాగానో, హీరోయిన్‌లాగానో చేస్తుంటే చూసీ చూడనట్లు ఉండకండి. ఆ హీరో ఒక సినిమాలో కత్తులు, కటార్లతో విలన్లను చంపేస్తాడు. మరో సినిమాలో రక్తం ఏరులై పారిస్తానంటాడు. ఇంత హింస పిల్లల మనసులని పాడు చేస్తుంది. పాటల్లోని అపహాస్యపు మాటలకు అర్థాలు తెలియకుండానే పిల్లలు డ్యాన్సులు వేస్తారు. వాళ్ల ఒళ్లు విరుపులు, మూతి సాగతీతలు చూసి పెద్దలంతా చప్పట్లు మార్మోగిస్తారు. కానీ ఆ భావాలు ఆ పసి హృదయాల్లో ఎన్నో విపరీతాలను తీసుకొస్తాయి. పిల్లలు వారి సహజ బాల్యాన్ని కోల్పోవడం వల్లే ఈ ధోరణులు పెరుగుతున్నాయి. పిల్లల బాల్యాన్ని వారికే తిరిగి ఇచ్చేయాలి.

అయితే ఇది ఒక ఇంట్లో చేసే ప్రయత్నం వల్లనే సరిపోదు. ఒక కాలనీ సిద్ధం కావాలి. ఒక అపార్ట్‌మెంట్ పెద్దల పరివారం సమాయత్తం కావాలి. వ్యవస్థలో మార్పు రావాలి. పిల్లల కోసం, పిల్లల అనుసంధానంతో ఉండే కార్యక్రమాలు కోకొల్లలుగా తీసుకురావాలి. అప్పుడే మన ఇంటి పిల్లలతో పాటు సమాజంలోని పిల్లలందరూ వారి లోకాన్ని తనివిదీరా ఆస్వాదిస్తారు. బాల్యపు మధురజ్ఞాపకాలని మనసారా నింపుకుంటారు.

ఈమధ్య కాలంలో పిల్లల లోకాన్ని వాళ్ల కళ్లముందు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు కొందరు ఔత్సాహికులు. బొమ్మలు వేయిస్తున్నారు. కథలు చెప్పిస్తున్నారు. కవితలు రాయిస్తున్నారు. ఫోన్ల నుండి పిల్లలను బయటికి తీసుకొచ్చేందుకు వాళ్లు చేస్తున్న ప్రతి ప్రయత్నం కొనియాడతగినది. మన పిల్లలని కూడా ఆ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. ఇప్పుడు కొంతమంది బృందాలతో మొదలైన ఈ వాతావరణం, ముమ్ముందు మరిన్ని సమూహాలకు ఎదగాలి. వ్యవస్థ కూడా ఇందుకు చేదోడువాదోడుగా నిలవాలి.

పిల్లల చుట్టూ ఎప్పుడూ సహజమైన బాల్యం ఉండాలి. ఆ బాల్యపు లోకంలో వాళ్లు స్వేచ్ఛగ విహరించాలి. అందులోనే ఎన్నో పాఠాలు నేర్వాలి. సమాజం సరిగ్గా ఎదగాలంటే పరిణతి చెందిన పెద్దలతో నిండిపోవాలి. పిల్లలు చక్కగ ఎదిగితేనే అది సాధ్యం. ఎందుకంటే.. ఈ సమాజం పిల్లలది కూడా!

– జ్యోతిర్మయి

తేనె దొంగ దొరికింది!



ఒకానొక దట్టమైన అడవిలో గుబురుగా ఉన్న ఒక మామిడి చెట్టు కొమ్మల మాటున కొన్ని తేనెటీగలు ఎంతో శ్రమ పడి తేనె తుట్టు ఏర్పర్చుకున్నాయి. నిత్యం అవి పడే కష్టాన్ని అటు కేసే తిరిగే ఒక ఎలుగు గమనిస్తుంది. 'ఈగ నేస్తాలూ! మీరు ఎన్నాళ్ళో కష్టపడితే కానీ ఈ తుట్టు ఏర్పడలేదు. ఇప్పటికైనా మీరందరూ తేనెను తనివి తీరా తాగండి' అంది. 'అలాగే నేస్తం' అన్నాయి తేనెటీగలు. కానీ ఒకరోజు ఆహారం కోసం బయటకు వెళ్లి తిరిగి వచ్చిన తేనెటీగలకి తుట్టుకి కన్నం కనిపించింది. తేనెంతా ఎవరో తాగేశారని ఎంతో ఏడ్చాయి. అప్పుడే అటుగా వెళ్తున్న ఎలుగు వాటి దగ్గరకు వచ్చింది. 'ఏమైంది? ఎందుకు అందరూ ఏడుస్తున్నారు?' అని అడిగింది. 'మేము ఎంతో కష్టపడి తేనె తయారుచేసుకుంటే ఎవరో అపహరించారు' అంది ఒక తేనెటీగ. అయ్యో పాపం అని ఎలుగు వారిని ఓదార్చింది. మరి కొద్ది రోజులు గడిచాయి. మళ్ళీ తేనె తయారయ్యాక అలాగే తుట్టుకి కన్నం పడి తేనంతా పోయింది. అది చూసి తేనెటీగలు బాగా ఏడుస్తున్నప్పుడు ఎలుగు అక్కడకు వచ్చింది. 'అయ్యో! మీరిలా ఏడుస్తుంటే నాకు చాలా బాధగా ఉంది. మీ తేనె దొంగను పట్టుకునేందుకు నేను సహాయం చేస్తాను' అంది. అప్పటి నుండి ఎలుగు తేనెతుట్టు మీద ఒక కన్ను వేసింది. ఒకసారి తుట్టంతా తేనెతో నిండిపోయిన తరువాత, ఒక జిత్తులమారి నక్క చెట్టెక్కి ఒక కర్ర పుల్లతో తుట్టు పొడవబోయింది. ఎలుగు అది చూడగానే కింద నుండి రెండు రాళ్ళు తీసుకుని తేనెతుట్టు మీదకు గిరాటు వేసింది. వెంటనే జుమ్మంటూ ఈగలన్నీ బయటకు వచ్చి నక్కను చుట్టుముట్టి బాగా కుట్టేసాయి. నక్క ఒంటి నిండా గాట్లతో, మంటతో విలవిలలాడుతూ అక్కడ నుండి పరుగు తీసింది. 'నక్క బావా! పరుల సొమ్ముకి ఆశిస్తే ఇలాగే శాస్తి జరుగుతుంది' అంది ఎలుగు. 'ఎలుగు నేస్తమా! నీ సాయం ఎప్పటికీ మరచిపోము" అంటూ కృతజ్ఞతలు తెలుపు కున్నాయి తేనెటీగలు.

– కె.వి.సుమలత,
గుడివాడ, కృష్ణా జిల్లా,
94926 56255.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను గీసిన బొమ్మ



సి.లిఖిత,
9వ తరగతి,
యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల,
మహానంది (మం),
నంద్యాల జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సిరీస్ ఆధిక్యత ఎవరిదో..?

- నేడు భారత్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య మూడో టి20
- రాత్రి 8.30గం॥ల నుంచి

సెంచూరియన్: నాలుగు టి20ల సిరీస్ ఆడేందుకు దక్షిణాఫ్రికా టూర్‌కు వెళ్లిన భారతజట్టు తొలి టి20లో ఘన విజయం సాధించింది. రెండో టి20లో దక్షిణాఫ్రికా గెలిచి భారత్‌కు ఝలక్ ఇచ్చింది. దీంతో ఇరుజట్లు చెరో మ్యాచ్ గెలిచి సిరీస్ ఆధిక్యతవైపు దృష్టి సారించాయి. సెంచూరియన్ వేదికగా భారత్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య మూడో టి20 జరగనుంది. డర్బన్‌లో భారత్ 61పరుగుల తేడాతో ఘన విజయం సాధించగా.. గెబెర్హాలో దక్షిణాఫ్రికా 3వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో నాలుగు టి20ల సిరీస్‌లో ఇరుజట్లు 1–1తో సమంగా నిలువగా.. నిర్ణయాత్మక మూడో టి20లో గెలిచి కప్‌ను చేజిక్కించుకోవాలన్న దృఢ నిశ్చయంతో ఇరుజట్లు బరిలో దిగుతున్నాయి. గెబెర్హా వేదికగా ఆదివారం జరిగిన రెండో టి20లో సఫారీ జట్టు ఓటమి కోరల్లోనుంచి గెలుపు తీరాలకు చేరిన తీరు వర్ణనాతీతం. 124పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 87పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ సఫారీ జట్టును స్టబ్స్, కోర్జె ఆదుకున్నారు. వీరిద్దరూ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. షెడ్యూల్ ప్రకారం భారతజట్టు 2020లోనే సఫారీ పర్యటనకు వెళ్లాల్సి ఉండగా.. కరోనా వైరస్ కారణంగా అప్పట్లో ఈ సిరీస్ వాయిదా పడింది. దీంతో తాజాగా ఐదు టి20ల సిరీస్‌కు దక్షిణాఫ్రికా బోర్డు ప్రతిపాదించగా.. నాలుగు టి20ల సిరీస్‌కు ఇరు దేశాల క్రికెట్ బోర్డులు అంగీకరించాయి. దీంతో భారతజట్టు దక్షిణాఫ్రికా పర్యటనకు బయల్దేరి వెళ్లిన సంగతి తెలిసిందే.

జట్లు(అంచనా)...

భారత్: సూర్యకుమార్(కెప్టెన్), రమణ్‌దీప్, సంజూ శాంసన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, బిష్ణోయ్, యష్ దయాల్, ఆవేశ్ ఖాన్.

దక్షిణాఫ్రికా: మార్‌క్రమ్(కెప్టెన్), హెండ్రిక్స్, రికెల్టన్, స్టబ్స్, క్లాసెన్(వికెట్ కీపర్), డేవిడ్ మిల్లర్, జాన్సెన్, మహరాజ్, కోర్జె, సిమెలానే, సిపమ్లా.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68